వైఎస్సార్ రైతు దినోత్సవం
నేడు అనంతపురం జిల్లా కళ్యాణ దుర్గంలో, రాష్ట్ర స్థాయి రైతు దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని పంట నష్టపోయిన రైతన్నలకు బీమా పరిహారం పంపిణీ, నూతనంగా నిర్మించిన అగ్రి ల్యాబ్స్ ప్రారంభించనున్న గౌ|| ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..
శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



వైఎస్సార్ రైతు దినోత్సవం
నేడు అందిస్తున్న రూ.1,117.21 కోట్లతో కలిపి ఈ నాలుగేళ్లలో మన జగనన్న ప్రభుత్వం 54.48 లక్షల మంది రైతన్నలకు "డా. వైఎస్సార్ ఉచిత పంటల బీమా" క్రింద అందించిన మొత్తం పరిహారం అక్షరాలా రూ.7,802.05 కోట్లు..
శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి



epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

8-7-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 158, పేజీలు : 10+4 వెల : 6.50



మహానేత, రైతు బాంధవుడు, దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి జయంతి ని పురస్కరించుకొని ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న..



## వైఎస్సార్ రైతు దినోత్సవం

రాష్ట్ర, జిల్లా, మండల మరియు రైతు భరోసా కేంద్రాల స్థాయిలో వేడుకగా ఉత్సవాలు..!
పంట నష్టపోయిన రైతన్నలకు బీమా పరిహారం పంపిణీ,
నూతనంగా నిర్మించిన అగ్రి ల్యాబ్స్ ప్రారంభం..

AIC
SBI general
HDFC ERGO
IFFCO-TOKIO
RELIANCE

నేడు అనంతపురం జిల్లా కళ్యాణ దుర్గంలో, రాష్ట్ర స్థాయి రైతు దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని 2022 ఖరీఫ్ లో పంటలు నష్టపోయిన 10.20 లక్షల మంది రైతన్నలకు చెప్పిన మాట ప్రకారం క్రమం తప్పకుండా ఈ ఖరీఫ్ ప్రారంభంలోనే రూ.1,117.21 కోట్ల బీమా పరిహారాన్ని బటన్ నొక్కి రైతన్నల ఖాతాల్లో నేరుగా జమ చేయడంతో పాటు వ్యవసాయ ఉత్పాదకాల నాణ్యత నిర్ధారణ కోసం రూ.63.96 కోట్ల వ్యయంతో నిర్మించిన 52 డా.వైఎస్సార్ అగ్రిటెస్టింగ్ ల్యాబ్‌లను కూడా నేడు ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి...



వరుసగా నాలుగో ఏడాది..
## డా.వైఎస్సార్ ఉచిత పంటల బీమా..

నేడు అందిస్తున్న రూ.1,117.21 కోట్లతో కలిపి ఈ నాలుగేళ్లలో మన జగనన్న ప్రభుత్వం 54.48 లక్షల మంది రైతన్నలకు " డా. వైఎస్సార్ ఉచిత పంటల బీమా" క్రింద అందించిన మొత్తం పరిహారం అక్షరాలా రూ.7,802.05 కోట్లు..

దేశంలో ఎక్కడా లేని విధంగా రైతన్నలపై ఒక్క రూపాయి కూడా ఆర్థిక భారం లేకుండా, రైతుల తరపున పూర్తి ప్రీమియం బాధ్యతను కూడా ప్రభుత్వమే తీసుకుని.. సాగు చేసిన ప్రతి ఎకరాన్ని ఈ-క్రాప్ లో మన గ్రామంలో మన ఆర్బీకేల ద్వారా నమోదు చేయించి, నోటిఫైడ్ పంటలకు "డా.వైఎస్సార్ ఉచిత పంటల బీమా" ద్వారా బీమా రక్షణ కల్పిస్తూ.. ఒక సీజన్ లో జరిగిన పంట నష్టానికి మరుసటి ఏడాది అదే సీజన్ ప్రారంభంలోనే క్రమం తప్పకుండా పరిహారం చెల్లిస్తున్న మన జగనన్న ప్రభుత్వం..

### పంటల బీమా చెల్లింపు వివరాలు

| గత ప్రభుత్వం (5 ఏళ్లలో) | | | జగనన్న ప్రభుత్వం (ఈ 4 ఏళ్లలోనే) | | |
|---|---|---|---|---|---|
| సంవత్సరం | లబ్ధిదారులు లక్షల్లో | పరిహారం రూ. కోట్లలో | సంవత్సరం | లబ్ధిదారులు లక్షల్లో | పరిహారం రూ. కోట్లలో |
| 2014-15 | 1.03 | 132.24 | మనం చెల్లించిన గత ప్రభుత్వ బకాయిలు | 6.19 | 715.84 |
| 2015-16 | 4.35 | 339.70 | 2019-20 | 9.48 | 1,252.18 |
| 2016-17 | 8.70 | 954.75 | 2020-21 | 13.00 | 1,739.00 |
| 2017-18 | 6.77 | 720.60 | 2021-22 | 15.61 | 2,977.82 |
| 2018-19 (పూర్తిగా చెల్లించలేదు) | 10.00 | 1,263.91 | 2022(ఖరీఫ్) | 10.20 | 1,117.21 |
| మొత్తం | 30.85 | 3,411.20 | మొత్తం | 54.48 | 7,802.05 |

## డా.వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్స్..

విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు తదితర వ్యవసాయ ఉత్పాదకాల నాణ్యత నిర్ధారణ కోసం రూ. 213.27 కోట్ల వ్యయంతో అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో 147, జిల్లా స్థాయిలో 10 పరీక్ష ల్యాబరేటరీలు, 4 రీజనల్ కోడింగ్ సెంటర్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన జగనన్న ప్రభుత్వం..

ఇప్పటికే మొదటి దశలో 75 ల్యాబ్ ల ప్రారంభం.. నేడు ప్రారంభిస్తున్న 52 ల్యాబ్ లతో కలిపి ఇప్పటి వరకు 127 ల్యాబ్ లను రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చిన జగనన్న ప్రభుత్వం..



వ్యవసాయ సంబంధిత సలహాలు, సూచనలు, ఫిర్యాదులకై
టోల్ ఫ్రీ నంబర్
155251
ను సంప్రదించండి

రైతన్నల కోసం రాజన్న ఒక అడుగు వేస్తే.. జగనన్న మరో రెండడుగులు ముందుకు...

మరిన్ని వివరాల కోసం త్రిప్పి చూడండి

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో రాష్ట్రస్థాయి "వైఎస్సార్ రైతు దినోత్సవం" కార్యక్రమంలో 8 జులై, 2023 నాడు ఉదయం 9.30 గంటలకు పాల్గొంటారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్ల లైవ్ లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# వ్యవసాయాన్ని పండుగ చేస్తూ.. రైతన్నకు అండగా జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న విప్లవాత్మక కార్యక్రమాలు..



## వైఎస్సార్ రైతు భరోసా-PM KISAN

దేశంలో ఎక్కడా లేని విధంగా సొంత భూమి సాగు చేసుకుంటున్న రైతులతో పాటు అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కౌలు రైతులు, RoFR(అటవీ), దేవాదాయ భూములు సాగు చేసుకుంటున్న రైతన్నలకు కూడా పంట పెట్టుబడి ఖర్చు భారాన్ని తగ్గించేలా "వైఎస్సార్ రైతు భరోసా" క్రింద ఏటా 3 విడతల్లో (మే, అక్టోబర్, జనవరి నెలల్లో) మొత్తం రూ.13,500 రైతు భరోసా సాయం అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..



## రైతు భరోసా కేంద్రాలు

విత్తనం నుండి పంట విక్రయం వరకు రైతన్నకు అన్ని సేవలు గ్రామంలోనే అందించే వన్ స్టాప్ సెంటర్లుగా రాష్ట్రవ్యాప్తంగా 10,778 రైతు భరోసా కేంద్రాల (ఆర్బీకే) ఏర్పాటు.. నకిలీలకు అడ్డు కట్ట వేస్తూ ఆర్బీకేల ద్వారా ప్రభుత్వంచే ధృవీకరించబడిన కల్తీలేని నాణ్యమైన విత్తనాలు, నాణ్యమైన ఎరువులు, నాణ్యమైన పురుగు మందులు, ఈ-క్రాప్, పంటల బీమా, సున్నా వడ్డీ పంట రుణాలు, పంట కొనుగోలు కేంద్రాల సేవలు.. సూచనలు, సలహాలు ఇస్తూ, చేయి పట్టుకు నడిపిస్తూ..



## వైఎస్సార్ సున్నావడ్డీ పంట రుణాలు

చక్రవడ్డీల పద్మవ్యూహంలో చిక్కుకుని అన్నదాతలు అప్పుల ఊబిలో పడిపోకుండా వారికి అండగా నిలుస్తూ.. ఈ-క్రాప్ డేటా ఆధారంగా లక్ష రూపాయల లోపు పంట రుణాలు తీసుకునేందుకు సహకరిస్తూ ఏడాది లోపు ఆ రుణాలు తిరిగి చెల్లించిన రైతన్నలకు "వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాల పథకం" క్రింద వడ్డీ రాయితీని నేరుగా రైతన్నల ఖాతాల్లో జమ చేస్తున్న జగనన్న ప్రభుత్వం..



## రైతన్నలకు ఇన్‌పుట్ సబ్సిడీ

ప్రకృతి విపత్తుల వల్ల పంట నష్టపోయిన రైతన్నలకు సత్వర ఉపశమనం కల్పిస్తూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఏ సీజన్ లో జరిగిన పంట నష్టానికి ఆ సీజన్ ముగిసేలోగానే క్రమం తప్పకుండా "ఇన్‌పుట్ సబ్సిడీ" అందిస్తున్న జగనన్న ప్రభుత్వం.. ఈ-క్రాప్ డేటా ఆధారంగా శాస్త్రీయంగా పంట నష్టాల అంచనా.. పారదర్శకతకు పెద్దపీట వేస్తూ సచివాలయాల్లో జాబితాలు ప్రదర్శించి మరీ వాస్తవ సాగుదార్లకు పంట నష్ట పరిహారం..





## ధాన్యం సేకరణ..

రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా, గతంలో ఎన్నడూ జరగని విధంగా రైతన్నకు కనీస గిట్టుబాటు ధర ఖచ్చితంగా వచ్చేలా చేస్తూ, దళారులు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఆర్బీకేలతో అనుసంధానించి నేరుగా కల్లం వద్దే ధాన్యం కొనుగోలు.. GLT (గోనె సంచులు, ధాన్యం లోడింగ్ కు హమాలీ ఖర్చులు, ధాన్యాన్ని కల్లం నుండి కేటాయించిన మిల్లుకు చేర్చే వరకు రవాణా) ఛార్జీలు రూపేణా క్వింటాల్ కు MSPకి అదనంగా మరో రూ. 300 కూడా ఇస్తున్న జగనన్న ప్రభుత్వం.. లంచాలకు తావులేకుండా 21 రోజుల్లోనే నేరుగా రైతన్నల ఖాతాలకు ధాన్యం డబ్బులు జమ..



## వైఎస్సార్ యంత్ర సేవా పథకం

ప్రతి ఆర్బీకేలో ఉండేలా, మీ గ్రామంలోనే తక్కువ అద్దెకే సాగు యంత్రాలు, పనిముట్లు అందుబాటులో ఉంచి, వారికి మంచి జరిగేలా రూ. 2,016 కోట్ల వ్యయంతో ఆర్బీకే స్థాయిలో ఒక్కొక్కటి రూ. 15 లక్షల విలువ గల 10,750 వైఎస్సార్ యంత్ర సేవా కేంద్రాలు, వరి ఎక్కువగా పండించే 20 జిల్లాల్లో ఒక్కొక్కటి రూ. 25 లక్షల విలువ గల కంబైన్ హార్వెస్టర్లతో కూడిన 1,615 క్లస్టర్ స్థాయి యంత్ర సేవా కేంద్రాల ఏర్పాటు.. రైతులే గ్రూపులుగా ఏర్పడి ఏ కంపెనీనుండైనా కొనుగోలు చేసుకునే స్వేచ్ఛనిస్తూ..



## వైఎస్సార్ ఉచిత వ్యవసాయ విద్యుత్తు పథకం..

వ్యవసాయానికి పగటిపూట 9 గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్.. సరఫరాలో నాణ్యత పెంచేందుకు మరో రూ.1,700 కోట్లతో ఫీడర్లు, సబ్ స్టేషన్లను ఆధునీకరించి మరీ ఇస్తున్న జగనన్న ప్రభుత్వం.. రానున్న 30 ఏళ్ల పాటు రైతన్నలకు ఉచిత వ్యవసాయ విద్యుత్తుకు ఢోకా లేకుండా SECI తో ఒప్పందం చేసుకుని మరీ 10 వేల మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి చర్యలు.. ఆక్వా రైతులకు లబ్ధి కలిగేలా యూనిట్ కరెంట్ కేవలం రూ.1.50కే సరఫరా..



## జగనన్న పాల వెల్లువ ..

మూతబడిన సహకార డెయిరీలను సైతం తెరిపిస్తూ, పాడి రైతులకు మంచి చేసేందుకు దేశంలోనే అతి పెద్ద పాడి సహకార సంస్థ అమూల్ తో ఒప్పందం.. మధ్య దళారులు, కమీషన్ ఏజెంట్లకు స్వస్తి పలుకుతూ మహిళా డెయిరీ సహకార సంఘాల ద్వారా పాల సేకరణ.. పాలకు ప్రతి 10 రోజులకు ఒకసారి అక్కచెల్లెమ్మల బ్యాంకు ఖాతాలకు నేరుగా నగదు జమ.. "జగనన్న పాల వెల్లువ" ద్వారా పాడి రైతులకు లీటర్ గేదె పాలకు రూ. 22 వరకు, ఆవు పాలకు రూ. 11 వరకు అదనపు ఆదాయం.. గత రెండేళ్లలో అమూల్ 8 సార్లు ధరలు పెంచడంతో పెరిగిన రేట్లు..

## ఇది కేవలం రైతన్నల సంక్షేమం కోసం జగనన్న ప్రభుత్వం ఈ 4 ఏళ్లలో చేసిన వ్యయం..

## ఇదీ గత ప్రభుత్వ 5 ఏళ్లలో వ్యవసాయ రంగ దుస్థితి..

| పథకం పేరు | లబ్ధిదారుల సంఖ్య లక్షల్లో | అందించిన మొత్తం రూ. కోట్లలో | పథకం వివరాలు |
|---|---|---|---|
| వైఎస్సార్ రైతు భరోసా - PM KISAN | 52.38 | 30,985.30 | లేదు.. రైతన్నకు సకాలంలో సాయం అందించాలన్న ఆలోచనే లేదు.. రూ. 87 వేల కోట్ల వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తామని 2014లో మాటిచ్చి దిగిపోయే నాటికి రూ.15 వేల కోట్లు మాత్రమే విదిలించిన వైనం.. |
| డా॥ వైఎస్సార్ ఉచిత పంటల బీమా | 54.48 | 7,802.05 | బీమా క్లెయిమ్‌లు ఎప్పుడొస్తాయో, ఎంతొస్తాయో తెలియని పరిస్థితి..! ప్రీమియం సైతం రైతులే చెల్లించాల్సిన దుస్థితి.. |
| రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ | 22.74 | 1,965.43 | ఈ- క్రాప్ లేదు.. అశాస్త్రీయంగా పంట నష్టాల అంచనా.. రైతన్నలు ఆఫీసులు, మధ్య దళారుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా పరిహారం అందుతుందో లేదో తెలియని దుస్థితి.. |
| కల్లం వద్దే ధాన్యం కొనుగోలు..<br>రైతులకు ఉచితంగా ఇస్తున్న గన్నీ బ్యాగులు, లేబర్, ట్రాన్స్‌పోర్ట్ (GLT) వ్యయం.. | 32.78 | 58,773.29<br>81.65 | ఏ రోజూ MSP దక్కలేదు.. ఏడాదికి సగటున కొనుగోలు చేసింది కేవలం రూ.8,000 కోట్ల ధాన్యమే.. కొనుగోలు చేసిన వాటికి చెల్లింపులు ఎప్పుడొస్తాయో, ఎంతొస్తాయో తెలియని అయోమయ పరిస్థితి.. లేబర్, ట్రాన్స్‌పోర్ట్ సంగతి దేవుడెరుగు.. గన్నీ బ్యాగులకు కూడా దిక్కులేని దుస్థితి.. మిల్లర్ల, దళారుల చేతులు తడపాల్సిన వైనం.. |
| ఇతర పంటల కొనుగోలు (నేటి వరకు) | 61.63 | 7,742.19 | |
| మనం చెల్లించిన గత ప్రభుత్వ ధాన్యం సేకరణ బకాయిలు.. | | 960.00 | |
| ఉచిత వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ | | 41,266.00 | వేళాపాళా లేకుండా రైతులకు విద్యుత్ సరఫరా.. నాణ్యత లోపం కారణంగా మీటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయిన దయనీయ స్థితి.. ఉచిత విద్యుత్‌ను నీరుగారుస్తూ రూ. 8,845 కోట్లు బకాయి పెట్టిన పరిస్థితి.. |
| ఫీడర్లు, సబ్ స్టేషన్ల ఆధునీకరణ.. | | 1,700.00 | |
| గత ప్రభుత్వ కరెంటు బకాయిలు (మనం మన మీద వేసుకున్నది) | | 8,845.00 | |
| ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ | | 3,093.00 | ఎన్నికలకు 2 నెలల ముందు వరకు సబ్సిడీయే లేదు.. ఆ తర్వాత కూడా రూ. 2 లకే యూనిట్ విద్యుత్ ఇస్తామని చెప్పి రూ. 451.77 కోట్లు ఎగ్గొట్టిన దుస్థితి.. |
| శనగ రైతులకు బోనస్ | | 300.00 | లేదు |
| సూక్ష్మ సేద్యం, పండ్ల తోటల అభివృద్ధి | 5.66 | 2,639.15 | తమవారికి, తమ వర్గానికే మేలు కలిగేలా చర్యలు.. |
| ఆయిల్ పామ్ రైతులకు సబ్సిడీ | 0.37 | 171.87 | ఇచ్చింది అరకొర.. |
| వైఎస్సార్ యంత్రసేవా పథకం | | 1,052.42 | గతంలో అరకొర ట్రాక్టర్లు పంపిణీ.. ప్రజాప్రతినిధులు ట్రాక్టర్ల డీలర్లతో కుమ్మక్కై స్కీమ్ ల పేరుతో స్కామ్‌లు.. |
| విత్తన సబ్సిడీ | 67.38 | 1,173.33 | సమయానికి విత్తనాలు అందించింది ఏనాడూ లేదు.. నాసిరకం విత్తనాలు.. చేంతాడంత క్యూలలో మండల కేంద్రాల వద్ద రోజుల తరబడి ఎదురు చూపులు.. |
| వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు | 73.88 | 1,834.55 | రైతులకు రూ.1,180 కోట్ల వడ్డీ బకాయిలు పెట్టి సున్నా వడ్డీ పథకాన్ని నిర్వీర్యం చేసిన దుస్థితి.. |
| గత ప్రభుత్వం చెల్లించాల్సిన విత్తన బకాయిలు (మనం చెల్లించింది) | | 384.00 | బకాయిలు పెట్టిన వైనం.. నాసిరకం విత్తనాలు, కల్తీ పురుగు మందులు, ఫెర్టిలైజర్లు.. తమకు అనుకూలంగా ఉన్న కంపెనీలకే లబ్ధి కలిగేలా చర్యలు.. |

**మొత్తం రూ. 1,70,769.23 కోట్లు**

శ్రీ.కాకాణి గోవర్ధన్ రెడ్డి,
వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ & ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

8-7-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 158, పేజీలు : 10+4 వెల : 6.50


రివాల్వర్‌తో కాల్చుకొని డిఐజి ఆత్మహత్య

5లో

పరువు నష్టం కేసులో రాహుల్‌కు చుక్కెదురు



శుక్రవారం ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ బోగీలు దగ్ధమవుతున్న దృశ్యం

# భగ్గుమన్న ఫలక్‌నుమా

● పూర్తిగా దగ్ధమైన 3 బోగీలు ● ఏడు బోగీలకు వ్యాపించిన మంటలు ● పొగలు చూసి చైన్ లాగడంతో తప్పిన పెను ప్రమాదం ● ప్రాణ నష్టం లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు ● లగేజి వదలి, రైలునుండి దూకి పరుగులెత్తిన ప్రయాణికులు



మంటలను ఆర్పుతున్న సహాయక సిబ్బంది

**భువనగిరి, జులై 7, ప్రభాతవార్త :** హౌరా నుండి సికింద్రాబాద్ వెళ్తున్న ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లో మంటలు చెలరేగాయి. మూడు భోగీలు పూర్తిగా దగ్ధం కాగా మరో నాలుగు భోగీలకు మంటలు అంటుకుని పాక్షికంగా దగ్ధమయ్యాయి. రైల్లో వస్తున్న పొగలను చూసిన ఒక ప్రయాణికుడు చైన్ లాగడంతో వెంటనే డ్రైవర్ రైలును నిలిపివేశాడు. ఈ నేపథ్యంలో మిగతా ప్రయాణికులంతా తీవ్ర భయాందోళనలతో అప్రమత్తమై వెంట ఉన్న బ్యాగులను విలువైన వస్తువులను వదిలిపెట్టి పిల్లా పాపలతో బ్రతుకు జీవుడా అంటూ రైలు డబ్బాల నుండి బయటకు దూకి ప్రాణాలను కాపాడు కున్నారు. ఈ ఘటన శుక్రవారం బీబీనగర్ ≫7

## ప్రమాదమా.. విద్రోహమా?

ఫలకనుమా ఎక్స్‌ప్రెస్‌లో రైల్లో చోటుచేసుకున్న అగ్నిప్రమాదం ప్రమాదవశాత్తు జరిగిందా లేక విద్రోహ కుట్ర కారణమా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఎస్‌ఫోర్ బోగీలో మంటలు చెలరేగడానికి సిగరేట్ కాల్చడం లేక సెల్‌ఫోన్ చార్జింగ్‌తో షార్ట్‌సర్క్యూట్ అయ్యిందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. చార్జింగ్ పాయిండ్ వద్ద సిగరేట్ కాల్చిన వ్యక్తిని తోటి ప్రయాణికులు వారించినా వినిపించుకోలేదని చెబుతున్నారు. మరికొంత మంది ప్రయాణికులు ఎస్4 భోగిలో ఒక బ్యాగ్‌లో నుండి పొగలు వస్తున్నాయని ప్రయాణికులు చెప్పారని తెలిపారు. ఎవ ≫7

## నదుల అనుసంధానానికి
# సత్వర చర్యలు



### పోలవరం నిర్మాణం పనులు వేగిరం
### గోదావరి- కృష్ణా-పెన్నా లింక్‌కు ప్రభుత్వం ప్రణాళిక
### కరవు ప్రాంతాల్లో కాలువల అనుసంధానానికి చర్యలు: ముఖ్యమంత్రి జగన్

**విజయవాడ,జులై7, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతిపాదిత నదుల అనుసంధానికి ఏపీ ప్రభుత్వం క్రియాశీలకంగా చర్యలు చేపట్టనున్నది. ఇప్పటికే ఈ క్రమంలో పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణపనులు వేగవంతం చేసేందుకు ఏపీ ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలను తీసుకుంటుంది. అడ్డంకులను సైతం అధిగమించి ప్రాజెక్టు నిర్మాణాన్ని కొనసాగిస్తుంది. ఈ ప్రాజెక్టు తొలిదశ నిర్మాణం పూర్తికి కేంద్రం ద్వారా సుమారు 17,500 కోట్లు నిధుల మంజూరుకు సీఎం జగన్ కృషి చేస్తున్నారు. అందుకు కేంద్రం అంగీకరించి, ఈ నెలాఖరులో ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలపై చర్యలు తీసుకుంటామని కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ప్రకటించింది. ఇటీవల సీఎం జగన్ ప్రధాని నరేంద్రమోడీని కలిసి పోలవం ప్రాజెక్టుకు రూ.12,911కోట్లు నిధులు తక్షణంవిడుదల చేయమని అభ్యర్దించారు. ప్రాజెక్టు ధయాఫ్రం పనులు జరుగుతున్నారు. ఈప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలను కృష్ణానదితో అనుసంధానం చేస్తోంది. ఈ క్రమంలోనే గోదావరి- కృష్ణా-పెన్నా నదులను అనుసంధానం ప్రతిపాదనపై ఏపీ ప్రభుత్వం పరిశీలనలో ఉంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం కార్యాచరణ దిశలో ఉంది. సీఎం జగన్ ఆదేశాల మేరకు చేపట్టే దిశ చర్యలు తీసుకున్నారు. ఇప్పుడు ఈ ప్రాజెక్టు పనులు ముమ్మరం చేసే దిశలో ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్ర సాగు, మంచినీటి అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ప్రతి ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉంది. ఇందులో భాగంగా నదుల అనుసంధానంపై వచ్చిన ప్రతిపాదనలను ప్రణాళికాయుతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుంది. ఈ విషయంలో పనులు అత్యంత వేగవంతంగా జరగాలన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా అధికారయంత్రాంగం కార్యచరణ ప్రణాళికను రూపొందిస్తుంది. ఆదిశలో పనులు ≫7

# పనితీరు మెరుగు పరచుకోండి
## లేకుంటే నియోజకవర్గ ఇన్‌చార్జిలను మార్చేస్తాం: సిఎం

**విజయవాడ,జులై7,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాభిప్రాయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాప్రతినిధులు నడుచుకోవాలని సీఎం జగన్ వ్యాఖ్యానించారు. ఆయా నియోజకవర్గంలోపార్టీ పరిధిలో నాయకులంతా సమన్వయంతో ముందడుగు వేయాలని సూచించారు. ప్రతి నియోజకవర్గం నుంచి ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నామన్నారు. ప్రజలు మనది పనిచేసే ప్రభుత్వం అన్న నమ్మకంతో ఉన్నారు. వారికిచ్చిన వాగ్దానాలన్నింటిని అమలు చేస్తున్నందుకు మళ్ళీ మనలను అధికారంలో చూడాలనుకుంటున్నారన్నారు. ఏపీలో తాజా రాజకీయ పరిస్దితులపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కీలక సమావేశం నిర్వహించారు. ఈ రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు, తాజా పరిస్దితులపై సలహాలను అధికారపార్టీకి, ప్రభుత్వానికి అందిస్తున్న ఐప్యాక్ టీమ్ ఇన్‌చార్జి రిషిరాజ్, ఆ సంస్దకు చెందిన పలువురు కీలక సభ్యులు, వైకాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితు ≫7

## ఎపి ఇసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్
### 14 నుంచి రిజిస్ట్రేషన్

**విజయవాడ,జులై7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పాలిటెక్నిక్ పూర్తి చేసిన విద్యార్థులు ఇంజినీరింగ్ రెండో సంవత్సరంలో నేరుగా ప్రవేశించేందుకు నిర్దేశించిన ఎపీఈసెట్2023కౌన్సిలింగ్ షెడ్యూల్‌ను ఆ సెట్ కన్వీనర్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి శుక్రవారం విడుదల చేసారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ జూలై10వ తేదదీన విడుదలవు తుంది. ఈసెట్ 2023 అర్హత సాధించిన విద్యార్దులకు ఏపీ ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ రుసుము చెల్లింపు కోసం జూలై 14 నుండి 17వ తేది వరకు నాలుగు రోజుల పాటు అవకాశం ఉంటుంది. ధృవీకరణ పత్రాల వెరిఫికేషన్స్ కోసం జూలై 17 నుండి 20వ తేదీ వరకు నిర్దేశించారు. విద్యార్దులు ఆప్షన్ల ఎంపిక కోసం 19వ తేదీ నుంచి 21 వరకు మూడు రోజులు కేటాయించారు. ఆప్షన్ల మార్పు కోసం 22వ తేదీ అవకాశం కల్పించారు. జూలై25వ తేదీన సీట్లును కేటాయిస్తారు. ఆగస్టు1 నుంచి తరగతులు ప్రారంభిస్తారు. సీట్లువచ్చిన వారు ఈ నెల 30వ తేదీ వరకు తమకు కేటాయించిన ≫7

# నేటి నుంచి సిఎం జగన్ అనంతపురం, కడప పర్యటన
## మూడురోజులపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

**విజయవాడ,జులై7,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మూడు రోజుల పాటు అనంతపురం, వైఎస్సార్ కడపజిల్లాల్లో పర్యటించనున్నారు. సీఎం జగన్ ఈనెల 8 నుంచి జూలై10 వరకు సీఎం జగన్ పర్యటనలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. జూలై8వ తేదీన ఉదయం 8 గంటల ప్రాంతంలోని సీఎం వైఎస్ జగన్ తాడేపల్లిలోని తన నివాస గృహం నుంచి బయలుదేరి అనంతపురం జిల్లాకు బయలుదేరతారు. కల్యాణదుర్గం చేరకుని ఏపీ మోడల్ స్కూల్‌లో సమీపంలో సభావేదిక వద్దకు చేరకుని డాక్టర్ వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ అగ్రికల్చర్ ల్యాబ్‌ను ప్రారంభిస్తారు. దివంగత డాక్టర్ వైఎస్సాఆర్ జయంతి సందర్భంగా రైతు దినోత్సవంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా జరిగే బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. తరువాత ఖరీఫ్-2022లో పంట నష్టపోయిన రైతులకు బీమా పరిహారాన్ని బటన్ నొక్కి వారిఖాతాల్లో సీఎం జగన్ జమచేయనున్నారు. ఆ కార్యక్రమం ముగిసిన తరువాత ఆయన మధ్యాహ్నం 2.05గంటలకు వైఎస్సాఆర్ జిల్లా ఇడుపులపాయ వైఎస్సార్ ఘాట్ వద్ద జగన్ నివాళులర్పించనున్నారు. అనంతరం ఇడుపులపాయలోని తన నివాసానికి సీఎం జగన్ చేరుకుంటారు. ఈ నెల 9న కడప జిల్లా పర్యటన రెండవ రోజులో భాగంగా గండికోటకు జగన్‌కు చేరుకుంటారు. గండికోట వద్ద ఒబెరాయ్ హోటల్ నిర్మాణ పనులకు శంకుస్దాపన చేయనున్నారు. ఆపై వ్యూపాయింట్‌ను పరిశీలించనున్నరు. ఆ తరువాత పులివెందుల చేరుకుంటారు. నూతనంగా నిర్మించిన పురపాలక సంఘం భవనాన్ని సీఎం జగన్ ప్రారంభిస్తారు. పులివెందుల రాణితోపు చేరకుని నగరవ నాన్ని ప్రారంభిస్తారు. అక్కడ నుంచి గరండాల రివర్ ఫ్రెంట్ చేరుకుంటారు. గరండాల ≫7

## వస్త్ర వ్యాపారులపై దాడి కేసులో నిందితుల అరెస్ట్

**విజయవాడ క్రైం,జులై 7,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కల్గించిన సత్యసాయి జిల్లా ధర్మవరంకు చెందిన వస్త్ర వ్యాపారులపై దాడి కేసులో నిందితులను పటమట పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సత్యసాయి జిల్లా ధర్మవరానికి చెందిన ఫిర్యాది ధర్మవరంలో వస్త్ర వ్యాపారం నిర్వహించేవాడు. తన వ్యాపారంలో భాగంగా రాష్ట్రం నలుమూలల్లో ఉన్న వ్యాపారస్థులకు వస్త్రాలను పంపుతున్నట్లు, గత సంవత్సరం డిసెంబర్ నెలలో విజయవాడ పటమటలోని ఆలయ సిల్క్స్ ఓనర్ అవినాష్ గుప్తా అనే వ్యక్తికి రెండు దఫాలుగా సుమారు రూ.2లక్షల34వేల వస్త్రాలను పంపగా, ఆ డబ్బులకుగాను చెక్‌లను రాసి ఇచ్చినట్లు వాటిని బ్యాంకులో వేయగా ఆ అకౌంట్‌లు క్లోజ్ చేసారని తెలిసి, అవినాష్ గుప్తాకు ఫోన్ చేసి అడుగగా అతను వాయిదా వేస్తూ వస్తున్నాడు. ఈ క్రమంలో గతనెల 2న ఫిర్యాది మరో వస్త్రవ్యాపారితనమిత్రుడు కోటం ఆనంద్ ≫7



కేంద్రమంత్రి కిరణ్‌రిజిజుకు జ్ఞాపికను అందిస్తున్న సిఎం జగన్

7లో

# కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సిఎం జగన్‌తో భేటీ
## విద్యాసంస్కరణలను ప్రశంసించిన కేంద్రమంత్రి



శుక్రవారం ఆందోళన చేస్తున్న వీర మహిళలు

# డిజిపి కార్యాలయం వద్ద జనసేన మహిళల ఆందోళన
## సోషల్ మీడియాలో అశ్లీల అంశాలు నిరోధించాలని డిమాండ్

**విజయవాడ,జులై7,ప్రభాత వార్తప్రతినిధి:** ఏపీ డీజీపీ కార్యాలయం సమీపంలో శుక్రవారం జనసేన పార్టీ వీర మహిళలు ఆందోళన చేసారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అశ్లీలంశాలపై పోలీసు స్పందిం చాలని వారు డిమాండ్ చేసారు. తమ పార్టీ నేత, ఆయన భార్యపట్ల అవమానకర రీతిలో సామాజిక మాధ్యమాల్లో పోస్టి్టంగ్‌లు పెడుతున్నారని, వారిలో అధికార పార్టీ కార్యకర్తలు కీలకంగా వ్యవహరి స్తున్నారన్నారు. పక్షపాతం లేకుండా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి సమీపంలోనే ఉన్న డీజీపీ కార్యాలయానికి వీర మహిళలు ప్రదర్శనగా బయ లు దేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పార్టీ నేతపై సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారన్నారు. కుటుంబ సభ్యులపై అనుచితంగా పోస్టింగ్‌లు పెడుతున్నారన్నారు. వారిపై చర్యలు తీసు కోవాలన్నారు. ఈ విషయంలో మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ న్యాయ సమ్మతంగా వ్యవ హరిం చాలన్నారు. అధికార పార్టీ విషయంలో ఒక రకంగా, తమ పార్టీ పట్ల ఒక రకంగా వ్యవహరిస్తే సహిం చమంటూ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో వీర మహిళలు, జనసేన కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. దాంతో వారు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. డీజీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేసేందుకు వెళ్ళకుండా పోలీసులు అడ్డుకోవడం దారుణమని వారు వ్యాఖ్యానించారు. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. అక్కడే కొద్దిసేపు ఆందోళన చేసి వీరమహిళలు వెళ్లిపోయారు.

## రాష్ట్రంలో మత్స్యరంగ అభివృద్ధికి
# విస్తృత అవకాశాలు
### సముద్ర సమాచార, సలహాసేవలపై అవగాహన కార్యక్రమం ప్రారంభించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు
### త్వరలో మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ నిర్మాణం పూర్తి: మంత్రి జోగి రమేశ్



శుక్రవారం మచిలీపట్నంలో జరిగిన సముద్రసమాచారం, సేవలపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి కిరణ్ రిజిజు, రాష్ట్రమంత్రి జోగి రమేష్, ఎంపి వల్లభనేని బాలశౌరి

**మచిలీపట్నం, జులై7, ప్రభాతవార్త:** ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా సముద్ర సమాచార వ్యవస్థల భారత జాతీయ కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రెవిన్యూ కళ్యాణ మండపం నందు సముద్ర సమాచారం మరియు సలహా సేవలపై భారీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆయన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్, తదితరుల సమక్షంలో జ్యోతి ప్రజ్వలన గావించి, అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ సముద్ర సమాచార వ్యవస్థల భారత జాతీయ కేంద్రం, హైదరాబాద్ వారు మత్స్యకారులకు, చేపల వేట యజమానులకు నిరంతరం సముద్రం యొక్క స్థితిగతులను అందచేస్తున్నారని, సునామీ వంటి ప్రకృతి విపత్తుల విషయంలో ముందస్తు హెచ్చరికలు జారీ చేస్తున్నారని తెలియచేశారు. సముద్రంలో చేపలు సమృద్ధిగా దొరుకు ప్రాంతాల గురించి మరియు ప్రమాదకరమైన ప్రాంతాలను ≫7



## ఉత్తరాఖండ్‌లో టమోటా రూ.250
### రాజస్థాన్‌లో రూ. రూ.31 మాత్రమే

**న్యూఢిల్లీ,జులై 7:** దేశవ్యాప్తంగా టమోటా ధరలు ఆల్‌టైమ్ గరిష్టానికి చేరుకున్నాయి. అన్నిరాష్ట్రాల్లోనూ ధరలు చుక్కలనంటుతున్నాయి. ఉత్తరాది మార్కెట్లలో మరింతప్రియంగా ఉన్నాయి. ఉత్తరాఖండ్‌లో టమోటా కిలో రూ.250కి చేరింది. ఉత్తరకాశీ జిల్లా గంగోత్రిధామ్‌లో కిలో రూ. 250కి అమ్ముతున్నారు. అదే జిల్లాలోని మరికొన్ని చోట్ల కిలో 180 నుంచి 200వరకూ ఉంది. ఈ ప్రాంతంలో టమోటాధర ఒక్కసారిగా పెరిగిపోయిందని కూరగాయల వ్యాపారులు చెపుతున్నారు. గంగోత్రి, యమునోత్రిలో టమాటా కిలో 200నుంచి 250వరకూ పలుకుతున్నట్లు వ్యాపారులే చెపుతున్నారు. టమాటా పండించే రాష్ట్రాల్లో అధిక ఉష్ణోగ్రతలు, వర్షాల కారణంగా ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. టమాటాలు సాధారణంగా తక్కువ ≫7

వార్త

అధికారానికి ఎదిగిన ఒక సామాన్యునిలో కన్పించే అహంకారం ప్రపంచంలో మరెక్కడా కన్పించదు.

-ఎసెన్‌బర్గ్

# చేటు తెస్తున్న 'పొల్లు'మాటలు

కాలుజారితే వెనక్కి తీసుకోవచ్చు. నోరు జారితే చేయగలిగింది ఏమీ ఉండదంటారు. ఇంకా చెప్పాలంటే కొన్ని సున్నిత సమయాల్లో ఒక్క పొల్లుమాట మాట్లాడినా దాని ప్రభావం విపరీతంగా ఉంటుంది. బాధ్యతలు, అంతస్తులు, అధికారం పెరిగేకొద్దీ మాటలకు కూడా విలువ పెరుగుతుంది. కీలక పదవుల్లో ఉన్నవారు ప్రజాభిమానం పొందినవారు ప్రతివిషయంలో ఆచితూచి మాట్లాడాల్సిన అవసరం ఉంది. ఇదేదో చోటామోటా నాయకులో, గల్లీ లీడర్లో పరిణితి చెందని ఆవేశపరులు ఎవరో మాట్లాడితే అంతగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు. కానీ కీలక పదవుల్లో ఉంటూ మంత్రులుగా, శాసనసభ్యులుగా, పార్లమెంటు సభ్యులుగా ఎంతో అనుభవం సంపాదించి సీనియర్ నాయకులమని చెప్పుకుంటూ పెద్దరికం వెలగబెడుతున్నవారే అలా మాట్లాడితే ఏమనుకోవాలి. గతంలో అలా మాట్లాడిన పెద్దలెందరో ఇబ్బందులపాలై కనుమరుగైన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఆనాడు అత్యంత సీనియర్ నాయకుడిగా చెలామణి అవుతున్న మణిశంకర్ అయ్యర్ అప్పట్లో ప్రధానమంత్రి నరేంద్రమోడీపై తీవ్రమైన వ్యాఖ్యలు చేసి దుమారం లేపారు. కాంగ్రెస్ పార్టీ ఆయనపై చర్యలు తీసుకున్నా ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. అప్పుడే కాదు ఇప్పుడు కూడా నాయకులు అదుపుతప్పిపోతున్నారు. మాట్లాడే ముందు ఆలోచించడం లేదు. తెలుగురాష్ట్రాల్లో వివాదాస్పద మాటలకు కొదవ లేకుండాపోతున్నది. ఆలోచనారహితంగా మనసులో ఏదో పెట్టుకొని ఆవేశంతో మాట్లాడుతున్నారు. బాధ్యతలు మరిచి ముందు, వెనుక ఆలోచించకుండా మాటలు దొర్లుతున్నాయి. గతంలో తాము అలా మాట్లాడలేదు, పత్రికలు వక్రీకరిస్తున్నాయని సర్దిచెప్పుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. ఎలక్ట్రానిక్ మీడియా వచ్చిన తర్వాత తాము అలా మాట్లాడలేదని చెప్పే అవకాశాలు లేకుండాపోయాయి. ఒకవేళ చెప్పినా ప్రజలు నమ్మరు. ఇటీవల కొందరు నాయకుల నోటివెంట వెలువడుతున్న మాటలు ఆవేదనే కాదు ఆందోళన కలిగిస్తున్నాయి. దీంతో వారి విలువకే కాదు వారి పార్టీ ప్రతిష్టకు కూడా భంగం కలుగుతున్నది. అలా మాట్లాడడం వల్ల తమ పార్టీ పెద్దల నుంచి మంచి మార్కులను సంపాదించవచ్చునన్న భ్రమలో కొందరు నాయకులు రెచ్చిపోతున్నారు. మరికొందరు ప్రజాప్రతినిధులు అధికారులపై పొల్లుమాటలు దాటి చేయి చేసుకునేందుకు కూడా వెనుకాడడం లేదు. ఎంత పరుష పదాలతో ప్రత్యర్థులను తిడుతూ మాట్లాడితే అంత గొప్పగా మాట్లాడినట్లు భావిస్తుండడం అత్యంత దురదృష్టకరం. ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. పత్రికల్లో రాయలేని భాష ఉపయోగిస్తున్నారు. అవన్నీ ఎలక్ట్రానిక్ మీడియాలో సామాజిక మాధ్యమాల్లోనూ యథాతథంగా వచ్చేస్తున్నాయి. ఈ దుస్సంప్రదాయం అంతకంతకు పెరిగిపోతున్నది. వ్యక్తిదూషణలకు వెనుకాడడం లేదు. కొందరు వ్యక్తులపై కొన్ని అభిప్రాయాలు ఉండవచ్చు. అలా ఉండకూడదని చెప్పలేం. కానీ కీలకమైన బాధ్యత కలిగిన పదవులు వెలగబెడుతూ అలా బహిరంగంగా నోటికొచ్చినట్లు మాట్లాడడం ఏమాత్రం సమంజసంకాదు. రాజకీయాల్లో మిత్రుత్వం, శత్రుత్వం శాశ్వతం కాదనేది అందరికి తెలిసిందే. ముఖ్యంగా ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో ఎప్పుడు ఎవరు ఏ పార్టీలోకి దూకుతారో తెలియని సందిగ్ధపరిస్థితి. కప్పదాట్లు రాజకీయ పరిశీలకుల అంచనాలకు కూడా అందడం లేదు. చొక్కాలు మార్చినట్టుగా పార్టీలు మార్చుతున్నారు. ఎన్నికలు దగ్గరకు వచ్చేసరికి ఇంకా ఎలా ఉంటాయో చెప్పలేం. తాము వ్యక్తిగతంగా విమర్శించిన నేతల పంచన చేరి, వారి దయాదాక్షిణ్యాలపై పనిచేయాల్సి వస్తే ఎలా ఉంటుందో ఒక్కసారి ఆలోచించాలి. కర్రపెత్తనం చెలాయించి నోటికి వచ్చినట్లు మాట్లాడి ఆ తర్వాత కాటికాపరులలాగా కాలం గడుపుతున్నవారిని ఎందరినోచూశాం, చూస్తున్నాం. అలాంటి వారు కొన్ని సందర్భాల్లో ఎంతటి ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందో అది అనుభవించే వారికి తప్ప ఎవరికీ అర్థంకాదు. అందుకే విమర్శలు, ఆరోపణలు నిర్మాణాత్మకంగా ఉండాలి. రాజకీయాల్లోనే కాదు బంధుమిత్రులతోనూ, ఎవరితోనైనా విడిపోయేటప్పుడు విమర్శించేటప్పుడు మళ్లీ ఎప్పుడైనా కలుసుకోవాల్సిన పరిస్థితులు వస్తాయనే ఆలోచన ఉండాలి. అలా కలుసుకున్నప్పుడు కూడా మళ్లీ ఎప్పుడైనా విడిపోతామనే విషయాన్ని మనసులో ఉంచుకుంటే ఎవరిహద్దులో వారు ఉంటారు. విమర్శలు కూడా పరిధిలో ఉంటాయి. రాజ్యాంగం కల్పించిన కీలకపదవుల్లో ఉన్న వారిపై కూడా వ్యక్తిగతంగా, వేషభాషలపైన వ్యాఖ్యానించడం సరైంది కాదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ముందూవెనుక ఆలోచించకుండా మాట్లాడుతున్నారేమోననిపిస్తున్నది. జైలుకు పంపిస్తాం, ఊచలు లెక్కపెట్టిస్తాం అంటూ పదేపదే ప్రకటనలు గుప్పిస్తున్నారు. తప్పుచేస్తే అది రుజువైతే ఎవరినైనా జైలుకు పంపాల్సింది చట్టం, న్యాయస్థానం అనే వాస్తవాన్ని కొందరు పెద్దలు విస్మరిస్తున్నారు. ఒకరిద్దరు కాదు ఎందరో నేతల మాటలు అదుపు తప్పిపోతున్నాయి. ఏదిఏమైనా ప్రజలకు అనుకరణీయంగా, ఆదర్శనీయంగా ఉండాల్సిన నేతలే వ్యక్తిగత దూషణలతో హద్దూపద్దు లేకుండా గీత దాటితే ఇష్టానుసారంగా మాట్లాడుతుంటే తాము అలానే వ్యవహరిస్తే తప్పేంటని ప్రజలు భావిస్తే పరిస్థితులు ఎలా రూపాంతరం చెందుతాయో ఒక్కసారి నేతలు మనసు పెట్టి ఆలోచించాలి.

పాలు విరిగితే ఎంత చిలికినా వెన్నరాదు. అలానే మనసు విరిగిన మిత్రులలో ప్రేమ జనించదు.



రహీమ్‌ఖాన్

మనిషి మనసు గడియారం వంటిది. దానికి తరచూ కీ ఇవ్వనిదే అది బలహీనపడుతుంది.



హాజ్లిట్

# పటిష్టమైన విత్తన చట్టమే పరిష్కారం!

**విదేశాల్లో విత్తనాల మోసాలను పకడ్బందీగా నియంత్రించడమే కాదు రైతులను మోసగిస్తే తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నారు. చైనా లాంటి దేశంలో వారు తీసుకుంటున్న చర్యల కారణంగా నకిలీ, నాసిరకం విత్తనాలు అసలు లేవనే చెప్పొచ్చు. ప్రభుత్వమే ఉచితంగా నాణ్యమైన విత్తనాలు రైతులకు అందిస్తున్నది. మనదేశంలో ఆ పరిస్థితులు లేవు. దేశంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యల్లో విత్తనాల్లో మోసపోయినవారే అధికశాతం ఉన్నారు. నిజమైన భారతదేశం గ్రామాల్లో ఉందని గ్రామస్వరాజ్యం సాధించినరోజే నిజమైన స్వాతంత్ర్య ఫలాలు అందినట్లని మహాత్ముడు చేసిన ప్రవచనం ఈనాటికీ ప్రామాణికమైనదే.**

**దామెర్ల సాయిబాబా**

బాధపడడమే తప్ప బాధించడం తెలియని రైతన్నల్లో ఇటీవల కాలంలో సహనం, ఓర్పు సన్నగిల్లి ఆందోళనల బాటలు పడుతున్నారు. తమకు ఎంతటి నష్టం జరిగినా, ఎవరు ఎంతగా మోసగించినా తమలోతాము కుళ్లికుళ్లి మనసులో బాధపడి చివరకు ప్రాణత్యాగం చేయడానికైనా సిద్ధపడతారే తప్ప తమను దగా చేసిన వారిపై కక్షకట్టి దాడులు చేసేందుకు సాహసించకపోయేవారు. పంటలకు గిట్టుబాటుధర రాకపోయినా, దళారుల హస్తలాఘవంతో కోలుకోలేని దగాకు గురవుతున్నా తమ కర్మకు తాము బాధపడుతూ మౌనరోదనతో ఇంటిముఖం పట్టేవారు. కానీ ఇటీవల కాలంలో రోడ్లపైకి రావడం, ధర్నాలు, నిరసనలు లాంటి కార్యక్రమాలు తెలిపేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. అవి అక్కడక్కడ అప్పటికప్పుడు జరుగుతున్నాయే తప్ప సంఘటితంగా జరుగుతున్న సందర్భాలులేవని చెప్పొచ్చు. ఆరుగాలం అష్టకష్టాలు పడి పండించి తెచ్చిన పంటలను అమ్ముకోవడంలో వారుపడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. దేశవ్యాప్తంగా చూసినా అధికశాతం మార్కెట్ యార్డుల్లో దళారులదే రాజ్యం. కొలతల్లో మోసం, ధరలు నిర్ణయించడంలో దగా ఒక్కటేమిటి ఎక్కడవీలైతే అక్కడ చేతివాటం ప్రదర్శించేందుకు దళారులు నిత్యం పొంచి ఉంటూనే ఉన్నారు. రైతులు మోసపోతూనే ఉన్నారు. మోసపోయేవారు ఉన్నంతకాలం మోసం చేసేవారు ఉంటారన్నట్టే ఈ దళారీ వ్యవస్థ ఉన్నంతకాలం రైతులకు ఈ బాధలు తప్పవు. విత్తే దగ్గర నుంచి విక్రయించేవరకు అన్ని స్థాయిల్లోనూ దగా జరుగుతున్నది. దీనిని నిరోధించేందుకు పాలకులు ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. వ్యవసాయానికి మూలం విత్తనాలు. ఆ విత్తనాలే నకిలీవో నాసిరకమో అయితే రైతులు కుప్పకూలిపోతారు. నకిలీ, నాసిరకం విత్తనాలు సరఫరా చేసి రైతులను నిలువునా మోసంచేసేవారిని ఏ పరిస్థితుల్లో వదిలిపెట్టే ప్రసక్తేలేదని పిడిచట్టాన్ని ప్రయోగించి కటకటాల వెనక్కి పంపేందుకు కూడా వెనుకాడమని పాలకులు హెచ్చరికల మీద హెచ్చరికలు జారీ చేస్తున్నా ఈ నకిలీ విత్తన వ్యాపారులు అవేమీ పట్టించుకునే పరిస్థితుల్లో లేరు. యేడాదియేడాదికి నకిలీ విత్తనాల వ్యాపారం దేశవ్యాప్తంగా ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో అంతకంతకుపెరిగిపోతున్నది. అంతర్జాతీయ మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకొని పత్తికి మంచి ధర వస్తుందనే అంచనాలతో ప్రభుత్వాలు కూడా పత్తి సాగుకు సమాయత్తం చేస్తున్నాయి. రైతుల అవసరాలను, డిమాండ్‌ను ఆసరాగా తీసుకొని ఈ విత్తనాలు భారీఎత్తున సరఫరా చేస్తున్నారు. ఈ యేడాది ఇప్పటివరకు పట్టుబడిన విత్తనాలను పరిశీలిస్తే ఇంకా ఏ స్థాయిలో జరుగుతున్నదో చెప్పకనే చెబుతున్నది. గుజరాత్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక తదితర రాష్ట్రాల నుంచి తెలంగాణకువచ్చే విత్తనాలను తనిఖీచేసి నకిలీ, నాసిరకాన్ని పట్టుకోవాలని పోలీసువ్యవసాయశాఖ అధికారులతో తెలంగాణ ప్రభుత్వం ఇటీవల టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసింది. కేంద్ర ప్రభుత్వం అనుమతి లేకుండా పర్యావరణానికి విఘాతం కలిగించే 'హెర్బిసైట్ టాలరెంట్' (హెచ్‌టి) విత్తనాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక తదితరరాష్ట్రాల్లో యథేచ్ఛగా విక్రయాలు జరుగుతున్నాయి. ఈ విత్తనాలు విత్తిన రైతులుకలుపును నియంత్రించేందుకు గ్లైక్సోసెట్ అనే అత్యంత విషపూరిత రసాయనాన్ని పిచికారి చేస్తున్నారు. ఇది చల్లిన ప్రాంతంలో హెచ్‌టిపత్తి మొక్కలుతప్ప మిగతా అన్నిమొక్కలు చనిపోతాయి. ఈ రసాయనాన్నివాడితే పర్యావరణం దెబ్బతిని జీవనానికి విఘాతం కలుగుతుందనే ఉద్దేశ్యంతో కేంద్రప్రభుత్వం ఈ విత్తనాలను అనుమతించడం లేదు. అయినా కొన్ని ప్రైవేట్ కంపెనీలు మారుపేర్లతో రైతులకు నేరుగా అమ్ముకుంటున్నారు. ఇక కూరగాయలకు సంబంధించిన నకిలీవిత్తనాలకు అదుపే లేకుండాపోతున్నది. రసీదులు, బిల్లులు ఎలాంటి ఆధారాలు లేకుండా వేలాది క్వింటాళ్ల కూరగాయల విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి వివిధ మార్గాల ద్వారా తెలుగురాష్ట్రాలకు తెప్పించుకొని ఇష్టానుసారంగా అమ్ముకుంటున్నారు. వీటికి రైతులు అడిగిన ఎలాంటి రసీదులు కానీ, ఆధారాలు లేకుండాచర్యలు తీసుకుంటున్నారు. ఈ వ్యాపారం బాహాటంగా జరుగుతున్నా, అధికారుల అందరికి తెలిసినా మౌనంగా ఉండిపోతున్నారు. రైతులు ఎవరైనా ఫిర్యాదు చేసినప్పుడు అన్నదాతలనే సముదాయించి రాజీమార్గాలను అన్వేషిస్తున్నారే తప్ప నిర్దిష్టమైన చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నారు. ఎక్కడో మారుమూల గ్రామాల్లో ఈ నకిలీ వ్యాపారం జరగడం లేదు. అన్నినగరాల్లోనూ, పట్టణాల్లోనూ బాహాటంగానే జరుగుతున్నాయి. ఈసారి నైరుతిరుతుపవనాలు ఆలస్యం కావడం, అప్పుడప్పుడు కురిసినవానలతో విత్తినపంటలు దెబ్బతిని మొలకెత్తకుండాపోయాయి. మళ్లీ విత్తాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతోకృత్రిమ డిమాండ్‌ను సృష్టించి ఇష్టానుసారంగా రేట్లుపెంచుకుంటున్నారు. ప్రభుత్వపరంగా ఎన్ని చర్యలు తీసుకుంటున్నా విత్తనాల కొరత దృష్ట్యాఈనకిలీ వ్యాపారులపై ఆధారపడక తప్పడం లేదు. అసలు ఈ వ్యాపారాన్ని అడ్డుకునేందుకు గత రెండుమూడు దశాబ్దాలుగా పాలకులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడం లేదు. పోలీసులన్నా, చట్టాలన్నా వ్యవసాయశాఖ అధికారులన్నా పాలకులు చేసే హెచ్చరికలన్నా భయభక్తులు లేకుండాపోయాయి. ఇందుకు ఇతర కారణాలకంటే అసలు విత్తనచట్టమే రైతులకంటే దళారులకే ఉపయోగకరంగా ఉండడంవల్లనే ఈ పరిస్థితి దాపురిస్తున్నది. కొత్త, పటిష్టమైన చట్టం కావాలని రైతులు ఏనాటి నుంచో కోరుతున్నా కార్యరూపం దాల్చడంలేదు. మనదేశంలో విత్తన చట్టం 1966 నాటిది. 1983లోవిత్తన నియంత్రణ ఉత్తర్వులను అప్పటి కేంద్ర ప్రభుత్వం జారీ చేసింది. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన చట్టం 1986లో తీసుకొచ్చారు. ఉన్న చట్టాలు కూడా త్రికరణ శుద్ధిగా అమలుకు నోచుకోవడంలేదు. వ్యవసాయశాఖ అధికారులు దుకాణాల నుంచి నమూనాలు సేకరించి ప్రయోగశాలల్లో క్షుణ్ణంగా పరీక్షలు నిర్వహిస్తే తప్ప నాసిరకమో, నకిలీవో, నాణ్యమైనవో బయటపడే అవకాశాలులేవు. కానీ కీలకమైన ఆ పరీక్షలు జరగడం లేదు. ప్రతిసీజన్ ఆరంభంలో వ్యవసాయఅధికారులు విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారమందుల దుకాణాల నుండి నమూనాలు సేకరించి వాటి నాణ్యతపై హైదరాబాద్‌లోని ప్రయోగశాలల్లో పరీక్షలు చేయించాలి. పరీక్షల్లో నాసిరకం అని తేలితేలైసెన్సులను రద్దుచేసి చర్యలు తీసుకోవాలి. గత ఐదేళ్లలో ఏమేరకు నమూనాలు సేకరించారు? నాసిరకం అమ్మకందార్లపై తీసుకొన్న చర్యల ఏమిటో పరిశీలిస్తే విస్తుపోయేవిషయాలు వెలుగులోకి వస్తాయి. అంతెందుకు ఈ ఖరీఫ్ సీజన్ ఆరంభమయ్యే జూన్ నెలలో తెలంగాణా వ్యాప్తంగా 1711నమూనాలు సేకరించాలని ప్రభుత్వం ఆదేశించింది. జూన్ దాటి జులై మొదటివారం పూర్తయింది. కానీ ఇప్పటి వరకు లక్ష్యంలో కేవలం 14 శాతం అంటే 244 నమూనాలు మాత్రమే సేకరించారు. ఇక పెద్దసంఖ్యలో రైతులు నష్టపోయినప్పుడు లైసెన్సులు రద్దుచేస్తే ఆ కంపెనీలు మారుపేర్లతో అవే విత్తనాలతో రైతులను బురిడీకొట్టిస్తున్నారు. అంతెందుకు అంతర్జాతీయ మార్కెట్లో విత్తన నాణ్యతకు అత్యంతప్రాధాన్యత ఇస్తారు. అందుకే మనవిత్తనాలు అక్కడ ఆమోదం పొందలేకపోతున్నాయి. మన దేశంలో అసలు విత్తనాలు ఎలా తయారు చేస్తున్నారు? వారికి ఉన్న వనరులు ఏమిటి? సిబ్బంది ఎంత? తదితర వివరాలు ఏవీ ప్రభుత్వాలు పట్టించుకోకపోవడానికి ఎన్నో కారణాలున్నాయి. తనిఖీలు కూడా అంతంత మాత్రమే. విదేశాల్లో విత్తనాల మోసాలను పకడ్బందీగా నియంత్రించడమే కాదు రైతులను మోసగిస్తే తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నారు. చైనాలాంటి దేశంలో వారు తీసుకుంటున్న చర్యల కారణంగా నకిలీ, నాసిరకం విత్తనాలు అసలు లేవనే చెప్పొచ్చు. ప్రభుత్వమే ఉచితంగా నాణ్యమైన విత్తనాలు రైతులకు అందిస్తున్నది. మనదేశంలో ఆ పరిస్థితులు లేవు. దేశంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యల్లో విత్తనాల్లో మోసపోయినవారే అధికశాతం ఉన్నారు. నిజమైన భారతదేశం గ్రామాల్లో ఉందని గ్రామస్వరాజ్యం సాధించినరోజే నిజమైన స్వాతంత్ర్య ఫలాలు అందినట్లని మహాత్ముడుచేసిన ప్రవచనం ఈనాటికీ ప్రామాణికమైనదే. మనదేశానికి సేద్యమే జీవనాధారం అన్నవాస్తవాన్ని గ్రహించి ఆ మేరకు పాలకులు అడుగులువేయాలి. ముందుగా రైతులను దగాచేస్తున్న ఈ నకిలీ, నాసిరకం వ్యాపారు లు దళారులపై ఉక్కుపాదం మోపుతామని, రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని వాచావాత్సల్యం కాదు కావలసింది చేతల్లో చూపాలి. ●

## ఒక్క మాట

# అదుపులేని ధరలు.. ఆందోళనలో ప్రజలు

**ప్రసాదరావు**

ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా పెరిగిన ధరలతో సామాన్య ప్రజల బతుకులు అస్తవ్యస్తంగా మారుతున్నాయి. దీనికి తాజా ఉదాహరణ టమోట ధరలే. దేశంలో ఉండే పేద, మధ్యతరగతి ప్రజలు వాడే టమోట ధర కిలో రూ.140 నుంచి రూ.160 మధ్య పలుకుతోంది. ఇక నిత్యావసర వస్తువుల ధరలు మంచి నూనె, పాలు, పప్పులు రాకెట్ వేగంతో దూసుకుపోయే పరిస్థితి. పెరుగుతున్న ధరలను భరించలేక దేశంలో సుమారు27 శాతం మంది ప్రజలు పప్పు వాడకం మానేసారు అని నివేదికలు చెబుతున్నాయి. దీనిని బట్టి దేశంలో ద్రవ్యోల్బణం ఎంత భయంకరంగా ఉందో తెలుస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు ఏమిటో ఎవరికి అర్థ కావట్లేదు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాబోయే ఎన్నికల్లో ఎలా ఓట్లు రాబట్టుకోవాలో అనే ఆలోచనలో పథకాలు రచిస్తున్నారే తప్ప దేశ ప్రజానీకం ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో కనీసం ఆలోచన చేయకపోవడం శోచనీయం. గత రెండు నెలలుగా మణిపూర్‌లో జరుగుతున్న హింసను నివారించే మార్గాలు అన్వేషించకపోవడం శోచనీయం. మొక్కుబడి పర్యటనలు చేయడం ద్వారా అసలు సమస్యకు పరిష్కారం లభించదు అని ఇకనైనా పాలకులు గ్రహించాలి. దేశంలో చాలా మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకపోవడం నిరుద్యోగం, ద్రవ్యోల్బణం తారాస్థాయికి చేరుకుంటూ పేద మధ్యతరగతి ప్రజలు జీవితాలు దుర్భరం అవుతున్నాయి. ఇకనైనా పాలకులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే విధంగా ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశలో చర్యలు చేపట్టాలి. దీంతో నిరుద్యోగ సమస్యతోపాటు



ఆర్థిక సమస్యలు కూడా కొంతవరకు తీరుతాయి. దీనికితోడు దేశవ్యాప్తంగా జులై నెల ప్రారంభం అయినా, సరైన వర్షపాతం నమోదు కాలేదు. నామమాత్రంగా వర్షాలు పడతాయి అని వాతావరణ శాఖ తెలిపింది. ఇటువంటి పరిస్థితుల్లో రైతులకు లాభసాటిగా వ్యవసాయ రంగం మార్చేందుకు పాలకులు నూతన విధానాన్ని ప్రవేశపెట్టాలి. నూతన వంగడాలు, పంట కాలం, శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు శిక్షణ, అవగాహన కల్పించాలి. రాబోయే కాలంలో ఆహార ఉత్పత్తులకు ఆటంకం లేకుండా చూడాలి. తద్వారా దేశ జనాభాకు అనుగుణంగా ఆహార ధాన్యాలు, భద్రత కల్పించవచ్చు. పెరుగుతున్న అధిక ధరలకు కళ్లెం వేయవచ్చు. అదే సమయంలో పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేయాలి. అప్పుడు మాత్రమే తలసరి ఆదాయం పెరుగుతుంది. పేద మధ్యతరగతి ప్రజల జీవితాలు మెరుగుపడే అవకాశం ఉంటుంది అని గ్రహించాలి. పెరుగుతున్న ధరలతోపాటు పన్నులు కూడా వేయడంతో సామాన్యుడిపై అధిక ఆర్థికభారం పడుతుంది. జియస్టి నెలకు ఒకలక్ష యాభైవేల కోట్ల రూపాయలు సమకూరినా సెన్సెక్స్, నిఫ్టీ వంటివి లాభాలబాటలో పయనించినా, నిత్యా వసర వస్తువుల ధరలు నియంత్రణ చేయకుండా, ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా దేశం వాస్తవ అభివృద్ధి సాధించలేదు అని గ్రహించాలి. దేశం అంకెలు, సంఖ్యల ద్వారా అభివృద్ధి చెందుతున్నది అని అంతర్జాతీయ సమాజానికి తెలుపడానికి ఉపయోగపడుతుంది తప్ప నిజంగా పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలు మెరుగుపడే అవకాశం బహుస్వల్పంగా ఉంటుందని అని గ్రహించాలి. ధరలను నియంత్రణలో ఉంచినప్పుడే ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఉంటుంది. ●

# ప్రజావాక్కు

## ధరలను అదుపులో ఉంచాలి

దేశంలో ఆర్థిక పరిస్థితి బాగుపడాలంటే రూపాయి విలువ సరైన స్థితిలో నిలబడాలి. అలా జరగాలంటే ఆహారధాన్యాల ఉత్పత్తి ఎక్కువగా జరిగి, స్థిరమైన తక్కువ ధరలలో ఉంచాలి. ధరతక్కువైనప్పటికీ రూపాయివిలువ నిలకడగా ఉంటే, ప్రజల ఆర్థిక వ్యవస్థగాని, ప్రభుత్వ ఆర్థిక స్థితిగాని దెబ్బతినదు. అలా కాకుండా నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకీ పెరిగిపోతుంటే రైతులకు గాని, వ్యాపారస్తులకు గాని, ఉద్యోగులకు కాని ఎంత రాబడి ఉన్నా, సుఖజీవితం ఉండదు. అంచేత ధరలను అదుపులో పెట్టడం చాలా అవసరం. అయితే ధరలను అదుపు పెట్టే చర్యలు దేశమంతటా ఒకేలా అమలు జరగాలి. రైతుల పెట్టుబడికీ, కృషికి తగిన ఫలితం చేకూరేలా ప్రభుత్వం ధరలను నిర్ణయించాలి. అప్పుడే నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో ఉంటాయి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## ఆ సత్కారం ఓ బలమైన సంకేతం

మధ్యప్రదేశ్‌లో ఓ ఆదివాసీ యువకుడిపై ఓ అనాగరికుడు మూత్రవిసర్జన చేసిన ఘటనపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సరైన తీరులోస్పందించారు. ఘటనపై ఆగ్రహం వెలిబుచ్చడంతోబాటు బాధితుడిని ముఖ్యమంత్రి కార్యాలయానికి రప్పించి స్వయంగా కాలుకడిగి పశ్చాత్తాపం వెలిబుచ్చారని వార్త. ముఖ్యమంత్రి నుండి వచ్చిన ఈ సున్నితమైన ప్రతిస్పందన ఆ బాధితుడి గాయాల్ని కొంతైనా మాపగలదు. అదే సమయంలో హీనమైన నేరానికి పాల్పడ్డ అనాగరిక కుసంస్కారి పట్ల కఠినంగా వ్యవహరించాలి. ఇప్పటికైతే వాడిని అత్యాచార చట్టం కింద అరెస్టు చేసినట్లు వార్త. సామాజిక మాధ్యమాల్లో బుల్డోజర్లతో వాడి ఇంటిని కూల్చివేసినట్లు ఫొటోలు సర్క్యులేట్ అవుతున్నాయి. బహుశా ఇది నిజం కాకపోవచ్చు. ఎందుకంటే ప్రభుత్వం అలా చేయడంలో అర్థం ఉండదు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## కాలనీలలో భూ కబ్జాలు

ప్రభుత్వం పేదలకు పంచిన కాలనీలలోని ఇండ్ల స్థలాలు కొంతమంది పక్కింటివారు భూ కబ్జాలకు పాల్పడుతున్నారు. అక్రమ కట్టడాలు మరుగుదొడ్లు, స్నానపు గదులు నిర్మిస్తున్నారు. అక్రమ కట్టడాలపై భూ అక్రమణాలపై ఇంటి స్థలాల భూమిని కోల్పోయిన సంబంధిత బాధితులు రెవెన్యూ అధికారులకు పోలీసులకు ఫిర్యాదు చేసినా కూడా పట్టించుకోవడం లేదు. నెలలు గడుస్తున్నాయి. నిర్లక్ష్యం చేస్తున్నారు. కావున సమస్యలను పరిష్కరించాలి.

-రాపాక రవీందర్, జనగాం

## వయోవృద్ధులకు రాయితీలు కల్పించాలి

భారతదేశంలోజీవిస్తున్నఅభాగ్య వయోవృద్ధుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. 70 సంవత్సరాలు దాటిన వారికి వైద్యభీమా వర్తించదు. డ్రైవింగ్ లైసెన్సుకు అర్హత లేదు. బ్యాంకుల ద్వారా రుణం లభించదు. రైళ్లలో ప్రయాణించాలంటే వృద్ధుల రాయితీ రద్దుచేయబడింది. వీరుఉద్యోగం చేస్తున్నప్పుడు వారి ఆదాయం అనుసరించి పన్నులు కట్టి దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేశారు. ఉద్యోగ విరమణ పొందిన తర్వాత కూడా వీరికి లభించే పెన్షన్‌పై ఆదాయ పన్ను విధించడం అమానుషం. వీరి జీవితాల్లో ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వాలు శ్రద్ధచూపడం లేదు. భారతదేశంలో వయోవృద్ధులకు ఉపయోగపడే ఏ పథకం లేదు. రానురాను బ్యాంకులు కూడా వయోవృద్ధులకు చెల్లించే వడ్డీరేట్లు తగ్గిస్తున్నాయి. ప్రభుత్వాలు బడుగు, బలహీన వర్గాలకు ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నాయి. కానీ వయోవృద్ధులకు ఎటువంటి పథకాలువర్తించవు. ఓటు హక్కు వీరి చేతిలో ఉంది. వీరికి కోసం వస్తే ప్రభుత్వాలు మార్చే అవకాశం ఉంది.

-ఆళవందార్ వేణు మాధవ్, హైదరాబాద్

## అధికారం ఏ ఒక్కరి సొత్తుకాదు

దశాబ్దాలు గడిచినా కాంగ్రెస్ పార్టీ తన ఉనికిని కోల్పోకుండా ప్రజల హృదయాలలో నిలిచి ఉందంటే ఇందిరాగాంధీ పేద ప్రజలకి చేసిన సేవ, ఆవిడ చేపట్టిన సంస్కరణలే కారణం. అందువల్లనే ఎమర్జెన్సీ తరువాత 1980లో జరిగిన ఎన్నికలలో ఇందిర గెలువ గలిగింది. ప్రజల ఆదరణతో ప్రధాన మంత్రి పీఠంపై కూర్చోగలిగింది. అయితే ప్రధాని మోడీ ఇప్పటికీ ఇందిరాగాంధీని విమర్శిస్తూనే ఉన్నారు. ఆవిడ అమలు చేసిన ఎమర్జెన్సీని ప్రతియేడాదిప్రజలకు గుర్తు చేస్తూనే ఉన్నారు. మన్ కి బాత్‌లోను ముఖ్యమైన ప్రజాసమస్యలను గురించి మాట్లాడకుండాఎవరికి ప్రయోజనం కలిగించని అంశాలను తన ప్రసంగంలో చోటుకల్పిస్తున్నారు. ఎమర్జెన్సీ గురించి ప్రావిస్తున్నారు. తన ప్రచారంలోరాష్ట్ర సమస్యలగురించి మాట్లాడి ఉంటే కర్ణాటకలో బిజెపి మంచి ఫలితాలు సాధించి ఉండేదేమో.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## గ్రంథాలయాలకు పక్కాభవనాలు!

గ్రంథాలయాలపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టవలసిన అవసరం ప్రభుత్వ యంత్రాంగంపై ఉంది. చాలా గ్రంథాలయాలకు సొంత భవనాలు లేవు. విజ్ఞానం అందించే గ్రంథాలయాలపై నిర్లక్ష్యపు ధోరణిప్రభుత్వ యంత్రాంగం వదిలివేయాలి. గ్రంథాలయాల అభ్యున్నతికి అభివృద్ధికి, పురోగతికి అధిక నిధులను మంజూరు చేయాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

# మెరుగైన వైద్యసదుపాయాలు అందేనా?

**దండంరాజు రాంచందర్‌రావు**

తెలంగాణ రాష్ట్రం దేశంలో అత్యుత్తమ వైద్యసేవలందిస్తూ గొప్ప ప్రగతిని సాధించింది. పేద ప్రజలకు ఉత్తమమైన వైద్యసేవలందించడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో మూడోస్థానంలో నిలిచిందని నీతి ఆయోగ్ పేర్కొన్నది. రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషి వల్ల 2014 సంవత్సరంలో 92గా ఉన్న మాతృమరణాల రేటు 2022 నాటికి గణనీయంగా తగ్గి 43కు చేరింది. ఈ రోజు దేశంలో అతి తక్కువ మాతృమరణాలు జరుగుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ మూడోస్థానంలో ఉన్నది. అదేవిధంగా శిశుమరణాల రేటు 2014లో ముప్ఫై తొమ్మిది ఉండగా, ప్రస్తుతం అది ఇరవై ఒకటికి తగ్గింది. ప్రతి లక్ష జనాభాకు సగటున 19 ఎంబిబిఎస్ సీట్లతో వైద్యవిద్యలో తెలంగాణ ప్రప్రథమ స్థానంలోఉన్నది. అదే విధంగా మెడికల్ పీజీ సీట్లలో ప్రతి లక్ష జనాభాకు 7 సీట్లతో దేశంలో రెండోస్థానంలో ఉన్నది. రాష్ట్రం ఏర్పడినప్పుడు కేవలం 1400 ఆక్సిజన్ బెడ్‌లు ఉండేవి. వాటి సంఖ్యను ఇరవై రెట్లు పెంచి 27,966 బెడ్‌లకు పెంచడం జరిగింది. సర్వేంద్రియానాం నయనం ప్రధానం అని ఆర్యోక్తి. చూపు తగ్గితే జీవితం మసకబారిపోతుంది. రాష్ట్రంలో కంటిచూపు సమస్యలతోబాధపడుతున్న వారి కష్టాలు తీర్చడం కోసం ప్రభుత్వం కంటి వెలుగు పథకాన్ని అమలు చేస్తున్నది. మొదటి దశ విజయ స్ఫూర్తితో రెండవ దశ కంటివెలుగు నేత్రవైద్యం నిరాటంకంగా కొనసాగింది. కంటిచూపు సమస్యల నివారణ కోసం రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున ఉచితి కంటి పరీక్షలు జరిపి కళ్లద్దాలను సైతం అందిస్తున్న కంటి వెలుగు పథకం దేశానికి మార్గదర్శకంగా నిలిచింది. 2018లో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన తెలంగాణ ప్రభుత్వం ఒక కోటి 54 లక్షల మందికి పరీక్షలు నిర్వహించి, 40 లక్షలకుపైగా కళ్లద్దాలను పంపిణీ చేసిరికార్డు సృష్టించింది. ఈ కంటి వెలుగు కార్యక్రమం చూసి ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌సింగ్‌మాన్ తమతమ రాష్ట్రాల్లోనూ కంటివెలుగును అమలు చేస్తామని ప్రకటించడం గర్వకారణం. తెలంగాణ ప్రభుత్వం వరంగల్ నగరంలో అంతర్జాతీయ స్థాయిలో ప్రమాణాలతో హెల్త్‌సిటీ నిర్మిస్తున్నది. ఇందులో భాగంగా 1100 కోట్ల ఖర్చుతో రెండువేల బెడ్ల సామర్థ్యంతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవన నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే దీన్ని పూర్తి చేసి ప్రారంభించాలని ప్రభుత్వం బలమైన సంకల్పంతో ఉంది. పేదప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందాలని, అందుకు తగిన స్థాయిలో భవనాలు, వసతులు ఏర్పాటు చేస్తున్నారు. తెలంగాణ మారుమూల ప్రాంతాలకు వైద్యవిద్యను చేరువచేస్తూ వైద్యసేవలను మరింత విస్తృతపరి చేందుకు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయడం జరిగింది. సమైక్యపాలనలో తెలంగాణ ప్రాంతంలో కేవలం



మూడే మెడికల్ కాలేజీలు ఉండేవి. రాష్ట్రంలో వైద్యసేవలను మరింత విస్తరించాలని పేదలకు సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో పెద్దఎత్తున సూపర్ స్పెషాలిటీ హాస్పిటళ్లను నిర్మిస్తున్నది. రాజధాని నగరం హైదరాబాద్ నలువైపులా గచ్చిబౌలి, ఎల్బీనగర్, అల్వాల్, సనత్‌నగర్ ప్రాంతాల్లో ప్రభుత్వం భారీఎత్తున సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రుల నిర్మాణం చేపట్టింది. వీటి నిర్మాణంలో 4,200పడకలు అందుబాటులోకి వస్తాయి. వీటితోపాటు నిమ్స్‌లో మరో రెండువేల పడకల కోసం అదనంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఇటీవలనే శంకుస్థాపన చేశారు. ఉమ్మడిరాష్ట్రంలో తెలంగాణలో కేవలం మూడంటే మూడే డయాలసిస్ సెంటర్లు ఉండేవి. తెలంగాణ ప్రభుత్వం పేషంట్లు పడుతున్న బాధలను గుర్తించి 104 డయాలసిస్ సెంటర్లను అందుబాటులోకి తెచ్చింది. కెసిఆర్ ఉదారహృదయంతో డయాలసిస్ పేషంట్లకు ఆసరా పింఛన్లు సైతం అందిస్తుండడంతో వారికెంతో ఊరట లభించింది. వీరికి ఉచిత బస్‌పాస్ సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. గర్భం ధరించిన దశలో రెక్కాడితే కానీ డొక్కాడని నిత్యంకష్టపడే మహిళలు కోల్పోయే ఆదాయాన్ని ప్రభుత్వమే అందించి వారి ఆరోగ్యాన్ని పరిరక్షించాలనే లక్ష్యంతో కెసిఆర్ కిట్ పథకం ప్రారంభించినారు. ప్రభుత్వ వైద్యశాలల్లో మహిళలు సురక్షితంగా ప్రసవించాలనే లక్ష్యం కూడా ఈ పథకంలో ఒక భాగం. కెసిఆర్ కిట్‌లో తల్లీబిడ్డలకు ఉపయోగపడే 16 వస్తువులతో కూడిన ప్రత్యేక కిట్‌ను ప్రభుత్వం అందిస్తున్నది. కెసిఆర్ కిట్‌పథకం అమలుతోపాటు ఎంసిహెచ్ హాస్పిటళ్లను బలోపేతం చేయడంతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్యరెట్టింపు అయి 61 శాతానికి పెరిగింది. గర్భవతులలో పోషకాహారలోపం తలెత్తకుండా ఉండేందుకు న్యూట్రిషన్ కిట్ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. గర్భిణుల్లో రక్తహీనత సమస్య అధికంగా ఉన్న ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి జోగులాంబ గద్వాల, కొమురంభీమ్ ఆసిఫాబాద్, ములుగు, నాగర్ కర్నూలు, వికారాబాద్‌లలో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. గతంలో హైదరాబాద్ నగరంలో బస్తీ ప్రజలకు సుస్తీ చేస్తే ప్రైవేట్ ఆస్పత్రులే దిక్కయ్యేవి. ప్రభుత్వ వైద్యసేవలు అందుబాటులో ఉండేవి కావు. నిరుపేదల బస్తీలలో చక్కని సౌకర్యాలతో వైద్యశాలలను ప్రారంభించారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో 342 బస్తీ దవాఖానాలు పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలనందిస్తున్నాయి. ఇంతేకాక రాష్ట్రవ్యాప్తంగా అన్ని పట్టణాల్లో బస్తీ దావాఖానాలు ప్రారంభిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ఏఎన్ఎంసబ్ సెంటర్లను పల్లె దవాఖానాలుగా అప్‌గ్రేడ్‌గా మారుస్తున్నారు. దీనితో ప్రాథమిక వైద్యసేవలు, గ్రామీణ ప్రజలకు మరింత మెరుగ్గా అందుబాటులోకి వస్తాయి. మాతృ మరణాలు ప్రతిలక్ష ప్రసవాలకు అతి తక్కువగా ఉండాలని సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సూచిక చెప్తున్నది. రాష్ట్రంలో ఎంఎంఆర్ ఈ రోజున నలభైమూడుగా ఉంది. తద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఈ లక్ష్యాన్ని చేరుకొన్నది. చిత్తశుద్ధితో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తీసుకొన్నకార్యాచరణ మూలంగానే ఇది సాధ్యపడింది. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కాంగ్రెస్ 'ఉచిత' పథకాలకు రూ.52వేల కోట్లు కేటాయింపు

## కర్ణాటక బడ్జెట్



**బెంగళూరు, జులై 7:** కర్ణాటకలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అయిదు హామీలు అతి కీలకమైనవి. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ప్రతి ఇంటికి ప్రతి నెలా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా, ప్రతి మహిళకూ ప్రతినెలా రూ.2వేల నగదు బదిలీ, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 10 కేజీల ఉచిత బియ్యం వంటివి ఇందులో ఉన్నాయి. ఈ పరిణామాల మధ్య సిద్ధరామయ్య ప్రభుత్వం శుక్రవారం వార్షిక బడ్జెట్‌ను ప్రతిపాదించింది. ఆర్థిక శాఖను పర్యవేక్షిస్తోన్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య బడ్జెట్ ప్రతిపాదనలను సభలో ప్రవేశ పెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన మొదటి పూర్తిస్థాయి బడ్జెట్ ప్రతిపానదలు ఇవి. బడ్జెట్ మొత్తం వ్యయం 3,27,747 కోట్ల రూపాయలుగా అంచనా వేశారు. ఇందులో రెవెన్యూ వ్యయం 2, 50,933 కోట్ల రూపాయలు. మూలధన వ్యయం 54, 374 కోట్ల రూపాయలు, రుణాల చెల్లింపు కింద 22,441 కోట్ల రూపాయలు, అత్యధికంగా విద్యారంగానికి రూ. 37,587 కోట్లను కేటాయించింది. మొత్తం బడ్జెట్‌లో విద్యా రంగానికి కేటాయించిన వాటా 11 శాతం. మహిళా-శిశు సంక్షేమానికి రెండో ప్రాధాన్యతను ఇచ్చింది. దీనికి రూ.24, 166 కోట్లను ఈ వార్షిక బడ్జెట్‌లో ప్రతిపాదించింది. మొత్తం బడ్జెట్ కేటాయింపుల్లో మహిళా శిశు సంక్షేమానికి కేటాయించిన వాటా ఏడుశాతం. ఆరోగ్యం, కుటుంబ సంక్షేమానికి నాలుగు శాతం నిధులను మంజూరు చేసింది. దీని విలువ 14,950 కోట్ల రూపాయలు. ఎన్నికల్లో ఇచ్చిన అయిదు ఉచిత పథకాలను అమలు చేయడానికి ప్రత్యేకంగా రూ.52వేల కోట్లు కేటా యించింది ప్రభుత్వం. ఈ అయిదు ఉచిత పథకాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా కోటి 30 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతాయని ప్రభుత్వం అంచనా వేసింది. వ్యవసాయ రంగానికి సమాన ప్రాధాన్యతను ఇచ్చింది. గతంలో బిజెపి ప్రభుత్వం వ్యవసాయోత్పత్తుల మార్కెటింగ్ (ఎపిఎంసి) యాక్ట్‌లో చేసిన సవరణలను ఉపసంహరిస్తున్నట్లు సిద్ధరామయ్య ప్రకటించారు. శివమొగ్గ, చిక్‌మగళూరు, హాసన్, దక్షిణ కన్నడ, కొడగు, ఉత్తర కన్నడ, ఉడుపి జిల్లాల్లో వ్యవసాయోత్పత్తులను రవాణా చేయడానికి పికప్ వ్యాన్లను కొనుగోలు చేయడానికి ఏడు లక్షల రూపాయల వరకు వడ్డీలేని రుణాన్ని అందచేస్తామన్నారు.



# భయపడేవాడు మోడీయే కాదు!

## అవినీతిపై కఠిన కార్యాచరణ తప్పదు

## చత్తీస్‌గఢ్‌లో ప్రధాని మోడీ

**రాయ్‌పూర్,జులై 7:** ఛత్తీస్‌ఘర్ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిపై రాజీపడే ప్రశ్నేలేదని ప్రధానిమోడీ అన్నారు. అవినీతిప్రభుత్వంపై చర్యలు తప్పక ఉంటాయనిహెచ్చరించారు. భయపడేవాడు మోడీయే కాదన్నారు. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా ఛత్తీస్‌ఘర్ సంక్షేమం కోసం చర్యలు తీసుకోవడంలో వెనుకంజ వేయబోనని చెప్పారు. ఈ ఏడాది చివరిలో ఈరాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఛత్తీస్‌ఘర్ రాజధాని రాయ్‌పూర్‌లో 7600 కోట్ల విలువైనఅభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకు స్థాపనలు చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భయపడేవాడు మోడీయే కాదని చెప్పారు. కాంగ్రెస్ ఎంత గట్టిగా ప్రయత్నించినప్పటికీ తాను ఛత్తీస్‌ఘర్ సంక్షేమానికి చర్యలు చేపట్టడంలో వెనుకాడే ప్రశ్నేలేదన్నారు. చత్తీస్‌ఘర్‌లో కాంగ్రెస్ పెట్టిన పెట్టుబడులకు రెట్టింపు తాము పెట్టామని చెప్పారు. పేదలకు కాంగ్రెస్ శతృవు అని ఛత్తీస్‌ఘర్ ప్రభుత్వం మారాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆ రాష్ట్రంలో ఆ గాలి వీస్తోందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని ఓ పంజా అంటే పరోక్షంగా హస్తం పేరు ప్రస్తావిస్తూ అడ్డుకుంటున్నదని దుయ్యబట్టారు. ఇది కాంగ్రెస్ పంజా అని ప్రజల హక్కులను లాక్కుంటున్నదని ఆరోపించారు. రాష్ట్రాన్ని దోచుకుని నాశనం చేయాలని ఈపంజా సంకల్పించిందని చెప్పారు. ఛత్తీస్‌ఘర్ ముఖ్యమంత్రి భూపేష్ భాగెల్ సమక్షంలోనే మోడీ ఈ ఆరోపణలుచేసారు. ఈ కొత్త ప్రాజెక్టులవల్ల ఉద్యోగావకాశాలు పెరుగుతాయని ప్రజల జీవితాలు మెరుగు పడతాయని మోడీ తెలిపారు. గిరిజన ప్రాబల్య ప్రాంతాల్లో సదుపాయాలు అభివృద్ధి ప్రస్థానం కొత్తపుంతలు తొక్కుతున్న దన్నారు. రాష్ట్రంలోని అంటాగఢ్ రాయ్‌పూర్ మధ్య నడిచే కొత్త రైలును మోడీ వర్చువల్ విధానంలో జెండా ఊపి ప్రారం భించారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకం లబ్దిదారులకు కార్డులు పంపిణీ చేసారు. మోడీ కార్యక్రమానికి వస్తూ బస్సు ప్రమాదానికి గురయి మరణించిన ముగ్గురికీ ప్రధాని తొలుత సంతాపం ప్రకటించారు. గాయపడినవారు సత్వరమే కోలుకోవాలని ఆకాక్షించారు. వారిచికిత్సకు సహకరిస్తామన్నారు. ముఖ్యమంత్రిభూపేష్ భాగెల్ అంతకు ముందు మోడీకి కొన్ని బహుమతులు అందచేసారు. ప్రపంచంలోనే గీతాప్రెస్ ఒక సంస్థ కాదని నమ్మిన సిద్ధాంతాల కోసం జీవిస్తున్న ఏకైక ముద్రణాలయమని గీతాప్రెస్‌ను ముఖ్యమంత్రి అభినందించారు. లక్నోలో జరిగిన గీతాప్రెస్ కార్యక్రమంలో పాల్గొన్న మోడీ గీతాప్రెస్ అనేది కేవలం ప్రింటింగ్‌ప్రెస్ మాత్రమే కాదని, కోట్లాది ప్రజలకు దేవాలయమని అన్నారు. ప్రెస్‌పేరులో గీత ఉందని, గీతకోసమే పనిచేస్తోందని ప్రశంసించారు. గీతాప్రెస్ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని శుక్రవారం పాల్గొన్నారు. గీతాప్రెస్ నేపాలి భాషలో అనువదించిన శివపురాణం, మహా శివపురాణం పుస్తకాలను ఈసందర్భంగా ఆవిష్కరించారు. యుపి ముఖ్యమంత్రియోగి ఆదిత్యనాథ్‌కూడా ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధానమంత్రి సారథ్యంలోని జ్యూరీ ఇటీవలే 2021 సంవత్సరానికిగాను గీతాప్రెస్‌కు గాంధీ శాంతిబహుమతిని ప్రకటించింది. ఈ బహుమతికింద కోటిరూపాయల నగదు, మెమెంటో ప్రధానం ఉంటుంది. అయితే విరాళాలు తీసుకోవడం తమ సాంప్రదాయం కాదని కోటిరూపాయల నగదుపురస్కారాన్ని తాము అంగీకరించడంలేదని గీతాప్రెస్ సున్నితంగా తిరస్కరించింది. యుపి పర్యటనలో భాగంగా ప్రధాని తన నియోజకవర్గం వారణాసిలోనూ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గోరఖ్‌పూర్ రైల్వేస్టేషన్ నుంచి లక్నో, జోధ్‌పూర్ అహ్మదాబాద్ వందేభారత్ రైళ్లను ప్రారంభించారు. 498 కోట్ల వ్యయంతో గోరఖ్‌పూర్ రైల్వేస్టేషన్ రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసారు. వివిధ ప్రాజెక్టులను జాతికి అంకితం చేసారు.

# బ్రిజ్‌భూషణ్‌కు కోర్టు సమన్లు

**న్యూఢిల్లీ,జులై 7:** బిజెపి ఎంపి భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ సింగ్‌పై మహిళా రెజ్లర్లు పెట్టిన లైంగిక వేధింపులకేసులో కీలకపరిణామం చోటుచేసుకుంది. ఈకేసులో ఆయనకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూకోర్టు సమన్లు జారీచేసింది. విచారణ నిమిత్తం జులై 18న న్యాయస్థానం ఎదుట హాజరుకావాలని కోర్టు ఆయనను ఆదేశించింది. ఈ కేసులో నిందితుడిపై విచారణ



జరిపేందుకు తగిన ఆధారాలున్నాయని న్యాయస్థానం ఈ సందర్భంగా వెల్లడించింది. బ్రిజ్ భూషణ్‌తో పాటు సస్పెన్షన్ వేటుకు గురైన రెజ్లింగ్ సమాఖ్య అసిస్టెంట్ సెక్రటరీ వినోద్ తోమర్‌కు కూడా కోర్టు సమన్లు జారీ చేసింది. బ్రిజ్‌భూషణ్‌పై లైంగిక అరోపణలుచేసిన రెజ్లర్లు ఢిల్లీలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈక్రమంలోనే ఆయనపై ఢిల్లీపోలీసులు కేసునమోదు చేసారు. ఆరుగురు మహిళా రెజ్లర్లతో మొదటి ఎఫ్ఐఆర్ మరో మైనర్ రెజ్లర్ తండ్రి ఫిర్యాదుతో రెండో ఎఫ్ఐఆర్ ఏప్రిల్ 28న దాఖలయింది. మైనర్‌తండ్రి పెట్టిన కేసుకు బాధితురాలి వయసుపై అనుమానాలు వ్యక్తం అయ్యాయి. ఈ క్రమంలోనే బ్రిజ్‌భూషణ్‌పై ఛార్జిషీట్‌దాఖలుచేసిన పోలీసులు ఆనపై నమోదయిన పోక్సో కేసును తొలగించాలని కోరుతూ కోర్టులో మరో నివేదికను సమర్పించారు. ఈ పోక్సో కేసుపై ప్రస్తుతం కేసు విచారణ జరుగుతోంది. వేధింపులపై ఢిల్లీపోలీసులు రెండు ఎఫ్ఐఆర్‌లతోపాటు పది ఫిర్యాదులను నమోదుచేసారు. మహిళా రెజ్లర్లను అనుచితంగా తాకడం, వారిఛాతీపై చేయి వేయడం నడుముభాగాన్ని చేతితో తడమడం లాంటివి చేసేవారని రెజ్లర్లు ఆరోపించారు. లైంగిక ఆరోపణల నేపథ్యంలో బ్రిజ్‌భూషణ్‌ను రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షపదవి నుంచి తప్పించి సమాఖ్య వ్యవహారాలను ఆడ్‌హాక్ కమిటీ నిర్వహిస్తోంది. దీనితో సమాఖ్యకు జులై 11న ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. అయితే దీనిపై గువాహతి హైకోర్టు స్టే విధించడంతో ఆ ఎన్నికలు మరోసారి నిలిచిపోయాయి.



# పాకిస్థాన్‌లో మళ్లీ భారీ వరదలు!

**ఇస్లామాబాద్, జులై7:** పాకిస్థాన్‌లో గతేడాది వచ్చిన వరదల నష్టాన్ని ఇంకా మరిచిపోకముందే ఈ యేడాది మరోసారి ఉపద్రవం ముంచుకొచ్చింది. తాజాగా రుతుపవనాల కారణంగా పాక్‌ను భారీ వరదలు ముంచెత్తాయి. దీనికి తోడు పలు చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. ఇప్పటి వరకు 50 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. జూన్ 25 నుంచి రుతుపవనాల కారణంగా భారీగా వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 50 మంది మృతి చెందారు. మరో 87 మందది తీవ్రంగా గాయపడ్డారు అని పాక్ జాతీయ విపత్తు నిర్వహణ విభాగం అధికారి వెల్లడించారు. ఈసారి వరదల్లో ఇప్పటి వరకు తూర్పు పంజాబ్ ప్రావిన్స్‌లో అత్యధిక మరణాలు సంభవించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. వీరిలో అత్యధిక మంది కరెంట్ షాక్, భవనాలు కూలి చనిపోయారు. వాయవ్య పాకిస్థాన్‌లోని షాంగ్ల జిల్లాలో కొండచరియలు విరిగిపడి పలువురు మృతి చెందారు. 8 మంది చిన్నారుల మృతదేహాలను వెలికితీశారు. గాలింపు చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. లాహోర్ నగరంలో రికార్డు స్థాయిలో వర్షం పడింది. ఫలితంగా రోడ్లు జలాశయాలను తలపించాయి. నగరంలో 35 శాతం ఇళ్లకు విద్యుత్తు, నీటి సరఫరా నిలిచిపోయింది. రానున్న రోజుల్లో మరింత భారీగా వర్షపాతం నమోదవుతుందని, పంజాబ్‌లోని లోతట్టు ప్రాంతాల్లో వరదలు వస్తాయని ఆ దేశ వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను భారీ సంఖ్యలో తరలిస్తున్నారు. గతేడాది వచ్చిన వరదల్లో మూడోవంతు పాకిస్తాన్ నీటిలో కొన్ని నెలలపాటు ఉండిపోయిందది. దాదాపు 1,700 మంది ఈ వరదల్లో ప్రాణాలు కోల్పోయారు. సుమారు 28 బిలియన్ డాలర్ల ఆస్తినష్టం జరిగిందని గణాంకాలు వెల్లడించాయి. నాటి విపత్తులో దెబ్బతిన్న ప్రాంతాల పునర్‌నిర్మాణంకు 2,10 యేళ్ల సమయం పడుతుందని భావిస్తున్నారు. ఆ వరదల వల్ల దేశంలో పేదరికం 5 శాతం పెరిగిందని, దాదాపు 90 లక్షల నుంచి 1.20 కోట్ల మంది దారిద్ర్యరేఖ దిగువకు చేరారని లెక్కలు చెబుతున్నాయి. 18,20 లక్షల మంది ఉపాధి కోల్పోయారని పోస్ట్ డిజాస్టర్ నీడ్స్ అసెస్‌మెంట్ నివేదిక వెల్లడించింది.

# సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకొని డిఐజి ఆత్మహత్య

**కోయంబత్తూర్, జులై 7:** సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకొని తమిళనాడుకు చెందిన పోలీస్ ఉన్నతాధికారి ఒకరు ఆత్మహత్య చేసుకున్నారు. డిఐజి ర్యాంకుకు చెందిన ఆయన శుక్రవారం తన నివాసంలోనే ప్రాణాలు తీసుకున్నారు. ప్రాథమిక వివరాల ప్రకారం, సి.విజయ్ కుమార్ కోయంబత్తూర్ సర్కిల్‌లో డిఐజి హోదాలో పనిచేస్తున్నారు. ఆ నగరానికి చెందిన రెడ్‌ఫీల్డ్స్‌లోని క్వార్టర్స్‌లో తన కుటుంబంతో కలిసి ఆయన నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం ఆరు గంటల సమయంలో తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకొని ప్రాణాలు తీసుకున్నారని సమాచారం. తీవ్ర ఒత్తిడే ఆయన మరణానికి కారణమని తెలుస్తోంది. పోస్టుమార్టం నిమిత్తం కోయంబత్తూర్ మెడికల్ కాలేజ్ హాస్పిటల్‌కు మృతదేహాన్ని తరలించారు.

గత యేడాది చివరి నుంచి విజయ్ కుమార్ డిఐజి హోదాలో పనిచేస్తున్నారు. ఆయన 2009 బ్యాచ్‌కు చెందిన ఐపిఎస్ అధికారి. ఆయన కాంచీపురం, కడలూరు, నాగపట్టణం, తిరువూరు జిల్లాల్లో ఎస్పీగా పనిచేశారు.

# ఇకపై గస్తీకోసం పోలీస్ డ్రోన్లు

## దేశంలోనే తొలిసారిగా చెన్నైలో ప్రారంభం



**చెన్నై, జులై7:** పోలీసుల అస్త్రాల్లోకి తాజాగా అధునాతన డ్రోన్లు చేరాయి. నగరంలోని అడయార్‌లోని బెసెంట్‌నగర్ అవెన్యూలో డ్రోన్ పోలీస్ యూనిట్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఇందుకు రూ.3.6 కోట్లు ఖర్చు పెట్టారు. ఈ తరహా ప్రయోగం దేశ పోలీసింగ్‌లోనే తొలిసారి. ఈ కేంద్రంలో తొమ్మిది అధునాతన డ్రోన్లున్నాయి. ఇవన్నీ 24 గంటలూ సేవలు అందించనున్నాయి. వాటిని ఎగరవేయడానికి, చాకచక్యంగా వినియోగించడానికి అక్కడి పోలీసులకు శిక్షణ ఇచ్చారు. డ్రోన్లు అందించే సమాచారాన్ని విశ్లేషించేందుకు ఈ కేంద్రంలో కంపూటర్లు, ఇతర కంట్రోల్ వ్యవస్థ సిద్ధం చేశారు. తీవ్రత ఎక్కువ ఉన్న ఘటనలు, భారీ ర్యాలీలు, ఆందోళనలు, ఇతర ప్రత్యేక సందర్భాల్లో సేవలందించేందుకు వీలుగా ఈ యూనిట్ పనిచేస్తోంది. అన్ని సందర్భాలకు వినియోగించేవి 6 డ్రోన్లతో పాటు హెవీ లిఫ్ట్ మల్టీ రోటర్ డ్రోన్ ఒకటి, సర్వేలు నిర్వహించే లాంగ్‌రేంజ్ సర్వే వింగ్ ప్లేన్ అందుబాటులోకి వచ్చాయి. అన్ని డ్రోన్లకు కృత్రిమ మేధ సాంకేతికత జోడించారు. దీంతో డాటాను ఆటోమేటిక్‌గా పోలీసులకు పంపించే ఏర్పాట్లు ఉంటటాయి. ప్రత్యే ఉత్సవాలు, ర్యాలీలు, ఇతర ఆందోళనలు జరిగినప్పుడు అక్కడికొచ్చిన జనాలు ఎంత మందది ఉన్నారు అంచనా వేయడానికి ఈ సాంకేతికతను వాడనున్నారు. నింగిలోకి ఎగురతూనే అనుమానితుల వాహనాల నంబర్ ప్లేట్లను గుర్తించి, ఆ వివరాలను కంట్రోల్ రూమ్‌కు పంపేలా ఆటోమేటిక్ నంబర్‌ప్లేట్ రికగ్నైషన్ కెమెరాల్ని అమర్చారు.

చోరీకి గురైన వాహనాల్ని కూడా ఇవి పట్టేస్తాయి. కంట్రోల్‌రూమ్ నుంచి నిందితుల ఫొటోలల్ని సైతం ఈ డ్రోన్లకు అనుసంధానిస్తున్నారు. ఫేస్ డిటెక్షన్ సాంకేతికతతో వారిని పట్టుకునేందుకు వీలుంటుంది. నేరస్థుల్ని వెంటాడి పట్టుకోవడంలో వీటటిసిని వినియోగించేలా మరిన్ని ప్రయోగాలు చేస్తున్నారు. హెవీ లిఫ్ట్ డ్రోన్‌తో విపత్తుల సమయంలో బాధితుల్ని రక్షించేందుకు వీలుగా అమరికలున్నాయి. వీటటికున్న అధునాతన కెమెరాలతో బాధితుల్ని గుర్తించి అక్కడిని డ్రోన్ వెళ్లి, వారిని రక్షించేలా వీటిలో సామర్థ్యాన్ని పెంచారు. సముద్రంలో మునుగుతున్న వారి కోసం ప్రత్యేక జాకెట్లను కూడా వీటితోనే చేరవేయనున్నారు. రాత్రతి సమయాల్లో సైతం ఇవవి సేవలందించేలా ఏర్పాట్లున్నాయి.



# పెద్దవయసు సాకుగా చూపి సానుభూతి

## పవార్ మద్దతుదారులకు ఫడ్నవిస్ కౌంటర్

**ముంబయి, జులై 7:** ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్ వయోభారాన్ని చూపించి ఆయన మద్దతుదారులు సానుభూతి పొందాలనిచూస్తున్నారని మహారాష్ట్ర డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ పేర్కొన్నారు. బహుశా ఆయన వందేళ్లవరకూ జీవించే అవకాశంఉంది. ఆయన కోరుకున్నంతకాలం రాజకీయాల్లో కొనసాగవచ్చని, అయితే కొందరు ఆయన మద్దతుదారులు మాత్రం ఆయనకున్న పెద్దవయసును సాకుగా చూపించి సానుభూతి పొందాలని విఫలయత్నంచేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండేతో కలిసి ఆయన మీడియాతోమాట్లాడుతూ ఎన్సీపీచీలికలపై తొలిసారి సమగ్రంగా మాట్లాడారు. మహారాష్ట్ర ఎన్సీపీలో చీలికలు రావడం, దీనితో ఆయన అన్న కొడుకు అజిత్‌పవార్ బాబాయ్‌పై తిరుగుబాటుచేసి 29 మంది ఎమ్మెల్యేనయలతోకలిసి వెళ్లి ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వంలో చేరడం, ఆయనడిప్యూటి సిఎంగాను, తొమ్మిది కేబినెట్‌పదవులు కూడా దక్కించుకోగలిగారు. అలాగే ప్రఫుల్‌పటేల్‌కు కేంద్ర మంత్రి పదవిని కూడా బిజెపి హైకమాండ్ ఆశలుచూపించింది. 83 ఏళ్ల వయసులో ఇక మీరు విశ్రాంతి తీసుకోండి నాకు ముఖ్యమంత్రి కావాలన్న లక్ష్యం ఉంది. ఇంకా మీకు రాజకీయాలెందుకు? అంటూ అజిత్‌పవార్ బాబాయ్‌పై చేసిన విమర్శలకు శరద్‌పవార్‌కుమార్తె ఘాటుగానే స్పందించింది.

# దెయ్యం చెప్పిందని భార్యను హత్యచేసి

## మెదడు తినేసిన శాడిస్టు భర్త

**మెక్సికోసిటీ, జులై 7:** దెయ్యం చెప్పిందని మూఢనమ్మకంతో తనభార్యను ముక్కలుగా హత్యచేయడంతో పాటు ఆమె మెదడును బయటికి తీసి తినేసిన కిరాతక భర్త ఉదంతాన్ని మెక్సికో పోలీసులు గుర్తించి అరెస్టుచేసారు. ఇదంతా ఒక మాజీ ప్రేయసి ప్రియుడిమధ్య జరిగిన వివాదానికి కారణంగాజరిగినట్లు పోలీసులు గుర్తించారు. భార్య శరీరాన్ని ముక్కలుచేయడంతోపాటు ఆమె మెదడును తొలగించి ఆర్తిగా భోజనంచేసినట్లు తినేశాడు. నిందితుడు డ్రగ్స్, మధ్యపానానికి అలవాటు పడటంతో ఈ ఘాతుకానికి తెగబడినట్లుచెపుతున్నారు. ముక్కలుగాచేసి బాధితురాలి మృతదేహం భాగాలుపడేసిన ప్రాంతాలను గుర్తించిన పోలీసులు వాటిని వెలికితీసి నిందితుడిని ప్రశ్నిస్తే దెయ్యం చెప్పిందని భార్యను హత్యచేసి మెదడును తినేసానని స్వయంగా ఒప్పుకోవడం నిందితుడి మానసిక స్థితికి పరాకాష్ట అని చెప్పాలి. మెక్సికో నగరంలోని ప్యూబ్లా నగరంలో నివసించే 32 ఏళ్ల అల్వారోను నిందితుడిగా తేల్చినపోలీసులు విచారణలో నిందితుడు నేరం అంగీకరించినట్లు తెలిపాడు. 38 ఏళ్ల మరియా మైంట్ సెరాట్ అని మాస్ మోంటియెల్‌కు పెళ్లియి ఏడాదికూడా కాలేదని కుటుంబసభ్యులు వెల్లడించారు. అయితే మారియాకు అప్పటికే పెళ్లయి ఐదుగురు పిల్లలు న్నట్లు తెలిపారు. 23 ఏళ్లనుంచి 12ఏళ్లమధ్యవయసు పిల్లలున్నట్లు వెల్లడించారు. అల్వారో మళ్లీ వివాహంచేసున్నట్లు తెలిపారు. హత్యచేసిన సమయంలో అల్వారో డ్రగ్స్ తీసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. శాంటా ముర్టే అనే దెయ్యం ఆదేశాలమేరకు తనభార్య మరియాను హత్య చేసానన్నాడు. హత్యతర్వాత ఆమె శరీరాన్ని ముక్లఉచేసి అనంతరం మరియా మెదడును తీసి తిన్నట్లు చెప్పాడు. ఆతర్వాత శరీరభాగాలను సంచుల్లోనింపి తన ఇంటి వెనుక ఉన్న అటవీప్రాంతంలోని లోయలో పడేసినట్లు పోలీసులకు వివరించాడు. అయితే భార్యనుచంపిన విషయాన్ని ఆమె కుమార్తెల్లో ఒకరికిఫోన్‌చేసి చెప్పానని మరియా తల్లి మరియా లీసియా మోనిటెల్ సెగ్రాన్ వెల్లడించారు. మరియాను చంపి ప్లాస్టిక్‌సంచుల్లోనింపి ఉంచానని, వచ్చి తీసుకెళ్లాలని తనకు చెప్పాడని ఆమె పోలీసులకు తెలిపింది. కిరాతకంగా సుత్తి కొడవలిలోహత్యచేసాడని మరియా తల్లి ఆరోపించారు. మరియా సంతానంలో ఇద్దరుచిన్నపిల్లలు మాత్రమే తమతో ఉంటారని, మిగిలినవారు వేరుగా ఉంటారన్నాడు. కుమార్తెలు స్నానంచేస్తుండగా చాటుగా చూసేవాడని, అసభ్యంగా ప్రవర్తించేవాడని తెలిపారు. తన కుమార్తెకు ఇవన్నీ తెలిసి అల్వారోను దూరంపెట్టిందన్నారు. అల్వారో ఒక బిల్డర్ అని ఆతడు మద్యం డ్రగ్స్‌కు బానిసయి ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తెలిపారు. అల్వారో దెయ్యానికి సంబంధించిన పోస్టులు సోషల్ మీడియాల్లో పెట్టేవాడని పోలీసులు గుర్తించారు.

# అనంత పద్మనాభుడి కంటే పూరీ జగన్నాథుడి వద్ద అపార సంపద


## 45 యేళ్లుగా వీడని మిస్టరీ



**భువనేశ్వర్, జులై7:** ఒడిశాలోని పూరీ జగన్నాథ ఆలయంలోని రత్నభాండార్ గత 45 ఏళ్లుగా చర్చ నడుస్తోన్న విషయం తెలిసిందే. గతంలో రాజులు, భక్తులు స్వామివారికి సమర్పించిన అనేక బంగారు, వజ్ర వైఢూర్యాలు, రత్నాభరణాలు ఉన్నాయని వీటి విలువ వెలకట్టలేనిదని అంచనా. చివరిసారిగా ఆలయంలోని రత్నభాండార్ 1978లో తెరిచారు. అప్పటి నుంచి ఇది మిస్టరీగానే కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో రత్నభాండార్ తెరిచి , ఆస్తులను లెక్కించాలని కోరుతూ జూన్ 30 ఒడిశా హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైందది. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు అఫిడవిట్ దాఖలు చేయాలని జగన్నాథ ఆలయ యంత్రాంగానికి జులై 5న నోటీసులు జారీ చేసింది. దీనిపై జగన్నాథ్ ఆలయ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ రంజన్ కుమార్‌దాస్ మాట్లాడుతూ హైకోర్టు నోటీసుపై స్పందన తెలియజేస్తామని అన్నారు. ఇదిలా ఉండగా జగన్నాథ ఆలయ చట్టం 1955 ప్రకారం రత్నభాండార్‌ను ప్రతి మూడేళ్లకు ఒకసారి తెరిచి సంపద లెక్కించాలి. కానీ అలా జరగడంలేదు. 1926,1978లో ఒకసారి ఖజానాను తెరిచి స్వామివారి సంపదను పరిశీలించారు. అప్పటి నుంచి గత 45 ఏళ్లుగా రత్నభాండార్ తలుపులు తెరుచుకోలేదు. కానీ అయిదేళ్ల కిందట 2018లో ఒడిశా ప్రభుత్వం రత్న భాండార్‌ను తెరవడానికి ప్రయత్నించిందది. కాననీ రత్న భాండార్ తాళాలు మాయం కావడంతో అవి ఫలించలేదు. ఈ అంశంపై మే నెలలోనే సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలన్నీ బయట పెట్టాలని డూప్లికేట్ తాళాలతో గదిని తెరవాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. కాగా, జగన్నాథ ఆలయ రత్నభాండార్‌లోని 7 గదుల్లో స్వామికి సంబంధించిన విలువైన ఆభరణాలు, వజ్రవైఢూర్యాలు ఎన్నో ఉన్నాయి. శతాబ్దాలుగా అనేక మంది రాజులు, భక్తులు స్వామివారికి భక్తితో సమర్పించిన కానుకలను ఒక్కసారి లెక్కించి, తిరిగి భద్రపరచాలని 1984లో అప్పటి దేవాలయ అధికారులు భావించారు. ఇందులో భాగంగా మొదటి మూడు గదులను తెరచి సంపదను లెక్కించి, తర్వాత నాలుగో గది దగ్గరకు వచ్చేసరికా అక్కడ నుంచి సర్పాలు బుసలుకొడుతున్న శబ్దాలు వినిపించాయి. దీంతో మిగతా గదులను తెరవకుండా లెక్కింపు అసంపూర్ణంగా నిలిచిపోయింది. అయితే రత్నభండార్‌ను తెరవడంపై కొందరు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ గదులను తెరిస్తే అరిష్టమంటూ వాదిస్తున్నారు. నాగబంధం ఉందనే కారణంతోనే 2011లో అనంతపద్మనాబుడి ఆలయం ఆరో గదిని తెరవలేదు. పద్మనాభస్వామి ఆలయం మాదిరిగా అపార సంపదలు ఇక్కడ కూడా వెలుగుచూసినా ఆశ్చర్యపడనక్కర్లేదని కొందరు అంటున్నారు.

# కేరళలో అరుదైన బ్రెయిన్ ఇన్ఫెక్షన్ భయం

## సోకితే ప్రాణాంతకమే!



**తిరువనంతపురం, జులై7:** కేరళలో అరుదైన బ్రెయిన్ ఇన్ఫెక్షన్ భయాందోళనకు గురిచేస్తోంది. ఈ వ్యాధి కారణంగా రాష్ట్రంలో ఓ 15 ఏళ్ల బాలుడు మృతిచెందాడు. దీంతో అప్రమత్తమైన ఆరోగ్య యంత్రాంగం కలుషిత నీటిలో స్నానాలు చేయద్దంటూ ప్రజలను హెచ్చరించింది. అలప్పుళ జిల్లా పనవల్లికి చెందిన 15 ఏళ్ల బాలుడు ప్రైమరి అమీబిక్ మెనింజోఎన్‌సెఫలిటిస్ అనే అరుదైన వ్యాధితో ఇటీవల మృతి చెందాడు. ఈ వ్యాధి కారణంగా గతంలో కేరళలో అయిదు మరణాలు చోటుచేసుకున్నాయి. రాష్ట్రఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ వెల్లడించారు. 2016లో అలప్పుళలో ఒకరు ఈ వ్యాధితో మృతిచెందగా 2019లో మలప్పురంలో ఒకటి. 2020లో కోజికోడ్, మలప్పురంలో రెండు, 2022లో త్రిశూల్‌లో ఒక మరణం నమోదైనట్లు తెలిపారు. ఇప్పటివరకు ఈ వ్యాధి సోకినవారంతా ప్రాణాలు కోల్పోయారని, మరణాల రేటు 100 శాతంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. కలుషిత నీటిలో స్వేచ్ఛగా సంచరించే అమీబా కారణంగా ఈ వ్యాధి సోకుతుంది. మెదడుకు ఇన్ఫెక్షన్ సోకుతుంది. అమెరికాకు చెందిన సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ తెలిపిన వివరాల ప్రకారం ఈ జివి ముక్కు ద్వారా లోనికి ప్రవేశించి మెదడు వద్దకు చేరుకుంటుంది. దానిని ఆహారంగా భావించి అక్కడి కీలక ప్రాంతాలపై దాడి చేస్తుంది. తద్వారా నాడీ వ్యవస్థ దెబ్బతింటుంది. దాంతో పిఎఎమ్ సమస్య తలెత్తుతుంది. తీవ్రమైన భరించలేని తలనొప్పి ఈ ఇన్ఫెక్షన్ మొదటి లక్షణం. అనంతరం మానసిక సంతులత దెబ్బతినడం, భ్రాంతికి గురవడం తదితర అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి. గతంలో దక్షిణాఫ్రికాలోనూ ఈ ఇన్ఫెక్షన్ వెలుగుచూసింది. అయితే ఇది అంటువ్యాధి కాదని వైద్యులు చెప్పడం కాస్త ఊరట కలిగించే విషయం. దీనికి ప్రభావంతమైన ఔషధం అందుబాటులో లేదు. ఇప్పటికే ఉన్న కొన్ని రకాల ఔషధాల సమ్మేళనాలతో వైద్యం చేస్తారని సిడిసి వివరించింది. ఈ నేపథ్యంలో వ్యాధి తీవ్రత దృష్ట్యా రాష్ట్ర వైద్యారోగ్యశాఖ అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. కలుషిత నీటిలో స్నానాలు చేయవద్దని హెచ్చరించారు.

# పోర్న్‌సైట్‌లపై త్రిపుర అసెంబ్లీలో రగడ

**అగర్తల,జులై 7:** మానవ హారాలు తోపులాటలు, బల్లలమీదకు ఎక్కడం వంటిచేఉష్టలు నినాదాలతో శుక్రవారం త్రిపుర అసెంబ్లీ దద్దరిల్లింది. విపక్షనేతలు వ్యవహరించిన తీరుతో రసాభాసగా మారిపోయింది. సభా కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. దాంతో స్పీకర్ ఒకరోజుపాటు ఐదుగురుసభ్యులను సస్పెండ్‌చేసారు. గతంలో సభలో బిజెపి ఎమ్మెల్యే ఒకరు అశ్లీల దృశ్యాలుచూస్తూ పట్టుబడిన ఘటనే తాజాపరిస్థితిక ఆమూలం అయింది. ఈ ఏడాదిమార్చిలో బిజెపి ఎమ్మెల్యే జాదవ్‌లాల్‌నాథ్ అసెంబ్లీలో అశ్లీల దృశ్యాలుచూస్తూ అడ్డంగా దొరికిపోయారు. రాష్ట్ర బడ్జెట్‌గురించి చర్చిస్తుంటే ఆయన మాత్రం అభనయంతర విడియోలు వీక్షించారు. ఆయన వెనక కూర్చున్న వ్యక్తి ఒకరు ఈ తీరును చిత్రీకరించారు. దాంతో ఆయన వ్యవహారం వైరల్ అవడమే కాకుండా తీవ్ర విమర్శలకు దారితీసింది. తాజాగా బడ్జెట్ సెషన్ ప్రారంభం కాగానే కాంగ్రెస్, త్రిపామోథాపార్టీకి చెందిన ఎమ్మెల్యేలు జాదవ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేసారు. మరికొంతమంది సభను గంగాజలం చల్లి శుద్ధిచేసేప్రయత్నంచేసారు. అలాగే ఆ విడియోలపై చర్చించాలంటూ ప్రతిపక్షనేత అనిమేష్ దేబ్‌వర్మ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టగా స్పీకర్ దానిని తిరస్కరించారు. ఇవన్నీ కలిసి సభలో తీవ్ర నిరసనలకు కారణం అయ్యాయి. దాంతో విపక్ష ఎమ్మెల్యేలు వెల్‌లోకి దూసుకురావడం మానవ హారాలుగా ఏర్పడటం బల్లలపైల నడవడం వంటి చర్యలకు పాల్పడ్డారు. ఈ క్రమంలోనే స్పీకర్ ఐదుగురు ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ వేటు వేసారు. ఈ చర్యను నిరసిస్తూ జాదవ్‌పై చర్యలు తీసుకోవాలంటూ ప్రతిపక్ష పార్టీ సభ్యులంతా సభననుంచి వాకౌట్‌చేసారు. కొద్దిగంటల తర్వాత ఐదుగురుసభ్యులపై తీసుకున్న క్రమశిక్షణా చర్యలను స్పీకర్ ఎత్తివేసారు. ఇదిలా ఉంటే తనపై వచ్చిన ఆరోపణలకు జాదవ్ గతంలో వివరణ ఇచ్చారు. సభలో ఉండగా మొదట తనకు ఫోన్‌కాల్ వచ్చిందని ఆ తర్వాత దానంతట అదే పోర్న్‌సైట్ ఓపెన్ అయిందన్నారు. ఆ దృశ్యాలను గుర్తించిన వెంటనే ఆ సైట్‌నుమూసివేసానని యాదవ్ చెప్పుకొచ్చారు.




# పరువునష్టం కేసులో రాహుల్‌కు చుక్కెదురు

## స్టే పిటిషన్‌ను కొట్టివేసిన గుజరాత్ హైకోర్టు



**గాంధీనగర్, జులై 7:** మోడీ ఇంటిపేరుపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన పరువునష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఎదురుదెబ్బ తగిలింది. తనకు విధించిన రెండేళ్ల శిక్షను నిలిపివేయాలంటూ వేసిన స్టే పిటిషన్‌ను గుజరాత్ హైకోర్టు కొట్టేసింది. ఈ కేసులో సెషన్స్ కోర్టు ఇచ్చిన తీర్పును ఉన్నత న్యాయస్థాయం సమర్థించింది. రాహుల్ ఇప్పటికే దేశవ్యాప్తంగా 10 కేసులను ఎదుర్కొంటున్నారు. ఇక ఈ కేసులో ఆయనకు కిందికోర్టు శిక్ష విధించడం సరైనదే. న్యాయపరమైనదే. ఈ శిక్షను నిలిపివేసేందుకు ఎలాంటి కారణాలు కనిపించట్లేదు. అందుకే పిటిషనర్ అభ్యర్థనను కొట్టివేస్తున్నాం అని జస్టిస్ హేమంత్ ప్రచక్ తీర్పు వెలువరించారు. జైలు శిక్షపై స్టే ఇవ్వకపోవడంతో రాహుల్‌పై అనర్హత వేటు కొనసాగుతుంది. వచ్చే యేడాది లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గుజరాత్ హైకోర్టు తీర్పు కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బే. అయితే ఈకేసులో రాహుల్ ఇప్పుడే జైలుకు వెళ్లే అవకాశం లేన్నట్లు తెలుస్తోంది. శిక్ష అమలును హోల్డ్ చేస్తూ గతంలో న్యాయస్థానం ఆయనకు కాస్త ఊరటనిచ్చింది. కాగా గుజరాత్ హైకోర్టు తీర్పుపై రాహుల్ గాంధీ సుప్రీంకోర్టుకు వెళ్లనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. దొంగలందరికీ మోడీ అనే ఇంటిపేరే ఎందుకు ఉంటుందో? అంటూ 2019 లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా కర్ణాటకలోని కోలార్‌లో రాహుల్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన విషయం విదితమే.

# జాబిల్లిపై పరిశోధనలే చంద్రయాన్-3 లక్ష్యం






14న ప్రయోగించే చంద్రయాన్-3 ఉపగ్రహం, షార్ సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి చంద్రయాన్-3తో పాటు నింగికి ఎగరనున్న ఎల్‌వీఎం3-ఎం4 రాకెట్

## ప్రపంచ శాస్త్రవేత్తల దృష్టి శ్రీహరికోటపైనే, ముహూర్తం ప్రకటించడంతో హుషార్‌గా పనులు, ప్రయోగం చూసేందుకు వీక్షకులకు అనుమతి

**శ్రీహరికోట (తడ),జులై 7 ప్రభాతవార్త:** అంతరిక్ష రంగంలో భారత్ మరోసారి జేజేలందుకోవడానికి చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని ప్రయోగిస్తోంది. ఇస్రో శాస్త్రవేత్తలు పట్టువదలని విక్రమార్కుల్లా రెండు పరాజయాల అనంతరం మూడోసారి చంద్రయాన్-3ని జాబిల్లిపై పరిశోధనలకు పంపిస్తోంది. ఇందుకు సంబంధించి తిరుపతి జిల్లా శ్రీహరికోటలో చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల 14న మధ్యాహ్నం సరిగ్గా 2.35 గంటలకు షార్‌లోని సెకండ్ లాంచ్ ప్యాడ్‌నుంచి భారత భారీ రాకెట్ ఎల్‌వీఎం3-ఎం4 చంద్రయాన్ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి మోసుకెళ్లనుంది. భూమికి దగ్గర దూరం 170 కిలోమీటర్లు, ఎక్కువ దూరం 36వేల 500 కిలోమీటర్ల ఎలిప్టిక్ పార్కింగ్ కక్ష్యలో ఈ ఉపగ్రహాన్ని ఉంచుతుంది. ఉపగ్రహంలోని కీలకపరికరాలు ల్యాండర్, రోవర్‌ను ప్రొపల్షన్ మాడ్యూల్‌లో 100 కిలోమీటర్ల వృత్తాకార ధ్రువ చంద్ర కక్ష్యలోకి తీసుకొచ్చి వేరు చేయాల్సి ఉంది. ల్యాండర్ చంద్రుని దక్షిణ ధ్రువ ప్రాంతంలో 69.37 సౌత్ పోల్ 32.35, ఈస్ట్ పోల్ సమీపంలో చంద్రుని ఉపరితలంపై రోవర్‌తో ఎలాంటి కుదుపులు లేకుండా దిగాల్సి ఉంది. చంద్రునిపై సాఫ్ట్ ల్యాండింగ్ జరిగితేనే మన పరికరాలు పనిచేస్తాయి. గతంలో కేవలం సాఫ్ట్ ల్యాండింగ్ జరగకపోవడం వల్ల ఇస్రోకి కొన్ని కోట్ల రూపాయల నష్టం శాస్త్రవేత్తలకు కొన్ని వేల పనిగంటలు నిరుపయోగమయ్యాయి. ఈ సారి చంద్రయాన్-3 చంద్రుని కక్ష్యలో సాఫ్ట్ ల్యాండింగ్ జరిగే సమయాన టచ్ డౌన్ వేగం కేవలం సెకనుకు రెండు మీటర్లుగా ఉండాల్సి ఉంది. ఇది నిలువుగా దిగేటప్పుడు వేగం మాత్రమే, క్షితిజ సమాంతరంగా దిగేటప్పుడు సెకనుకు కేవలం 0.5 మీటర్ల వేగం మాత్రమే ఉండి అతి మెల్లగా సాఫ్ట్ ల్యాండింగ్ కావాల్సి ఉంది. అప్పుడు మాత్రమే ఈ ప్రయోగం విజయ వంతమైనట్లు లెక్క. రోవర్ ఆప్రాంతంలో సంచరించే సమయాన చంద్రుని ఉపరితలంపై రసాయన విశ్లేషణ నిర్వహిస్తుంది. భూమితో కమ్యూకేషన్లు ప్రారంభించడానికి ప్రొపల్షన్ మాడ్యూల్ కమ్యూనికేషన్ రిలే కొరకు చంద్ర కక్ష్యలోనే ఉంటుంది.

**చంద్రయాన్-3లో సాంకేతిక ఉపకరణాలు:** ఈ సారి చంద్రయాన్-3లో ఆర్బిటర్ లేకుండా కేవలం ల్యాండర్, రోవర్‌లు మాత్రమే వినియోగిస్తున్నారు. చంద్రయాన్-2లో ఈ ల్యాండర్‌కు విక్రమ్ ల్యాండర్ అని, రోవర్‌కు ప్రజ్ఞాన్ రోవర్ అని పేరు పెట్టారు. అయితే విక్రమ్ ల్యాండర్ సాఫ్ట్ ల్యాండింగ్ కాకపోవడంతో ఆ ప్రయోగం విజయవంతం కాలేదు. రోవర్ కూడా పనిచేయలేకపోయింది. అయితే చంద్రయాన్-2లోని ఆర్బిటర్ మాత్రం చంద్రుని చుట్టూ తిరిగి కొన్ని కీలక పరిశోధనలను అంతరిక్ష శాస్త్రజ్ఞులకు అందజేసింది. ఈ సారి ల్యాండర్‌లో అమర్చే ఉపకరణాలలో చంద్రఉపరితల థర్మోఫిజికల్ ప్రయోగం చేపడుతున్నారు. ల్యాండింగ్ సైట్ చుట్టూ భూకంపాన్ని కొలవడానికి చంద్ర భూకంప చర్య కోసం పరికరం మరియు ప్లాస్మా సాంద్రత దాని వైవిధ్యాలను అంచనా వేయడానికి లాంగ్ ముయర్ ప్రోబ్, చంద్ర లేజర్ శ్రేణి అధ్యయనాల కోసం అమెరికా స్పేస్ ఏజన్సీ నాసా అమర్చిన పాసివ్ లేజర్ రెట్రో రిఫ్లెక్టర్ అరె అనే ఉపకరణాన్ని కూడా చంద్రయాన్-3లో అమర్చి ఉన్నారు. ఇక రోవర్‌లో ల్యాండింగ్ సైట్ సమీపంలోని మూలక కూర్పును పొందడం కోసం ఆల్ఫా పార్టికల్ ఎక్స్‌రే స్పెక్ట్రోమీటర్ మరియు లేజర్ ప్రేరిత బ్రేక్‌డౌన్ స్పెక్ట్రో స్కోపిని అమర్చి ఉన్నారు. ఒక విధంగా ఈ పరికరాలు గతంలో అమెరికా చైనా రష్యాలు చంద్రునిపై పరిశోధనల కోసం ప్రయోగించిన వాటి కన్నా భిన్నమైనవి. చంద్రునిమీద సరికొత్త ప్రాంతంలో గతంలో చేయని పరిశోధనలను కూడా ఈ పరికరాలు చేయనున్నాయి. అందుకనే చందమామ రమ్మంటే ఊరికే పోకుండా ఈ పరికరాలన్నీ సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో రూపుదిద్దుకొని చంద్రుని అంచుచూసేందుకు వెళుతున్నాయి. ఈ ప్రయోగం విజయవంతంకావాలని దేశంతోపాటు ప్రపంచ అంతరిక్ష శాస్త్రవేత్తలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇదిలావుంటే శుక్రవారం శ్రీహరికోటలో చంద్రయాన్-3 ప్రయోగానికి సంబంధించి వెహికల్ ఎలక్ట్రికల్ టెస్టులన్నీ కంప్లీట్ చేశారు. వీక్షకుల గ్యాలరీనుంచి అనుమతినిస్తూ షార్ అధికారులు వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

# సీమలో ప్రయోగాత్మక స్టాపింగులు కొనసాగింపు

**గుంతకల్లు రైల్వే, జులై 7 ప్రభాతవార్త:** రాయలసీమ ప్రాంతం నుంచి వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే పలు రోజువారి ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ప్రజల సౌకర్యార్థం కల్పించిన హాల్టింగ్/స్టాపింగ్‌లను ఈ నెల 10 నుంచి కొనసాగిస్తు దక్షిణ మధ్య రైల్వే ప్రయోగాత్మక స్టాపింగులకు సంబంధించిన ఆదేశాలు జారీ చేసింది. గుంతకల్లు రైల్వేడివిజన్ మీదుగా తిరుపతి-కొల్హాపూర్-తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 17415/16 హరిప్రియ ఎక్స్‌ప్రెస్‌కు నందలూరు, ఓబుళవారి పల్లి రైల్వే స్టేషన్లలోను, విశాఖపట్నం-కడప-విశాఖపట్నంల మధ్య తిరిగే నెంబర్ 17488/87 తిరుమల ఎక్స్‌ప్రెస్‌కు నందలూరులోను, తిరుపతి-నిజామాబాద్-తిరుపతిల మధ్య తిరిగేనెంబర్ 12793/34 రాయలసీమ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ఓబుళవారిపల్లి రైల్వే స్టేషన్లలో ప్రయోగాత్మక హాల్టింగ్/స్టాపింగ్‌లను కొనసాగిస్తున్నట్లు పేర్కొంది.



# 10వతేదీ నుండి 12వరకు త్రైమాసిక మెట్లోత్సవం

## మూడురోజులు సామూహిక భజనలు

**తిరుమల,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 10వతేదీ సోమవారం నుండి 12వతేదీ బుధవారం వరకు మూడురోజులు త్రైమాసిక మెట్లోత్సవం జరుగుతుంది. తిరుపతిలోని రైల్వేస్టేషన్ వెనుక ఉన్న గోవిందరాజస్వామి సత్రాల్లో త్రైమాసిక మెట్లోత్సవం జరగనుంది. మూడురోజులపాటు ఉదయం సుప్రభాతం, సామూహిక భజన కార్యక్రమాలు చేపడతారు. సాయంత్రం సంగీత విభావరి, ప్రవచన కార్యక్రమాలు ఉంటాయి. జులై 10వతేదీ సాయంత్రం 4గంటలకు గోవిందరాజస్వామి ఆలయం నుండి మూడోసత్రం ప్రాంగణం వరకు శోభాయాత్ర నిర్వహిస్తారు. జులై 12వతేదీ ఉదయం 4గంటలకు అలిపిరి పాదాలమండపం వద్ద మెట్లపూజ నిర్వహిస్తారు. అనంతరం వేలసంఖ్యలో వచ్చే భజన మండళ్ళ సభ్యులతో సాంప్రదాయ భజనలు చేస్తూ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటారు. గతంలో ఎందరో మహనీయులు భక్తిప్రపత్తులతో వేంకటాద్రిపర్వతాన్ని కాలినడకన అధిరోహించి స్వామివారి అనుగ్రహం పొందారు. అలాంటివారి అడుగుజాడల్లో నడిచి ఆ దేవదేవుని కృపకు పాత్రులు కావాలనితలంపుతో దాససాహిత్య ప్రాజెక్టు మెట్లోత్సవం కార్యక్రమం నిర్వహిస్తోంది.



# ప్యాకేజీ ఇవ్వడంతోనే వారాహి తొలివిడత యాత్ర పూర్తి!

## మరో ప్యాకేజీ ఇస్తే మలివిడత యాత్ర చేస్తాడు

## జనసేనాని పవన్‌పై వెల్లంపల్లి విమర్శలు

**తిరుమల,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ప్యాకేజీ స్టార్ అని, ప్యాకేజీ అందడం వల్లే వారాహి తోలివిడత యాత్ర పూర్తిచేశాడని మాజీ మంత్రి, వైసిపి ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసులు విమర్శించారు. మరో ప్యాకేజీ ఇస్తే రెండవ విడత యాత్రను ప్రారంభిస్తారని ఎద్దేవాచేశారు. ప్యాకేజీ స్టార్‌గురించి మాట్లాడటం అనవసరమని అన్నారు. ఎవరెన్ని యాత్రలు చేసినా జగన్ మరోసారి సిఎం కావడాన్ని ఆవలేరని అన్నారు. వైసిపి రెండవసారి ఘనవిజయం సాధిస్తుందని వెల్లంపల్లి ధీమా వ్యక్తం చేశారు. రెండవ ప్యాకేజీ ఎప్పుడు అందితే అప్పుడు మరో విడత యాత్ర పవన్ చేస్తాడని అన్నారు. శుక్రవారం ఉదయం తిరుమలకు వచ్చిన వెల్లంపల్లి శ్రీనివాస్ ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. అనంతరం టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# సమాజంలో మంచిని పెంపొందించేలా ఎస్వీబిసి ఉద్యోగులు పనిచేయాలి

## విశ్వవ్యాప్త గుర్తింపుపట్ల టిటిడి హర్షం



**తిరుమల,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** భక్తితో బాటు సమాజంలో మంచిని పెంపొందించడానికి జరుగుతున్న కృషిని భవిష్యత్తులో మరింతగా ముందుకు తీసుకుపోవడానికి ఎస్వీబిసి ఉద్యోగులు పనిచేయాలని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. ఉద్యోగుల సమిష్టి కృషితో ఛానల్ ఈ స్థాయికి చేరుకుందని చెప్పారు. ఛానల్ ప్రారంభమై 15సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా శుక్రవారం జరిగిన కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ నాలుగేళ్ళ తమ ధర్మకర్తలమండలి హయాంలో ఎస్వీబిసికి ప్రపంచవ్యాప్త గుర్తింపు లభించిందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఎస్వీబిసి ద్వారా మరింత విస్తృతంగా చక్కటి ధర్మప్రచార కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళతామని చెప్పారు. కరోనా సమయంలో ప్రజలు ఇళ్ళనుండి బయటకు రావడానికి కూడా భయపడిన సమయంలో ఇఒ ధర్మారెడ్డి ఆధ్వర్యంలో భక్తులను ఆకటుకునేలా చక్కటి కార్యక్రమాలను రూపొందించి ప్రసారం చేశారని చెప్పారు. సుందరకాండ, భగవద్గీత వంటి పారాయణాలు, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకర్షించాయన్నారు. తద్వారా ఛానెల్‌కు ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది వీక్షకులు పెరిగారని, ఎస్వీబిసి యూట్యూబ్, ఆన్‌లైన్ రేడియో భక్తుల ఆదరణ పొందుతున్నాయన్నారు. ఛానెల్ ఉద్యోగుల సంక్షేమానికి కూడా మరిన్ని చర్యలు తీసుకుంటా మన్నారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి మాట్లాడుతూ టిటిడి విద్యాసంస్థలతో బాటు సంస్కృత విశ్వవిద్యాలయంలోని పండితులు, ప్రవచనకర్తలు, మేధావులను అనుసంధానంచేసి చక్కటి కార్యక్రమాలకు రూపకల్పన చేశామన్నారు. జులై 3వతేదీ నుండి ప్రారంభమైన శ్రీమద్‌భాగవతం ప్రవచనానికి విశేషమైన స్పందనవస్తోందన్నారు. భక్తితోపాటు సమాజంలో మంచిని పెంపొందించేలా కార్యక్రమాలు ఉండాలన్నారు. వార్షికోత్సవం సందర్భంగా ఉద్యోగులకు నిర్వహించిన క్రీడాపోటీల్లో విజేతలకు ఈ సందర్భంగా టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి, ఇఒఏవి ధర్మారెడ్డి, ఎస్వీబిసి ఛైర్మన్ సాయికృష్ణయాచేంద్ర పాల్గొని బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డుసభ్యుడు నందకుమార్, టిటిడి జెఇఒ సదాభార్గవి, ఎస్వీవేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి, ఎస్వీబిసి బోర్డు సభ్యురాలు వసంతకవిత, సలహాదారుడు నాగదుర్గారావు పాల్గొన్నారు.



# ఏడుకొండలస్వామికి జీవితాంతం రుణపడి ఉంటాం!

## చిరుతదాడినుంచి కోలుకున్న బాలుడి తల్లిదండ్రులు


**తిరుమల,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దయతోనే తమ బిడ్డ ప్రాణాలతో దక్కాడని, స్వామివారికి తాము జీవితాంతం రుణపడి ఉంటామని చిరుతపులి దాడినుంచి బయటపడి పూర్తి ఆరోగ్యంగా కోలుకున్న మూడేళ్ళ కౌశిక్ తల్లిదండ్రులు బి.పులికొండ, బి.శిరీష తెలిపారు. చిరుతదాడి జరిగిన గతనెల 22వతేదీ రాత్రి ఘటనతో 15నిమిషాల్లో టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డితో బాటు అటవీ శాఖ, పోలీసుఅధికారులు, స్థానికులు ఘటనాస్థలికి చేరుకుని తమ బిడ్డను చిన్నపిల్లల ఆస్పత్రికి తరలించారని అన్నారు. పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం ఆస్పత్రిలో వైద్యులు కూడా ఎంతో ఓపికగా మెరుగైన వైద్యంఅందించి పూర్తి ఆరోగ్యంతో తమ బిడ్డను తిరిగి అప్పగించారని సంతోషం వ్యక్తం చేశారు. అలిపిరి నడకమార్గంలో గతనెల 22న చిరుతపులి దాడిఘటనలో తీవ్రంగా గాయపడి వైద్యచికిత్సల అనంతరం పూర్తి ఆరోగ్యంగా కోలుకున్న కౌశిక్‌ను 14రోజుల తరువాత శుక్రవారం ఉదయం ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేశారు. బాలుడ్ని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి స్వయంగా దగ్గరుండి వైద్యం అందించడమేగాక డిశ్చార్జి జరిగిన సమయంలో కౌశిక్‌ను వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ప్రస్తుతం బాలుడు పూర్తి ఆరోగ్యంగా ఉన్నాడని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని తెలిపారు. చిన్నపిల్లల హృదయాలయంలో ఉచితంగా తమబాబుకు వైద్యం అందించి ఆరోగ్యంగా అప్పగించడంపట్ల బాబు తల్లిదండ్రులు కృతజ్ఞతలుతెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాధరెడ్డి, ఆర్‌ఎంఒ డాక్టర్ భరత్ పాల్గొన్నారు.



# వెంకన్న సేవలో సినీనటుడు శ్రీకాంత్ దంపతులు

**తిరుమల,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** సినీనటుడు శ్రీకాంత్,ఊహా దంపతులు కుమారుడుతో కలసి శుక్రవారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయంవద్దకు చేరుకున్న శ్రీకాంత్ దంపతులకు టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన వీరిని చూసేందుకు భక్తులు సుముఖత చూపారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యకల్యాణానికి విశేష స్పందన



**శ్రీకాళహస్తి,జులై 7 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా ధార్మిక కేంద్రంగా విరాల జిల్లుతోంది. తిరుమలలో వెలసిన కలియుగ దైవం వచ్చే భక్తులకు సిరి సంపదలు నొసంగుతుండగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయు లింగేశ్వరుడు శాంతి సౌఖ్యాలను అందిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఒక్క బుధవారం మినహాయించి మిగిలిన రోజుల్లో కనీసం పాతికవేల మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. ఇందులో 25శాతం మంది రాహు కేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్నారు. అంతేకాక ఆలయానికి సంబందించిన రాహుకేతుదోష నివారణ పూజలు, అభిషేకాలే కాకుండా నిత్యసేవలకు కూడా విశేష స్పందన లభిస్తుంది. ఈ నేపథ్యంలో ఆకాశ వినాయకుని ఆలయానికి పక్కనే స్వామి అమ్మవార్లకునిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. ఈ సేవలతో పాటు మృత్యుంజయ అభిషేకాలు, శనీశ్వరాభిషేకాలు, దక్షిణామూర్తికి అభిషేకాలు, అభయవెంకటేశ్వరస్వామి అభిషేకాలకు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంటుంది. ప్రస్తుతం ధర్మకర్తల మండలి బంగారు నాగపడగలతో హోమాలు ఏర్పాటు చేసి రాహుకేతుదోష నివారణ పూజలు జరపాలనే ప్రతిపాదన చేసింది.

**నిత్యకళ్యాణం-పచ్చతోరణం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో రూ.2500ల రాహుకేతుదోష నివారణ పూజలు జరిపే మండపం పక్కనే స్వామి అమ్మవార్లకు కళ్యాణోత్సవం నిర్వహిస్తుంటారు. ఒక్కసారి రాహుకేతుదోష నివారణ పూజలు జరుపుకునే భక్తులు నిత్యకళ్యాణాన్ని చూసిన తరువాత రెండవ సారి వచ్చినపుడు తప్పకుండా పూజలు జరుపుకుంటున్నారు. శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి బంగారు చీర అలంకరిస్తున్నారు. వజ్రవైఢూర్యాలు పొదిగిన కిరీటాన్ని చక్కగా అలంకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో కళ్యాణోత్సవం నిర్వహిస్తు న్నారు. కళ్యాణ మండపాన్ని చక్కగా మామిడితోరణాలు, అరటి చెట్లతో ముస్తాబు చేసారు. స్వామి అమ్మవార్లను వధూవరులుగా ముస్తాబు చేసారు. ఉభయదారు లేకున్నా దేవస్థానమే స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. మన సంప్రదాయం మేరకు స్వామి అమ్మవార్ల ఉత్సవర్లను ముస్తాబు చేసి హోమాలు ఏర్పాటు చేసి కళ్యాణ తంతును నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం అమ్మవారికి చక్కగా అలంకరించారు. అభిషేకాలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. తరువాత నిత్యకళ్యాణోత్సవం శాస్త్రోక్తంగా సంప్రదాయ బద్దంగా నిర్వహించారు. కళ్యాణ వేదిక ముందు హోమాలు, పరిసరాలు అరటి చెట్ల తోనూ, మామిడి తోరణాలతో ముస్తాబు చేసారు. వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా కళ్యాణ తంతును చక్కగా నిర్వహించారు.

**కొత్తగా అర్జిత సేవలు:** శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు, ఇఒగా వికె సాగర్‌బాబు బాధ్యతలు చేపట్టిన ఏడాదిలో పలు సేవలను అర్జిత సేవలుగా తీర్చి దిద్దారు. ఈ నేపథ్యంలో నిత్యం ఏదో ఒక నిత్య సేవల్లో భక్తుల సందడి చోటు చేసుకుంటుంది. భక్తుల తాకిడిని బట్టి ఉత్సవాల్లో భక్తులు పాల్గొంటున్నారు. కొత్త అర్జిత సేవలకు ప్రచారంనిర్వహించటంతో భక్తులు ఇతోధికంగా సేవలు ఉపయోగించుకుంటున్నారు.



# తిరుమలేశుని సేవలో రష్యన్‌భక్తులు

**తిరుమల,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** రష్యాకు చెందిన పలువురు భక్తులు వేంకటేశ్వరస్వామిని శుక్రవారం ఉదయం దర్శించుకున్నారు. హిందూ సాంప్రదాయం ప్రకారం సంప్రదాయ దుస్తులు ధరించి ఆలయంలోనికి చేరుకున్నారు. వీరంతా హిందూ ధర్మంపై, దేవునిపై భక్తివిశ్వాసంతో తిరుమలేశుని దర్శించుకున్నట్లు తెలిపారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల పదోన్నతుల్లో ప్రభుత్వ తీరు మారాలి



## అన్యాయం చేస్తే ప్రతిఘటిస్తాం: కాంగ్రెస్‌పార్టీ ఎస్సీవిభాగం కో ఛైర్మన్ చిట్టిబాబు

**తిరుపతి,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల రిజర్వేషన్ విషయంలో ప్రభుత్వం రాజ్యాంగ బద్దంగా వ్యవహరించాలని, అందుకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్‌సిసెల్ కోఛైర్మన్ గౌడపేరు చిట్టిబాబు హెచ్చరించారు. చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా ఉద్యోగులతో కలసి ఉద్యమ బాట చేపతామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత కనీవినీ ఎరుగని రీతిలో దళితులపై దాడులు, అత్యాచారాలు, వారి భూముల ఆక్రమణలు, హత్యలు, అక్రమకేసులు పెరిగిపోయాయని ఆరోపించారు. తీవ్ర ఆవేదన కలిగించే ఈ ఘటనలు మరువకముందే ఏకంగా దళితులకు కల్పించిన రిజర్వేషన్లను కూడా తుంగలో తొక్కేలా వ్యవహరించడం దారుణమన్నారు. ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు పదోన్నతులపై రాజ్యాంగం, కోర్టుతీర్పులు, ఐఏఎస్ అధికారుల కమిటీ నిర్ణయం ఒకలా ఉంటే రాష్ట్రప్రభుత్వం న్యాయశాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీ ఇందుకు భిన్నమైన నివేదిక ఇవ్వడం రాజ్యాంగం విరుద్ధమని ఆయన తెలిపారు. సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులను రాష్ట్రప్రభుత్వం అధికారులు సక్రమంగా అర్థంచేసుకోలేకపోవడమే సమస్యలకు కారణమన్నారు. ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల పదోన్నతుల్లో ప్రభుత్వం తీరు మారాలని, తీవ్ర అన్యాయం చేస్తే ప్రతిఘటిస్తామని గౌడపేరు చిట్టిబాబు తెలిపారు.

# జగనన్న సురక్ష పథకంతో మరింత అభివృద్ధి : మంత్రి రోజా

**నగరి, జులై 7 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఒక వైపు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ మరోవైపు అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని, ప్రస్తుతం అమలు చేస్తున్న జగనన్న సురక్ష పథకంతో మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి రోజా తెలిపారు. నగరి మున్సిపాలిటీ పరిధిలోని కీళపట్టులో శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఎమ్మెల్యేగా జగనన్న క్యాబినెట్లో మనసులో ఉన్నందుకు గర్వంగా కూడా ఉందన్నారు. మహానేత స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి మూడు అడుగులు ముందుకు వేస్తే జగనన్న నాలుగు అడుగులు ముందుకు వేసి ఈ రోజు ప్రతి ఒక్క సంక్షేమ పథకం చేస్తున్నారని తెలిపారు. మహిళల మీద ఎంత గౌరవం ఎంత నమ్మకం, ఎంత అభిమానం అనేది మీరు అందరూ కూడా గమనించాలని, ఒక మహిళ బాగుంటే ఆ కుటుంబం బాగుంటుంది ఇచ్చే ప్రతి పైసా కూడా ఆ కుటుంబంలో ఉన్న పిల్లలకి, భర్తకు, అత్త మామలకు ఉపయోగిస్తారని, దాని అనవసరంగా ఖర్చు పెట్టారని, ఆడపడుచులకు ఇచ్చి మీరు గౌరవంగా కుటుంబంలో సమస్థాయిలో ఉంటే ఈ రోజు మీ కుటుంబానికి అభివృద్ధిలో తీసుకొస్తున్నారని తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్రం విడిపోయింది నష్టాల్లో ఉంది ఏం చేయలేక పోతున్నామని చెప్పడమే అని చంద్రబాబు దిగిపోయే రోజుకి వంద కోట్లు కూడా లేదు అలాంటి సమయంలో కూడా కుంటిసాకులు చెప్పకుండా సమర్థవంతంగా పరిపాలిస్తూ ఒక వైపు సంక్షేమం ఇంకొక వైపు డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ చేస్తూ కేంద్రం నుంచి మనకు రావాల్సినవి తీసుకొస్తున్న మన రాష్ట్రానికి పరిశ్రమలు కూడా తీసుకొస్తూ టూరిజం స్పోర్ట్స్‌ని ఎలా డెవలప్‌మెంట్ చేసుకుంటూ అన్ని రంగాల్లో మనం ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ వాళ్లు ప్రజల ఆరోగ్యం గురించి ఆలోచించరని, రైతుల గురించి ఆలోచించరని మ సమస్యలకు పరిష్కారం చేయాలన్న ఆలోచన ఎప్పుడూ చేయలేదని మన ముఖ్యమంత్రి పెద్ద మనసుతో మీకు సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రభుత్వం ద్వారా ఎమ్మెల్యేలు మీ ఇంటి ముందు పంపించి మీ గ్రామంలో ఏం కావాలి రోడ్లు కావాలని 20 లక్షల రూపాయలు మంజూరు చేయిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో నగరి మున్సిపల్ ఛైర్మన్, మున్సిపల్ కన్వీనర్, వైస్ ఛైర్మన్‌లు, కౌన్సిలర్లు, రాష్ట్ర డైరెక్టర్లు, కమిటీ ఛైర్మన్‌లు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ధృవపత్రాలు అందజేసిన మంత్రి రోజా



# టిడిపి నుంచి వైఎస్సార్సీలో చేరిన మహిళలు

**శ్రీకాళహస్తి,జూలై 7 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలో ఆయా పార్టీల్లో ఆయారాం గయారాంల కాలం నడుస్తోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం రాజీవ్‌నగర్ కాలనీలో 50మంది మహిళలు టిడిపి నుంచి వైఎస్సార్సీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు వైకాపా నాయకురాలు బియ్యపు పవిత్రారెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పవిత్రారెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి అభివృద్ధికి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి విశేష కృషి చేస్తున్నారన్నారు. కాగా శ్రీకాళహస్తిలోనిమైనారిటి ముస్లింలు చిరువ్యాపారాలు చేసుకోవటానికి తోపుడుబండ్లు తన సొంత నిధులతో అందించారన్నారు. ప్రతి ఏడాది నిరుపేదలపై ముస్లింలకు అండగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అంతేకాక నిరుపేద మైనారిటి ముస్లింల వివాహాలకు వధువు తరఫున మేనమామ సాంగ్యంగా వస్తువులు అందిస్తూ సన్నిహితమయ్యారన్నారు. పుణ్యక్షేత్రంలోని మైనారిటి ముస్లింలకు అండగా ఉన్నారని అలాంటి నాయకునికి మద్దతుగా మనమందరం నడవాలని పవిత్రారెడ్డి పిలుపు నిచ్చారు. రాజీవ్‌నగర్ అభివృద్ధికి ప్రణాళికా బద్దంగా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ ప్రాంతాల అభివృద్ధికి సమీపంలో జగనన్న కాలనీని ఏర్పాటు చేసారన్నారు.

రాజీవ్‌నగర్‌లో మస్జిద్ ముతవల్లి అబూబకర్ సిద్దిఖ్ సారధ్యంలో సుమారు 50 మంది మహిళలు చేరినట్లు పార్టీ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఈ కార్యక్రమాల్లో తిరుపతి వక్ఫ్‌బోర్డు ఛైర్మెన్ షేక్ సిరాజ్‌బాషా, పలువురు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



శుక్రవారం గోరఖ్‌పూర్ సందర్శించిన ప్రధాని మోడీకి జ్ఞాపికను అందజేస్తున్న కేంద్ర మంత్రి గడ్కరీ

# విస్తృత అవకాశాలు

≫ సైతం గుర్తించి వారికి తెలియచేయడం జరుగుతుందని, ఇండి యన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ వారు ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని సమగ్రంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా సముద్ర సంబంధిత సమాచారాన్ని మత్స్యకారులకు అవగాహన కల్పించేందుకు భారత ప్రభుత్వం భారతదేశ తూర్పు, పశ్చిమ తీరాలలో 5 వర్క్ షాపుల చేపట్టాలని తలపెట్టగా.. అందులో భాగంగానే తొలుత ఆంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నం నందు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని వివరించారు. భారతదేశానికి అపార సముద్ర తీరం ఉండటం మత్స్యరంగ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని, భారత జీ.డి.పిలో మత్స్య రంగానిదే అగ్రస్థానమని, సముద్ర తీరం అధికంగా గల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మత్స్యరంగ అభివృద్ధికి అపార అవకాశాలున్నాయని, 2047నాటికి భారతదేశ అభివృద్ధికి భారత ప్రధాని నరేంద్రమోదీ దిశా నిర్దేశం చేశారని తెలిపారు.

రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లినప్పుడు వారు తిరిగి వచ్చే దాకా వారి కుటుంబసభ్యులు ఆందోళనకు గురయ్యేవారని, అటువంటి సమస్య లేకుండా సముద్ర సమాచార వ్యవస్థ వారు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మత్స్యకారులకు అవసరమైన సమాచారాన్ని అందచేస్తున్నారని పేర్కొన్నారు. వేట వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు గతంలో రూ.4 వేలు ఇచ్చేవారని, ప్రస్తుత ప్రభుత్వం రూ.10 వేలు అందచేస్తున్నారని, వేట వేట మీద ఆధారపడి బతికే మత్స్యకారుల జీవితాలను బలోపేతం చేసేందుకు అవసరమైన ఆధునిక సౌకర్యాలు కల్పిస్తూ.. త్వరలోనే మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ నిర్మాణం గావించ బడుతుందని, అదే విధంగా పోర్టు నిర్మాణ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయని తెలియచేశారు.

జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ప్రసంగిస్తూ వేట వేట ఎంతో వ్యయ ప్రయాసలతో కూడినదని, ఆధునిక పరిజ్ఞానంతో సముద్రంలో మత్స్య సంపద ఉన్న ప్రదేశాలను గుర్తించి, దానిని మత్స్యకారులకు తెలియచేయడం ద్వారా వారికి సమయం, ఇంధనం కూడా ఆదా అవుతుందని స్పష్టం చేశారు. బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీ గురించి మత్స్యకారులకు తెలియచేయాలనే ఉద్దేశ్యంతోనే ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగిందని, పార్లమెంట్ సభ్యుని నిధులు మరియు సి.ఎస్.ఆర్ ఫండ్స్‌తో ఆధునిక సాంకేతిక వ్యవస్థ కలిగిన సంకేత బోటును ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు, అందుకు మత్స్యకార యువతను గుర్తించాలని, మత్స్యకారులకు అవసరమైన డ్రై ఫిష్ ప్లాట్‌ఫామ్‌ల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఎమ్మెస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. జి.ఎన్.హరిహరన్, ఇమ్‌కాయిస్ డైరెక్టర్ డా. టి.శ్రీనివాసరావు, భూ విజ్ఞాన శాస్త్రం మంత్రిత్వ శాఖ జాయింట్ డైరెక్టర్ సెంథిల్ పాండియన్‌లు మత్స్యకారులకు అందించే సేవల గురించి వివరించారు. కొచ్చిన్ షిప్‌యార్డ్ వారు డీప్ సీ ఫిషింగ్ గురించి ప్రజంటేషన్ ఇవ్వగా.. అనంతరం కేంద్రమంత్రి మత్స్యకారులకు జెమిని డివైస్‌లు అందచేశారు. ఈ కార్యక్రమంలో కృత్తివెన్ను జడ్‌పిటిసి రత్నకుమారి, మత్స్య సహకార సంఘాల ప్రతినిధులు చింత గోవిందరాజులు,జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు, పెద్ద సంఖ్యలో మత్స్యకారులు పాల్గొన్నారు.

# సత్వర చర్యలు

≫ సత్వరం జరగాలని సీఎం జగన్ అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసారు. గోదావరి నది మిగులు జలాలు వృధా సముద్రంలో కలిసి పోకుండా సద్వినియోగం చేసుకునే క్రమంలో కృష్ణా,పెన్నా నదులతో గోదావరమ్మను అనుసంధానం చేయాలనే ప్రతిపాదన సుదీర్ఘకాలం నుంచి ఉంది.ఈ ప్రతిపాదన ద్వారా గోదావరి వరద జలాలను సద్వినియోగం చేసుకుని రాష్ట్రాన్ని సాగు,మంచినీటి కరవు ఎరుగని ప్రాంతంగా చేసేందుకు ముఖ్యమంత్రి జగన్ కార్యరంగ నిర్దేశం చేసారు. ప్రభుత్వ చేపడుతున్న ప్రతి సంక్షేమ పథకాల్లో ఏటువంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి రాష్ట్రంలోని వివిధ శాఖల ఉన్నతాధికారులకు ఆదేశించారు. కరవు ప్రాంతాల్లో కాల్వల ద్వారా చెరువులను అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. న్యూడెవలప్‌మెంట్ బ్యాంకు(ఎన్డీబీ), ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు(ఏఐఐబీ), జపాన్ ఇంటర్నేషనల్ కోపరేషన్ ఏజెన్సీ(జైకా), ప్రపంచబ్యాంకు, కెఎఫ్‌బీ బ్యాంకుల ద్వారా రాష్ట్రానికి భారీ రుణసహాయానికి ఒప్పందం లభించిందన్నారు,ఈ బ్యాంకుల రుణ సహకారంతో 10 ప్రాజెక్టులను నిర్మిస్తున్నట్లు తెలిపారు.ఇందు కోసం రూ.25,497.28కోట్లు వ్యయం అవుతుందన్నారు. రాయల సీమ, ఉత్తరాంధ్ర,ప్రకాశంలు కరవు పరిస్థితులను అధిగమించాలన్నారు.ఇందుకోసం కార్యాచరణ వేగవంతంగా జరగాలన్నారు.నిర్దేశిత ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్ట్స్‌ల విషయంలో నిర్లక్ష్యం కూడదని,ఒక కార్యాచరణ ప్రణాళికతో వ్యవహరించాలన్నారు.అధికారులు ఈ ప్రాజెక్టుల విషయంలో ఆత్మ శ్రద్ధను చూపించాలన్నారు. నిర్దేశిత గడువులోగా వివిధ ప్రాజెక్టులన్ని పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని ఉండాల్సిన చోట్ల ఉన్నది లేనిది, ఉంటే చెరువుల పరిస్థితి ఏంటి? అన్న అంశంపై సమగ్ర అధ్యయనం చేయాలన్నారు సీఎం జగన్ ఆదేశం. ఒక వేళ అవసరమైన చోట చెరువులు లేకపోతే,కొత్త వాటిని నిర్మించాలన్నారు.ఇది అత్యవసరంగానే తీసుకోవాలన్నారు. ఈ చెరువులన్నింటిని కుడా గ్రావిటీ ద్వారా నీరు ప్రవహించే విధంగా కాల్వలతో అనుసంధానం చేయాలన్నారు. వ్యవసాయం రాష్ట్ర ఆర్ధిక వ్యవస్థల్లో అత్యంత ముఖ్యమైందన్నారు.రాష్ట్రానికి అధిక ఆదాయాన్ని ఇచ్చే ఈ వ్యవస్థ పరిపుష్టి కావాలంటే సాగునీటి ప్రాజెక్టులు అందుబాటులో ఉండాలన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం అలసత్వం,నిర్లక్ష్యం వలన అనేక పనులు పూర్తి కాకుండా నిలిచిపోయాయన్నారు. వెలిగొండ, వంశధార, అవుకు సహా పలు ప్రాధాన్యతా ప్రాజెక్టుల్లో పరిస్థితులకు సంబంధించి సీఎం జగన్ ఒక స్పష్టతతో ఉన్నారు.ఈ ప్రాజెక్టు పనుల ప్రగతిపై దృష్టి పెట్టారు..అవుకు ద్వారా 20వేల క్యూసెక్కుల సముద్రంలో కలిసే కృష్ణా వరద జలాలను రాయలసీమ దుర్భిక్ష ప్రాంతానికి తరలించేందుకు మార్గం సుగమమైంది,వరదల సమయంలో సముద్రంలో కలవకుండా నీటిని కరువు పీడిత ప్రాంతాలకు తరలించే అవకాశం ఉన్నందున వెలిగొండ ప్రాజెక్టు పనులపై పురోభివృద్ధిని సాధించాలని అధికారులను సీఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు.ఇప్పటికే మొదటిటన్నెల్ పూర్తయింది రెండోటన్నెల్ హెడ్ రెగ్యులేటర్ పనులు 92.14శాతం పూర్తయ్యాయి. ఆగస్టు నాటి హెడ్ రెగ్యులేటర్ పనులు పూర్తి అవుతుంది.. టన్నెల్ తవ్వకం పనులు 18.787 మీటర్లుగాను, 17,461 మీటర్లు పూర్తి చేసామని అధికారులు ఇచ్చిన నివేదికలను అనుసరించి పనులు జరగాలని సీఎం జగన్ ఆదేశించారు. నీటిని తరలించడానికి వీలైనంత త్వరగా మిగిలిన పనులు పూర్తి చేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. వెలిగొండ ప్రాజెక్టులో భాగంగా గొట్టిపాడు డ్యాం, కాకర్ల డ్యాం, తీగలేరు.అప్రోచ్ ఛానల్, తీగలేరు,హెడ్ రెగ్యులేటర్, ఈస్టర్న్ మెయిన్ కెనాల్ హెడ్ రెగ్యులేటర్ పనులు దాదాపుగా పూర్తి కావొచ్చాయని అధికారులు తెలిపారు. ఈ ఏడాది వంశధార స్టేజ్–2,ఫేజ్–2 కింద డిస్ట్రిబ్యూటరీ నెట్‌వర్క్‌ను కూడా పూర్తి చేస్తున్నారు. గొట్టా బ్యారేజీ నుంచి కూడా ఎత్తిపోతల ద్వారా హిర మండలం రిజర్వాయరుకు నింపే కార్యక్రమం వీలైనంత త్వరగా కార్యరూపం దాల్చాలని సీఎం జగన్ ఆదేశించారు.తోటపల్లి బ్యారేజీ కింద మిగిలిపోయిన పనులు, తారక రామ తీర్థసాగర్, మహేంద్ర తనయ రిజర్వాయర్లపై సీఎం జగన్ అడిగిన మేరకు పనులన్ని వేగవంతంగా జరుగుతున్నాయి. వీటి తరువాత ప్రాధాన్యతగా నిర్ణయించుకున్న ప్రాజెక్టులు కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు దాదాపు పూర్తి కావొచ్చని సీఎం జగన్‌కు అధికారికంగా నివేదికలున్నాయి.



శుక్రవారం న్యూఢిల్లీలో రక్షణమంత్రి రాజ్‌నాథ్ సమక్షంలో ఎన్‌సిసి, ఎస్‌బిఐ ఒప్పందం కుదుర్చుకొంటున్న దృశ్యం

## కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సీఎం జగన్‌తో భేటీ

**విజయవాడ,జులై7,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల అమలు తీరు ప్రశంసనీయంగా ఉందని కేంద్ర భూవిజ్ఞానశాఖ మంత్రి కిరణ్ రిజిజు అన్నారు.రాష్ట్రంలో విద్యా, వైద్యం, వైజ్ఞానిక రంగాల్లో చేపడుతున్న సంస్కరణలు బాగున్నాయన్నారు.సీఎం జగన్ వ్యక్తిగత కార్యాలయంలో కేంద్ర మంత్రి కిరణ్ జిజు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పరిస్థితులను గమనిస్తే మంచి ప్రగతి ఆలోచనలతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందనే విషయం స్పష్టమవుతుందన్నారు.రాష్ట్రాభివృద్ధికి,భూవిజ్ఞానరంగంలోను తమ మంత్రిత్వశాఖ పరిధిలో సహకరిస్తామన్నారు.సీఎం జగన్ రాష్ట్రంలో భూవిజ్ఞాన రంగంలో ప్రభుత్వ సాధించిన ప్రగతిని వివరించారు.తమ రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు,రంగాలను సమాంతరంగా అభివృద్ధి చేస్తున్నట్లు కేంద్రమంత్రికి వివరించారు.కేంద్రమంత్రి కిరణ్ రిజిజును ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సముచిత రీతిన సత్కరించి, జ్ఞాపికను అందించారు.ఈ కార్యక్రమంలో మచిలీపట్టణం ఎంపీ వల్లభనేని శౌరి పాల్గొన్నారు.

## ఎపిఇసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్

≫ కళాశాలల్లో రిపోర్టు చేయాలన్నారు.ధృవీకరణ పత్రాల నిర్ధారణ, కౌన్సెలింగ్ ప్రక్రియ తదితర అంశాల కోసం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 14 సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసామని తెలిపారు. ధృవీకరణ పత్రాల నిర్ధారణ కోసం విద్యార్థులు ఏపీ ఈసెట్ ర్యాంకు కార్డు, హాల్ టిక్కెట్లు, పదవ తరగతి ఉత్తీర్ణత పత్రం, డిప్లమో మార్కుల జాబితా, ప్రొవిజినల్ సర్టిఫికెట్,ఏడవ తరగతి నుంచి డిప్లమో స్టడీ సర్టిఫికెట్,టీసీ,ట్యూషన్ ఫీజు రీఎంబర్స్‌మెంట్ కోరుకునే అభ్యర్థులు 2020 జనవరి 1 తరువాత జారీ చేసిన ఆదాయ ధృవీకరణ పత్రం, వివిధ రిజర్వేషన్లు అవసరమైన ధృవీకరణ పత్రాలు, లోకల్ స్టేటస్,ఈబ్ల్యుఎస్ ధృవీకరణ తదితర పత్రాలు సిద్ధం చేసుకోవాలన్నారు.

## నేటి నుంచి సీఎం జగన్, కడప పర్యటన

≫ కెనాల్ డెవలప్ మెంట్ ఫేజ్-1 పనులను ప్రారంభించనున్నారు.పులివెందులలోనే నూతనంగా నిర్మించిన వైఎస్సార్ ఐఎస్‌టీపీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ముఖ్యమంత్రి జగన్ ప్రారంభిస్తారు.ఆ తరువాత పులివెం దులలోని ఏపీ కార్లలో ఏర్పాటు చేసిన న్యూటెక్ బయో సైన్సెస్‌ను ప్రారంభించనున్నారు.తిరిగి మధ్యాహ్నం 2.30గంటలకు పులివెందులలో వైఎస్సార్ స్పోర్ట్స్ అకాడమీని సీఎం జగన్‌ను ప్రారం భోత్సవం చేయనున్నారు.అక్కడ కార్యక్రమం పూర్తయిన తరువాత తిరిగి ఇడుపులపాయ చేరకుం టారు.మూడో రోజు అంటే ఈ నెల ఉదయం 9గంటలకు ఇపులపాయ నుంచి సీఎం జగన్ బయలుదేరి కడప చేర కుంటారు.నగరంలో ఆయన రాజీవ్ మార్గ్,రాజీవ్ పార్కులను ప్రారంభిస్తారు.తరువాత అక్కడ నుంచి కొప్పర్తి పారిశ్రామికవాడకు చేరుకుంటారు.అక్కడి ఆల్ డిక్సన్ యూనిట్ ప్రారంభోత్సవంలో పాల్గొంటారు.ఆ తరువాత కొప్పర్తి నుంచి కడప చేరకుని అక్కడ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1.30 గంటలకు బయలుదేరి తిరిగి తాడేపల్లికి చేరుకుంటారు.

# టమోటా రూ.250

≫ రోజులు నిల్వ ఉంటాయి. ఇదికూడా వాటిధరలపై ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు. గురువారం ఉత్తరప్రదేశ్‌లోని షాజహాన్‌పూర్‌లో కిలో టమాటా 162రూపాయలుపలికింది. దేశవ్యాప్తంగా సగటుధర 95.58గా ఉంది. కోల్‌కత్తాలో 152, ఢిల్లీలో 120, చెన్నైలో 117, ముంబయిలో 108 చొప్పున ధరలు నడుస్తున్నాయి. రాజస్థాన్‌లోని చురులో అత్యల్పంగా కిలో టమాటా 31రూపాయలు పలికింది. ధరలు ఒక్కసారిగాపెరగడంతో టమాటాలు కొనాలంటే జనం జంకుతున్నారు. ఈ నేపథ్యంలో పలు రాష్ట్రప్రభుత్వాలు స్వయంగా రాయితీతో టమాటాలను తక్కువధరకు అందచేస్తున్నారు. ఎపి ప్రభుత్వం కిలో రూ.50 చొప్పున ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుచేసి విక్రయిస్తోంది. అటు తమిళనాడులోని స్టాలిన్ సర్కారు కూడా రూ.60కి టమాటాలను అందచేస్తోంది. కర్ణాటక రాజధాని బెంగళూరులో కిలో 101నుంచి 121 వరకూ టమోటా ధర ఉంది.

## వస్త్ర వ్యాపారులపై దాడి కేసులో నిందితుల అరెస్ట్

≫తో కలిసి విజయవాడ వచ్చి పటమట లోని ఆలయ సిల్క్స్ షాపుకు వెళ్ళి ఓనర్ అవినాష్ గుప్తాను కలిసి డబ్బుల గురించి అడిగాడు, ఆ సమయంలో ఓనర్ అవినాష్ గుప్తా తన సిబ్బందితో కలిసి ఫిర్యాదిని, ఫిర్యాది మిత్రుడిని చేతులతో,ప్లాస్టిక్ పైపుతో కొట్టి వారి బట్టలు తీయించి వారి వద్ద ఉన్న ఫోన్‌లను,బంగారపు వస్తువులను లాక్కున్నాడని,సుమారు నాలుగు గంటల పాటు షాపులో బంధించి వీడియో తీసి, ఈ విషయం ఎవరికైనా చెబితే వారిని చంపి ఈ వీడియోలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తామని బెదిరించారు. దాంతో వారు ఎవరికి ఎక్కడా ఫిర్యాదు చేయకుండా వెళ్ళిపోయారు. సదరు సంఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో హల్ చల్ చేసాయి. దాంతో ఫిర్యాది తమపై దాడి చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఈ నెల 7న పటమట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై పటమట సిఐ కాశీ విశ్వనాథ్ వారి సిబ్బంది ఇద్దరు నిందితులైన విజయవాడ పటమట ఆలయ సిల్క్స్ ఓనర్ గుడవర్తి అవినాష్ గుప్తా,సూప ర్వైజర్ చీవెళ్ళ నాగేశ్వరరావులను అరెస్ట్ చేశారు. నిందితులకు ఎటువంటి రాజకీయ పార్టీతో సంబంధం లేదని ఈ సందర్భంగా సిపి క్రాంతి రాణా టాటా స్పష్టం చేశారు.

## పనితీరు మెరుగు పరచుకోండి

≫లు, తాజా పరిణామాలపై చర్చించారు.అన్ని నియోకవర్గాల్లోని పార్టీ తాజా పరిస్థితిపై సీఎం జగన్ విశ్లేషించారు.ఆయా నియోజకవర్గాల రాజకీయ,సామాజిక అంశాలపై ఐప్యాక్ ప్రతినిధులు అందించిన పలు అంశాలపై సీఎం జగన్ సమగ్రంగా సమీక్షించారు. గడప.గడపకు మన ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతోన్న తీరుపై సీఎం జగన్ సమీక్షించారు.ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు, మంత్రుల భాగస్వామ్యం, పనితీరుపై సీఎం జగన్ చర్చించారు. ఎమ్మెల్యేల పనితీరుపై ఐప్యాక్ టీం ఇచ్చిన నివేదికలపై సీఎం జగన్ నిశితంగా చర్చించారు. ఆయా నివేదికలను అనుసరించి కచ్చితంగా పనితీరు సరిగ్గాలేని ఇన్‌చార్జీలను మార్చివేస్తామన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమానికి సంబంధించి ఇప్పటి వరకు జగనన్న సర్వేలో 61.94లక్షలు గృహాలు పూర్తికావడం విశేషమన్నారు. సచివాలయాల క్యాంపుల ద్వారా 14.9లక్షల మంది ప్రజలు ప్రయోజనం పొందుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 15,000 శిబిరాలను నిర్వహించే లక్ష్యంలో భాగంగా వారం వ్యవధిలో 4,170 క్యాంపులను విజయవంతంగా నిర్వహించడంతో ప్రభుత్వం గణనీయ ప్రగతిని సాధించిందన్నారు.పథకాలు,/ ధృవీకరణ పత్రాలకు సంబంధించి 1902 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి, పరిష్కరించుకుంటున్నవారి సంఖ్య అధికంగానే ఉందన్నారు.సత్వర సేవలను అందించి ప్రజల సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలనే దృఢ సంకల్పంతో ముందుకు అడుగులు వెద్దామన్నారు.మన లక్ష్యం 175కి 175కి అనుకూల ఫలితాలు సమిష్టి కృషితో ప్రజాభిమానంతో కచ్చితంగా సాధిస్తామనే అభిప్రాయాన్ని సీఎం జగన్ వ్యక్తం చేసారు.

# భగ్గుమన్న ఫలక్‌నుమా

≫నడికుడి రైలు మార్గంలో యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మాయిపల్లి పగిడిపల్లి రైల్వేస్టేషన్‌ల మధ్య కెబిఆర్ ఇంజనీర్ కాలేజీ సమీపంలో ఉదయం 11 గంటలకు జరిగింది. ముందుగా ఎస్ 4 భోగిలో మంటలు చెలరేగి ఎస్2,3,4,5,6,7 భోగిలకు మంటలు వ్యాపించాయి. ఈ విషయం తెలిసిన రైల్వే అధికారులు స్థానిక పోలీసులు ఫైర్ ఇంజన్‌లను అప్రమత్తం చేయడంతో 8 ఫైర్ ఇంజన్‌లు సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చి మిగతా బోగీలకు నష్టం జరగకుండా రెండున్నర గంటల్లోనే మంటలను అదుపులోకి తీగలిగారు. అప్పటికే మూడు బోగీలు పూర్తిగా దగ్ధం కాగా నాలుగు బోగీలు పాక్షికంగా దగ్ధమయ్యాయి. రైలు ప్రయాణికులందరిని కెబిఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు తరలించి భోజన వసతులు కల్పించారు. కొంతమంది రైలు కట్ట మార్గాన హైద్రాబాద్ మెయిన్ రోడ్డుకు చేరుకొని బస్సులలో సికింద్రాబాద్‌కు వెళ్లారు.

**విచారణకు ఆదేశం .. దక్షిణ మధ్య రైల్వే జిఎం :**రైలు ప్రమాదంపై దక్షిణ మధ్య రైల్వే జీఎం ఏకే జైన్ విచారణకు ఆదేశించినట్లు పేర్కొన్నారు. ప్రయాణికులను సికింద్రాబాద్ స్టేషన్ తరలిస్తున్నామని ట్రాక్ పునఃరుద్ధరణ పనులు చేపడుతున్నామని తెలిపారు. ఎన్‌డీఆర్ఎస్ బృందం సహాయక చర్యల్లో పాల్గొన్నదని తెలిపారు.

**తీవ్రభయాందోళనకు గురైన ప్రయాణికులు**

ఈ ప్రమాదం నుండి ప్రాణాలతో బయటపడిన ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. తమ సామాగ్రి అంతా ఖాళీ బూడిద అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగం కోసం హైద్రాబాద్‌కు వెళ్తున్నానని తన సర్టిఫికేట్లన్ని రైల్లోనే ఉన్నాయని అవి నా కళ్లముందే కాలిపోయాయని ఓ యువతి కన్నీరుమున్నీరు అయ్యింది. **ఈ ప్రమాదానికి ఇటీవల వచ్చిన లేఖకు సంబంధం లేదు :** ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లో జరిగిన మంటల ఘటనపై సిపీఆర్‌వో రాకేష్ స్పందిస్తూ పూర్తిస్థాయి దర్యాప్తు అనంతరమే ప్రమాదానికి గల కారణాలు వెల్లడిస్తామన్నారు. ఈ ప్రమాదానికి ఇటీవల వచ్చిన బెదిరింపు లేఖకు సంబంధం లేదన్నారు. విషయం తెలిసిందే.

## విద్రోహమా

≫ రైనా ఆ బ్యాగులో బాంబులు లేదా సిగరేట్లు కాల్చివేశారా అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆ బ్యాగుకు సంబంధించిన ప్రయాణికులు ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ స్టార్ట్ అయిన నుండి భోగిలో ఉన్నట్లు ప్రమాదాన్ని పసిగట్టి చైన్ లాగిన విజయవాడ ప్రయాణికులు చెప్తున్నారు. ఈ ప్రమాదంపై రైల్వే క్లూస్ టీం రంగంలోకి దిగింది. మంటల్లో దగ్ధమైన భోగిల ప్రయాణికుల స్టేట్మెంట్ రికార్డు చేశారు.

## వారం - వర్జ్యం

**8-7-2023 శనివారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తె పునర్వసు
షష్ఠి తె.03-14; పూర్వాభాద్ర రా.02-19
వర్జ్యం ఉ.09-50 ల 11-19
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** రుణాలు చేస్తారు. కుటుంబంలో మనస్పర్థలు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**వృషభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి లాభం.

**మిథునం:** కుటుంబ గౌరవం పెరుగుతుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**కర్కాటకం:** సాహిత్య సభల్లో పాల్గొంటారు. ఆకస్మిక ధన లాభం.

**సింహం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. ప్రశాంతత కరువవుతుంది.

**కన్య:** భాగస్వామ్య వ్యాపారాలు విడిపోతారు. రుణాలు చేయాల్సి వస్తుంది.

**తుల:** శుభ యోగం. క్రయ-విక్రయాలు యథాతథం. మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** స్త్రీలకు సమస్యలుంటాయి. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**ధనుస్సు:** ఖర్చులు అధికం. అనుకున్నది సాధించలేకపోవచ్చు.శుభ వార్తలు వింటారు.

**మకరం:** స్త్రీలకు సమస్యలు. సంయమనంతో వ్యవహరించడం మంచిది.

**కుంభం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. సమస్యలు తీరుతాయి.

**మీనం:** ఉద్యోగులకు ధన లాభం. పేరు ప్రతిష్ఠలు పెరుగుతాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:07/07/23

DAY - SINGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 564124
2nd Prize Rs.7000/- 33304
3rd Prize Rs.3500/-
10216 13059 22172 25923 67576
68803 79979 85485 89484 96940
4th Prize Rs.200/-
0327 1504 3194 5841 6261 6521 7342
7612 9343 9660
5th Prize Rs.100/-
0832 1283 1449 2143 2326 3443 5584
7783 8977 9651
6th Prize Rs.50/-
0097 1181 2637 4787 6303 7539 8924
0119 1328 2692 5125 6308 7656 8986
0206 1363 2784 5250 6402 7758 9083
0250 1585 2978 5541 6494 7827 9236
0455 1627 3107 5553 6565 7857 9332
0461 1640 3360 5698 6789 7934 9333
0470 1703 3714 5960 6906 8002 9373
0653 1854 3728 5975 7008 8371 9416
0655 2247 3888 5976 7048 8427 9510
0746 2290 4145 6064 7075 8445 9978
0852 2427 4252 6142 7131 8487
0913 2454 4294 6159 7171 8533
0991 2507 4341 6195 7353 8756
1017 2571 4536 6218 7504 8818
1109 2585 4546 6246 7524 8840

DAY - KUIL SERIES Dr No:194
1st Prize Rs.100000/- 236986
2nd Prize Rs.7000/- 39215
3rd Prize Rs.3500/-
04990 13103 59224 65068 69523
70994 75612 86878 93894 95218
4th Prize Rs.200/-
3523 3832 4748 6737 6884 8962 9613
9922 9983 9991
5th Prize Rs.100/-
0171 3457 3963 6314 6813 6859 6932
7303 8785 9769
6th Prize Rs.50/-
0180 1924 3405 4491 5751 7476 8861
0219 1977 3451 4492 5847 7796 8908
0726 1990 3632 4727 5862 7851 8930
0790 2296 3649 4812 5940 7860 9163
0794 2504 3686 4820 6153 8095 9252
0843 2509 3726 4909 6337 8243 9525
1341 2528 3736 4959 6359 8442 9557
1350 2540 3774 4979 6368 8457 9667
1369 2618 4060 5170 6586 8485 9702
1434 2735 4091 5192 6605 8495 9990
1490 2836 4132 5332 6750 8497
1528 2845 4163 5513 6752 8500
1618 3158 4281 5540 6821 8667
1631 3205 4354 5592 7411 8745
1803 3377 4415 5749 7412 8854

### ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:07/07/23

DAY - ROSA SERIES Dr No:194
1st Prize Rs.100000/- 399871
2nd Prize Rs.7000/- 68751
3rd Prize Rs.3500/-
19563 24762 28598 56621 80310
82675 84762 90063 93956 95503
4th Prize Rs.200/-
0079 0474 0489 1495 2391 4106 4791
6008 6773 6877
5th Prize Rs.100/-
0210 1726 2930 3509 4393 5524 5706
5772 9491 9955
6th Prize Rs.50/-
0124 1198 3053 4983 6414 7606 9093
0276 1224 3072 5020 6434 7732 9203
0314 1272 3102 5053 6583 7800 9251
0339 1371 3138 5363 6800 7898 9357
0407 1851 3140 5374 6926 7945 9370
0416 1923 3194 5483 6951 8064 9530
0578 2221 3305 5540 6999 8205 9705
0602 2227 3552 5734 7012 8456 9751
0821 2265 3841 5790 7084 8461 9904
0880 2352 4038 5949 7236 8643 9990
0897 2782 4073 5986 7261 8711
0989 2837 4427 6081 7392 8757
1004 2885 4583 6163 7494 8761
1040 2993 4587 6290 7578 8832
1077 3008 4652 6298 7604 9061

DAY - DEAR SERIES Dr No:194
1st Prize Rs.100000/- 592759
2nd Prize Rs.7000/- 08564
3rd Prize Rs.3500/-
01128 13210 19826 25885 32092
40836 52835 56270 56463 68208
4th Prize Rs.200/-
0741 0967 1412 1621 2968 4716 4924
4973 5734 8572
5th Prize Rs.100/-
4292 4670 4705 5034 5584 5806 5991
8005 8661 9265
6th Prize Rs.50/-
0160 1155 2467 3793 5337 7253 9022
0245 1169 2604 4044 5496 7415 9187
0268 1258 2655 4090 5606 7427 9347
0410 1535 2754 4321 5853 7472 9431
0441 1572 2761 4377 5866 7539 9460
0519 1703 2907 4403 5903 7638 9546
0546 1733 3048 4441 6156 8195 9664
0582 1788 3126 4643 6262 8231 9699
0608 1827 3227 4695 6276 8423 9907
0697 1974 3249 4738 6382 8827 9945
0728 2101 3288 4939 6405 8852
0916 2118 3332 4947 6499 8910
0954 2123 3530 4994 6528 8963
1078 2358 3697 5060 6532 8978
1106 2460 3771 5243 7222 9010

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:07/07/23

DAY - THANGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 425435
2nd Prize Rs.7000/- 32861
3rd Prize Rs.3500/-
32831 35053 42300 43116 50117
58420 75513 77115 91433 98837
4th Prize Rs.200/-
0088 0176 0696 0725 3907 3974 7851
8957 9821 9893
5th Prize Rs.100/-
0209 0735 1606 3460 3601 6663 7891
8401 9032 9974
6th Prize Rs.50/-
0143 1654 3653 4619 6499 8017 9045
0174 1718 3837 4771 6602 8241 9169
0210 1877 3875 4774 6659 8321 9170
0285 1993 4092 4822 6677 8380 9508
0340 2026 4109 4931 6874 8388 9583
0542 2058 4232 4959 6971 8510 9640
0657 2310 4284 4964 6976 8536 9801
0705 2352 4287 5047 7057 8654 9864
0990 2465 4301 5078 7275 8673 9947
1131 2529 4339 5472 7286 8699 9967
1183 2562 4342 5579 7532 8828
1474 2628 4443 5775 7603 8874
1569 2883 4533 6140 7683 8901
1603 2895 4557 6408 7863 8998
1604 3456 4598 6461 8013 9041

DAY - VAIRAM SERIES Dr No:53
1st Prize Rs.50000/- 118147
2nd Prize Rs.7000/- 48457
3rd Prize Rs.3500/-
09176 22599 29884 36658 66544
82627 93184 95953 96404 97392
4th Prize Rs.200/-
0054 0075 0278 1623 2691 2983 3860
4267 6589 7924
5th Prize Rs.100/-
1035 2062 2695 2892 4877 5308 5518
8358 9158 9557
6th Prize Rs.50/-
0248 2055 2875 3974 5857 8099 9303
0361 2078 2921 4060 5979 8162 9363
0477 2110 2967 4299 6003 8464 9375
0503 2169 3028 4526 6005 8598 9401
0595 2197 3063 4553 6116 8706 9428
0702 2257 3072 4566 6370 8741 9465
0744 2269 3162 4659 6568 8781 9499
0897 2321 3225 4819 6612 8833 9710
1072 2346 3302 4983 6882 8845 9730
1360 2347 3431 5149 7017 8859 9776
1440 2598 3749 5330 7031 8933
1465 2603 3759 5567 7340 8969
1746 2612 3775 5632 7430 9110
1773 2660 3798 5658 7450 9177
1837 2703 3852 5687 7804 9295

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:07/07/23

DAY - NALLANERAM SERIES Dr No:194
1st Prize Rs.50000/- 947612
2nd Prize Rs.7000/- 26531
3rd Prize Rs.3500/-
02752 38471 42700 44620 51966
53243 64631 69874 75678 92061
4th Prize Rs.200/-
0996 1236 2329 2424 2878 5279 5288
6174 9136 9671
5th Prize Rs.100/-
0460 1738 4162 4351 6052 6888 7519
7688 7871 8817
6th Prize Rs.50/-
0090 1589 2685 4504 5950 7116 8991
0148 1637 2692 4651 6019 7261 9090
0208 1806 2931 4677 6104 7263 9360
0252 1873 3062 4837 6210 7706 9416
0273 1881 3161 4883 6307 7744 9621
0417 1946 3204 4905 6442 7756 9638
0724 1995 3388 4990 6467 7805 9877
0802 2178 3712 5026 6476 7820 9896
0831 2322 3764 5100 6491 7897 9932
0887 2440 3905 5159 6523 8131 9957
0910 2441 4065 5599 6768 8313
0962 2493 4072 5619 6813 8376
1220 2529 4275 5623 6843 8653
1231 2606 4286 5816 6934 8796
1531 2653 4292 5937 7088 8958

DAY - MANI SERIES Dr No:53
1st Prize Rs.50000/- 454670
2nd Prize Rs.7000/- 45707
3rd Prize Rs.3500/-
03784 26536 28822 72800 78429
81476 82799 90555 94658 95112
4th Prize Rs.200/-
0519 1103 1763 1782 3357 7352 7387
7708 8016 8783
5th Prize Rs.100/-
0689 0783 1303 2109 4157 5452 7062
7626 7991 9894
6th Prize Rs.50/-
0015 1394 3169 4755 6527 7452 9124
0050 1450 3201 5076 6550 7527 9250
0291 1480 3254 5079 6566 7662 9264
0763 1669 3275 5214 6573 7882 9419
0889 1707 3318 5277 6580 8072 9427
0916 1885 3330 5366 6585 8158 9530
0994 2270 3518 5416 6613 8187 9613
1109 2307 3801 5605 6650 8192 9616
1166 2518 3883 5669 6832 8389 9827
1200 2702 3901 5713 6945 8458 9842
1203 2840 4283 5805 6993 8509
1309 2921 4339 6115 7054 8646
1311 2929 4340 6211 7117 8746
1332 3012 4372 6244 7232 8936
1366 3023 4483 6355 7412 9098

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:07/07/23

DAY - KUMARAN SERIES Dr No:194
1st Prize Rs.50000/- 328967
2nd Prize Rs.7000/- 57259
3rd Prize Rs.3500/-
01608 04052 19307 28158 28725
61165 72058 81516 87794 98583
4th Prize Rs.200/-
1706 2179 2273 2527 3027 3372 8209
8305 8743 8922
5th Prize Rs.100/-
0311 1162 1220 4597 5460 7053 7262
8040 9702 9997
6th Prize Rs.50/-
0193 1399 3078 4304 5903 7669 8986
0208 1738 3161 4531 5911 7786 9216
0225 1787 3282 4545 6006 8015 9225
0240 2158 3317 4587 6432 8090 9228
0391 2265 3327 4924 6510 8130 9323
0449 2284 3333 5029 6625 8266 9325
0452 2371 3352 5204 6741 8281 9358
0474 2400 3356 5264 6796 8297 9649
0579 2415 3358 5343 6870 8377 9757
0794 2473 3483 5369 6934 8469 9969
0994 2520 3614 5414 6961 8513
1033 2832 3733 5463 7242 8756
1217 2848 3791 5606 7245 8833
1259 2883 3842 5774 7272 8897
1325 2955 4144 5792 7429 8954

DAY - VISHNU SERIES Dr No:194
1st Prize Rs.50000/- 536353
2nd Prize Rs.7000/- 62378
3rd Prize Rs.3500/-
01640 09937 25169 46735 62041
68027 71020 81814 83607 93095
4th Prize Rs.200/-
0025 0281 0343 2363 3920 4427 5693
8603 8682 9312
5th Prize Rs.100/-
0020 1017 1862 2196 4123 4944 5827
7118 8187 9517
6th Prize Rs.50/-
0103 2194 3671 4633 5559 7915 9159
0130 2234 3741 4654 5690 7935 9194
0188 2355 3748 4710 5949 8069 9235
0275 2373 3810 4723 6078 8080 9272
0987 2616 3934 4813 6303 8191 9325
1331 2862 4081 4879 6687 8372 9343
1390 2916 4112 4911 6704 8480 9365
1456 2929 4127 4932 6927 8525 9383
1509 3058 4143 4969 7157 8675 9433
1541 3142 4163 5259 7258 8746 9962
1687 3219 4183 5283 7332 8870
1925 3379 4186 5316 7429 8925
1998 3397 4235 5342 7448 8952
2002 3527 4241 5413 7505 8972
2130 3582 4282 5504 7704 9149

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:07/07/23

SWARNALAXMI SERIES Dr No:194
1st Prize Rs.50000/- 929522
2nd Prize Rs.7000/- 42947
3rd Prize Rs.3500/-
18284 18731 29851 31698 53148
64375 75596 86320 97209 97632
4th Prize Rs.200/-
0313 0419 0846 2732 3564 3807 4557
4701 5342 6651
5th Prize Rs.100/-
0880 2582 3391 4499 5682 5986 7366
7699 8407 9234
6th Prize Rs.50/-
0000 1570 2749 4125 5932 7588 9227
0030 1675 2817 4262 6117 7753 9249
0222 1786 2915 4462 6148 7827 9264
0559 1926 3127 4467 6153 8188 9273
0674 2030 3236 4541 6199 8526 9462
0685 2041 3355 4572 6204 8640 9470
0732 2108 3398 4661 6271 8708 9488
0770 2215 3589 4823 6325 8710 9581
0970 2307 3598 4833 6389 8820 9615
0975 2449 3659 4851 6699 8848 9707
1006 2464 3664 4886 6820 8867
1220 2551 3696 5528 7210 8921
1239 2643 3763 5730 7260 9044
1307 2644 3838 5821 7293 9068
1403 2659 3971 5835 7333 9136

DAY - LION SERIES Dr No:53
1st Prize Rs.50000/- 139257
2nd Prize Rs.7000/- 52934
3rd Prize Rs.3500/-
17266 17713 28550 39648 41476
52385 63348 74653 85331 96854
4th Prize Rs.200/-
1919 2279 2611 2972 4465 6959 6965
7843 8008 8897
5th Prize Rs.100/-
0109 0217 0548 1861 3305 3416 5397
5862 6513 7152
6th Prize Rs.50/-
0000 1566 2948 4345 6709 8075 9269
0005 1605 2975 4582 6874 8385 9288
0278 1608 3018 4595 6914 8399 9321
0420 1782 3041 4877 7019 8406 9475
0456 1853 3052 5046 7096 8425 9494
0539 1978 3116 5100 7142 8465 9596
0792 2106 3412 5114 7200 8519 9662
0881 2154 3560 5249 7235 8525 9810
0889 2476 3778 5265 7326 8555 9821
1064 2627 3935 5394 7364 8679 9992
1111 2660 3988 5702 7375 8734
1137 2756 4039 5853 7460 8764
1144 2796 4106 5878 7494 8801
1276 2804 4176 5958 7603 9115
1455 2877 4192 6098 7754 9267

# బర్డ్‌లో నెలకు 25 కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలకు ప్రణాళికలు

## రెండు రోజుల్లో 10 మంది పిల్లలకు విజయవంతంగా సర్జరీలు - టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి

**తిరుపతి టౌన్, జులై 7, ప్రభాతవార్త** వినికిడి లోపంతో బాధ పడుతున్న చిన్నారులకు బర్డ్ ఆసుపత్రిలో రాబోయే రోజుల్లో నెలకు 25 కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలు ఉచితంగా నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు. తిరుపతిలోని బర్డ్ ఆసుపత్రిలో శుక్రవారం కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలు చేసుకున్న పిల్లలతో ఛైర్మన్ మాట్లాడారు. అనంతరం ఈవో ఎవి ధర్మారెడ్డి, జేఈవో సదాభార్గవి, ప్రత్యేకాధికారి డాక్టర్ రాచపల్లె రెడ్డెప్ప రెడ్డితో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినికిడి లోపంతో బాధపడుతున్న వారికి శ్రీ వారి ఆశీస్సులతో కొత్త జీవితం ప్రసాదించాలనే సదాశయంలో గత ఏడాది మేలో ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బర్డ్‌లో కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలు చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. మొదటి నెలకు ఒక సర్జరీతో ప్రారంభమైన ఈ ప్రయత్నం తరువాత నెలకు మూడు దాకా చేసే స్థాయికి చేరుకుందన్నారు. ఆ తరువాత స్వామి వారి ఆశీస్సులు, వైద్యుల కృషితో కొద్ది కాలంలోనే నెలకు 10 సర్జరీలు చేసే స్థాయికి చేరుకుందని వివరించారు. ఇందులో భాగంగానే రెండు రోజుల్లో 10 మంది పిల్లలకు సర్జరీలు చేసి వారికి కొత్త జీవితాన్ని ప్రసాదించినట్టు చెప్పారు. హైదరాబాద్ అపోలో ఆసుపత్రికి చెందిన ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఈసి వినయ్ కుమార్, డాక్టర్ రాంబాబు నేతృత్వంలో ఈ సర్జరీలు నిర్వహించారన్నారు. రూ. 7 లక్షల నుండి రూ 14 లక్షల వరకు ఖర్చయ్యే ఈ ఆపరేషన్లు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేసారు. టిటిడి నిర్వహిస్తున్న శ్రవణం ప్రాజెక్టులో సుమారు 120 మంది పిల్లలు కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ కోసం పేర్లు నమోదు చేసుకున్నారని, దశల వారీగా వీరందరితో పాటు ఇతరులకు కూడా ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామని తెలిపారు. అదే విధంగా గత ఏడాది మేలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి స్మైల్ ట్రైన్ సంస్థ సహకారంతో బర్డ్‌లో ఉచితంగా గ్రహణమొర్రి సర్జరీలు చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. ఇప్పటి వరకు 48 మందికి విజయవంతంగా ఈ సర్జరీలు చేశారని, రాబోయే రోజుల్లో మరిన్ని సర్జరీలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు.


సర్జరీలు చేసిన పిల్లలతో మాట్లాడుతున్న టిటిడి ఛైర్మన్

# కాణిపాకం నుండి దుర్గమ్మకు సారె

## - ఇంద్రకీలాద్రి ఈవోను సన్మానించిన ఉత్తరాది జిల్లాల భవానీ దీక్షపీఠం
## - నేడు శ్రీశైలం నుండి దుర్గమ్మకు ఆషాఢం సారె


1060 గ్రాముల వెండిపళ్లెం అందచేస్తున్న దాతలు

**ఇంద్రకీలాద్రి, జులై 7, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ కనకదుర్గమ్మకు, ఆషాడ మాసం పవిత్ర సారె సమర్పించుటకు శుక్రవారం శ్రీ కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నుండి ఆలయ చైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి దంపతులు, ఆలయ ఈవో ఎ.వెంకటేషు దంపతులు రాగా ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ ఆలయ మర్యాదలతో వారిని స్వాగతించి, ఆషాడం సారె సమర్పించి అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం వేదపండితుల ఆశీర్వచనాలు, ప్రసాదము, అమ్మవారి చిత్రపటము అందచేశారు. వీరితో ఆలయ ఉప ఈవో పి.గురుప్రసాద్, స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, ట్రస్టుబోర్డు సభ్యులు బుద్దా రాంబాబు, బచ్చు మాధవీకృష్ణ, సహాయ ఈవో పి.చంద్రశేఖర్, కాణిపాకం దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ఉత్తరాంధ్ర జిల్లాల భవానీ దీక్షా పీఠం వారు అమ్మవారిక సారె సమర్పించారు.

- ఈవోను సన్మానించిన భవానీ దీక్షా పీఠం :

శ్రీ దుర్గమ్మకు ఆషాడం పవిత్ర సారె సమర్పించుటకు ఉత్తరాంధ్ర జిల్లాల భవానీ దీక్షా పీఠం వారు రాగా వారిని ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ ఆలయ మర్యాదలతో స్వాగతించి, సారె సమర్పణ, అమ్మవారి పూజలు అనంతరం వారికి వేద పండితుల ఆశీర్వచనం, అమ్మవారి ప్రసాదము అందచేశారు. అనంతరం ఉత్తరాంధ్ర జిల్లాల భవానీ దీక్షా పీఠం వారు ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబను శాలువతో సన్మానించి, అభినందన పత్రమును అందచేశారు. కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు బుద్దా రాంబాబు, ఈఈ కెవిఎస్ కోటేశ్వరరావు, ఆలయ వైదిక సిబ్బంది, అర్చకులు, సేవాపీఠం అధ్యక్షులు పి.మల్లేశ్వరరావు మరియు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు. విజయవాడ ఎ.నాగశంకర్ బృందం 470 మంది, జయలక్ష్మి బృందం 50 మంది, ఇతర బృందాలు మొత్తం 1300 మందికి పైగా భక్తులు రాగా ఆలయాధికారులు వారిని ఆలయ మర్యాదలతో స్వాగతించి పవిత్ర సారె సమర్పణ అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయగా అమ్మవారి దర్శనానంతరం, ప్రసాదము, శేషవస్త్రము, అమ్మవారి చిత్రపటము అందచేశారు.

- అమ్మవారికి 2 లక్షల ముక్కెర, 1060 గ్రాముల వెండి పళ్లె బహుకరణ :

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన కనకదుర్గమ్మకు అలంకరణ నిమిత్తం హైదరాబాద్‌కు చెందిన అడ్డగట్ల సంతోషిణి ప్రశాంత్ దంపతులు సుమారు రెండు లక్షల విలువ గల వజ్రాల ముక్కెర, విజయవాడకు చెందిన వి.శ్రీరామ్ కుమార్ కుటుంబ సభ్యులతో సహా 1060 గ్రాముల వెండి నగిషీ పళ్లెమును ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబకు అందచేయగా, దాతలకు అమ్మవారి దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ప్రసాదములు, శేషవస్త్రం అందచేశారు.

# వైఎస్సార్సీ పాలనతోనే పాడి పరిశ్రమకు పూర్వవైభవం

## రాష్ట్ర పశు గణాభివృద్ధి సంఘం చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్

**కోవూరు(నెల్లూరు), జూలై 7 ప్రభాతవార్త :** రాష్ట్రంలో గత ప్రభుత్వం నిర్వాహకం వలన అంతరించిపోతున్న పాడి పరిశ్రమకు ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం సహకారంతో తిరిగి పూర్వవైభవం తెచ్చేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశు గణాభివృద్ధి సంఘం చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ అన్నారు. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరులోని డీఎల్‌డీఏ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల అభివృద్ధికి గానూ వినూత్న పథకాలను ముఖ్యమంత్రి ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. వీటిని పాడి రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని పాడి పరిశ్రమను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో రాష్ట్ర పశు గణాభివృద్ధి సంఘంకు సంబంధించి నంద్యాల, వైజాగ్, బనవాసి ప్రాంతాల్లో ఆంబోతు వీర్యాన్ని వృద్ధి చేసే కేంద్రాలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలోని అన్ని పశు వైద్య కేంద్రాలకు వీర్యం ఈ మూడు కేంద్రాల నుంచే సరఫరా అవుతుందన్నారు. ప్రస్తుతం వీర్యం తయారీలో ఖర్చు ఎక్కువగా ఉందని, దానిని పూర్తిగా తగ్గించి వీర్య ఉత్పత్తిని ఘననీయంగా పెంచేలా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని పశు గణాభివృద్ధి సంఘంకు సంబంధించి ప్రస్తుతం ఉన్న స్థలాలను అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వ సహకారంతో



తగు చర్యలు తీసుకునేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. చింతలదేవి కామధేనువు ప్రాజెక్టులో 2500 ఎకరాలు నకిరికెల్‌లో 400 ఎకరాలు, బన్వాసిలో 1800 ఎకరాలు ఉన్నాయన్నారు. వీటిని అన్యాక్రాంతం కాకుండా ప్రత్యేకంగా ఫెన్సింగ్ వేసేలా కూడా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికే వైజాగ్‌లో ఉన్న ఏపీఎల్‌డీఏ స్థలంలో హోర్డింగ్‌లు ఏర్పాటు చేయడం ద్వారా సంవత్సరానికి 35 లక్షలు సంస్థకు ఆదాయం వచ్చేలా గట్టి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఇంటిలో గోవు పెంచాలన్నదే సంస్థ ప్రధాన ధ్యేయమన్నారు. అదేవిధంగా పాడి రైతులకు సంబంధించి ప్రస్తుతం ఉన్న వారి ఆదాయాన్ని ఘననీయంగా పెంచడమే కాకుండా కృత్రిమ గర్భోత్పత్తి ద్వారా మేలుజాతి పెయ్యదూడలను ఉత్పత్తి అయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశు గణాభివృద్ధి సంఘం మరింత లాభాల బాటలో పయనించేలా ప్రత్యేక ప్రణాళికలు కూడా రూపొందించడం జరిగిందన్నారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా పెయ్యదూడలను పంపిణీ చేసేలా ఇప్పటికే చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జులై నెలాఖరు వరకు కృత్రిమ గర్భోత్పత్తికి సంబంధించిన వీర్య నాళికలను ఉచితంగా అవదజేయడం జరుగుతుందని, దీనిని రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉన్న పాడి రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని మేలుజాతి పశు సంపదను ఉత్పత్తి చేసేలా సహకరించాలన్నారు.

# డాక్టర్ తట్టా లక్ష్మీనరసింహాచార్యులు కన్నుమూత

**జగ్గయ్యపేట, జూలై 7, ప్రభాతవార్త :** ఉపాధ్యాయునిగా, అధ్యాపకునిగా, తెలుగు భాషా పరిశోధకునిగా, వేలాదిమంది విద్యార్థులకు గురువుగా, సాహితీవేత్తగా, ప్రవచనకర్తగా, సామాజిక సేవికునిగా, భగవద్రామానుజ గోష్టి వ్యవస్థాపకులుగా, శుభం మాస పత్రిక సంపాదకునిగా విశేషమైన స్ఫూర్తిదాయక సేవలు అందించిన డాక్టర్ తట్టా లక్ష్మీనరసింహాచార్యులు శుక్రవారం తెల్లవారుఝామున తుదిశ్వాస విడిచారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆచార్యులు తాను తుదిశ్వాస విడిచే గడియ వచ్చినట్లు మూడు గంటలు ముందుగానే కుటుంబ సభ్యులకు సూచిస్తూ, కర్తవ్యోముఖుల్ని చేసి శాశ్వతనిద్రలోకి జారిపోయారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని లిటిలేంజిల్స్ పబ్లిక్ స్కూలు వద్దగల తన స్వగృహంలో ఆయన పరమోపదించారు. తొలుత ఉపాధ్యాయునిగా తన ప్రస్థానం ప్రారంభించి, శ్రీమతి గెంటేల శకుంతలమ్మ కళాశాలలో తెలుగు ఉపన్యాసకులుగా సుదీర్ఘకాలం పనిచేసి, విశ్రాంత జీవితంలో విశేషమైన సామాజిక హిత సేవా కార్యక్రమాలు చేపట్టిన ఆచార్యులకు వేలాదిమంది శిష్యులున్నారు. భగవద్రామానుజ గోష్టి అనే ఒక సామాజిక సేవా సమితిని ప్రారంభించి భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగలకు సంబంధించిన అనేక కార్యక్రమాలను నిర్వర్తిస్తూ ఆధ్యాత్మిక పరిమళాన్ని ఆయన విస్తరింపజేశారు. ఆధ్యాత్మిక మాస పత్రికో "శుభం" సంపాదకునిగా చాలా కాలం నష్టాలు వస్తున్నా తన సొంత ఖర్చుతో పత్రికను నడిపారు. ఆయనకు శ్రద్ధాంజలి ఘటిస్తూ పట్టణంలోని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. ఆచార్యుల అంతిమ యాత్రలో ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను పాల్గొని ఆయన పార్థివ శరీరంపై గజమాలను అలంకరించి నివాళులర్పించారు. మాజీ ఎంఎల్ఏ, టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్ తదితర ప్రముఖులు అంత్యక్రియల్లో పాల్గొని ప్రగాఢ, సంతాపం, సానుభూతి తెలిపారు. ప్రముఖ తాత్వికులు, శ్రీగురుధామ్ వ్యవస్థాపకులు గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురుదంపతులు, ఆధ్యాత్మికులు టి లక్ష్మీనరసింహాశాస్త్రి తమ సంతాపాన్ని ఆచార్యులు కుటుంబ సభ్యులకు తెలియజేశారు.



# ప్రభుత్వవైద్యశాలలో అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, జూలై 7, ప్రభాతవార్త** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో ఈనెల 11వ తేదీన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజిని చేతుల మీదుగా పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో మంత్రి సభా వేదిక ఏర్పాటు పనులను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు నేడు కార్యక్రమంలో భాగంగా మూడుకోట్ల రూపాయల నాబార్డు నిధులతో పురాతనమైన ప్రభుత్వ వైద్యశాలను పునర్నిర్మాణం చేయటంతోపాటు 30 పడకల నుండి 50 పడకలకు విస్తరిస్తూ, ఖాళీగావున్న వైద్యాధికారుల పోస్టులను కూడా భర్తీచేసినట్లు వివరించారు. మంత్రి రజిని ఈనెల 11వ తేదీన తొర్రగుంటపాలెంలో రూ.90 లక్షలతో నిర్మించిన అర్బన్‌హెల్త్ సెంటర్‌ను, అలాగే బలుసుపాడు రోడ్‌లోని జగనన్న కాలనీలో నిర్మించిన మరోక అర్బన్ హెల్త్ కేంద్రాన్ని కూడా ప్రారంభిస్తారని తెలిపారు. కాగా మున్సిపల్ పట్టణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ యువజన నేత సామినేని వెంకటకృష్ణప్రసాద్ పరిశీలించారు.



# క్వాలిటీ విద్యకు అపోలో యూనివర్సిటీ కేరాఫ్ అడ్రస్

## - డైరెక్టర్, ప్రొఫెసర్ డాక్టర్ వినోద్ భట్

**చిత్తూరు, జులై 7 ప్రభాతవార్త:** క్వాలిటీ విద్యకు అపోలో యూనివర్సిటీ కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తోందని అపోలో యూనివర్సిటీ డైరెక్టర్, ప్రొఫెసర్ డాక్టర్ వినోద్ భట్ పేర్కొన్నారు. అపోలో యూనివర్సిటీలో శుక్రవారం జరిగిన ప్రథమ వార్షికోత్సవంకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డాక్టర్ వినోద్‌భట్ మాట్లాడుతూ అపోలో యూనివర్సిటీ పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఒక వరం లాంటిదని పేర్కొన్నారు. వైద్య, విద్య రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను ఎప్పటికప్పుడు ప్రజలకు అందిస్తున్న ఏకైక సంస్థ అపోలో అన్నారు. విద్యార్థులకు మెరుగైన వైద్య, విద్య సేవలు అందించడం కోసం అపోలో యూనివర్సిటీ ఏర్పాటు అయ్యిందన్నారు. అపోలో అందిస్తున్న సేవలు అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకొంటున్నారని, ప్రపంచ దేశాల్లో అపోలో యూనివర్సిటీకి వున్న పేరు ప్రఖ్యాతులు ఇతర యూని వర్సిటీలకు లేదన్నారు. ా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు అతిథులు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకొన్నాయి. కార్యక్రమంలో అపోలో సిఓఓ నరేష్‌కుమార్‌రెడ్డి, ప్రొఫె సర్, రిజిస్ట్రార్‌పోతురాజు, ప్రొఫెసర్‌డాక్టర్ మారియప్పన్, డాక్టర్ కైలాస నాథరెడ్డి, డాక్టర్‌సేతురామన్, డాక్టర్ సునీల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


అపోలో యూనివర్సిటీ వార్షికోత్సవంలో జ్యోతి వెలిగిస్తున్న డైరెక్టర్, ప్రొఫెసర్ డాక్టర్ వినోద్‌భట్

# సెప్టెంబర్‌లో టెట్ నిర్వహణ

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మరోసారి టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్)ను నిర్వహించనున్నారు. టెట్‌ను నిర్వహించిన అనంతరం ఉపాధ్యాయుల నియామకం కోసం పరీక్షను కూడా నిర్వహించనున్నారు. శుక్రవారం విద్యారంగ సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘం సమావేశం జరిగింది. విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో మంత్రులు టి హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎర్రబెల్లి దయాకరరావు, సత్యవతి రాథోడ్, జగదీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో టెట్‌ను నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిసింది. రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో సుమారు 20వేల వరకు ఉపాధ్యాయుల ఖాళీలు ఉన్నాయి. ఈ ఖాళీలను భర్తీ చేయాలంటే గతంలో టీఎస్‌పీఎస్సీ నిర్వహించినట్టు టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(టీఆర్‌టీ)ని నిర్వహించాలి. అయితే ఉపాధ్యాయ నియామకాలు జరగాలంటే అందుకు టెట్ పరీక్ష తప్పని సరి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో మరోసారి టెట్ పరీక్షను నిర్వహించాలని ఉప సంఘం నిర్ణయించింది. టెట్ పరీక్షను నిర్వహించి.. అనంతరం ఉపాధ్యాయ నియామకం పరీక్షను కూడా ఈ ఏడాది అక్టోబర్ నెలలోనే పూర్తి చేయాల్సి ఉంటుంది. ఎందుకంటే ఈ ఏడాది డిసెంబర్ 11 నాటికి రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు పూర్తి కావాల్సి ఉంది.

అందుకే అక్టోబర్‌లోనే ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. కాబట్టి ఈ లోపుగా టెట్‌ను పూర్తి చేయాలి.. అలాగే.. ఉపాధ్యాయ నియామకంకు సంబంధించి కనీసం నోటిఫిఏషన్‌ను అయినా జారీ చేయాల్సి ఉంటుంది. శుక్రవారం జరిగిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో టెట్ పరీక్షను నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో పరీక్ష నిర్వహణకు పాఠశాల విద్య శాఖ తగిన ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. ఆగస్టులో టెట్ నిర్వహించాలంటే.. గ్రూప్-2తోపాటు గురుకుల ఉపాధ్యాయుల నియామక పరీక్షలకు కేటాయించిన తేదిలు పోగా కేవలం 6 రోజులు మాత్రమే ఖాళీగా ఉన్నాయి.

అలాగే సెప్టెంబర్‌లో జూనియర్ లెక్చరర్ పరీక్షలతోపాటు ఇతర పరీక్షలు పోను 6 రోజులు ఖాళీగా ఉంటున్నాయి. నోటిఫికేషన్‌ను ఇచ్చిన తరువాత రాత పరీక్షకు కనీసం 45 రోజుల సమయం ఉండాలి కాబట్టి.. సెప్టెంబర్‌లో టెట్‌ను నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో సుమారు 15వేల కంటే ఎక్కువ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని భర్తీ చేయాల్సిన అవసరం ఉంది. అయితే ఉపాధ్యాయ నియామకాలను గతంలో టీఎస్‌పీఎస్సీ

### మన ఊరు-మన బడి రెండో విడత పనులు ప్రారంభించాలి
### మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో నిర్ణయం

నిర్వహించినట్టు టీఆర్‌టీ ద్వారా భర్తీ చేస్తారా? లేకపోతే జిల్లా సెలక్షన్ కమిటీ(డీఎస్‌సీ) ద్వారా చేపడతారా? అనేది తేలాల్సి ఉంది. ఏమైనా టెట్ పరీక్ష నిర్వహణ అనంతరం ఉపాధ్యాయ నియామకం పరీక్షను నిర్వహించనున్నారు. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో ఇప్పటి వరకు 3 సార్లు టెట్ పరీక్షను నిర్వహించారు. మొదటి సారి 2016 మే 22న నిర్వహించిన టెట్‌లో పేపర్-1కు 88,661 మంది పరీక్ష రాయగా 48,278 మంది అర్హత సాధించారు. పేపర్-2కు 2,51,906 మంది పరీక్ష రాయగా వారిలో 63,079 మంది అర్హత సాధించారు. అలాగే 2017 జులై 23న నిర్వహించిన టెట్‌లో పేపర్-1కు 98,848 మంది పరీక్ష రాయగా.. 56,708 మంది అర్హత సాధించారు. పేపర్-2కు 2,56,265 మంది పరీక్ష రాస్తే అందులో 45,055 మంది అర్హత సాధించారు. ఇక మూడోసారి గత ఏడాది(2022) జూన్ 12న నిర్వహించిన టెట్ పరీక్షకు పేపర్-1కి 3,18,444 మంది హాజరు కాగా.. వారిలో 1,04,078 మంది అర్హత సాధించారు. ఇక పేపర్-2కి 2,50,897 మంది హాజరైతే వారిలో 1,24,535 మంది అర్హత సాధించారు. ప్రతి 6 నెలలకొకసారి టెట్ పరీక్షను నిర్వహించాల్సి ఉండగా.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తొమ్మిదిన్నర సంవత్సరాలలో కేవలం 3 సార్లు నిర్వహించారు. ఇపుడు నిర్వహించేది 4వ సారి. ఇక మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో మన ఊరు- మన బడి పనులపై కూడా చర్చించినట్టు తెలిసిందే. ఇప్పటికే మొదటి విడతలో పూర్తయిన బడులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని.. అలాగే ఎక్కడైతే పనులు పెండింగ్‌లో ఉన్నాయో వాటిని దసరా నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఇంకా మొదలు కాని పనులకు సంబంధించి టెండర్లను పిలిచేలా చర్యలు తీసుకోవాలని మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో నిర్ణయించినట్టు తెలిసింది. వాటితోపాటు ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులపై కూడా చర్చించినట్టు సమాచారం. ఈ సమస్యలపై ఈనెల 10న హైకోర్టులో విచారణ ఉన్నందున ప్రభుత్వం తరపున వాదనలు పకడ్బందీగా వినిపించి ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతులను ఇప్పించేలా చూడాలని ఉపసంఘంలో కొందరు మంత్రులు కోరినట్టు తెలిసింది. కోర్టుకు అవసరమైన అన్ని విషయాలను సమర్పించి బదలీలు, పదోన్నతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కూడా సమావేశంలో అభిప్రాయం వ్యక్తం అయినట్టు విశ్వసనీయంగా తెలిసింది. విద్యా రంగంలోని ఈ సమస్యలపై మరోసారి ఈ నెల 15 తరువాత ఉపసంఘం సమావేశం కావాలని నిర్ణయించినట్టు సమాచారం.

# ఆర్టీసి బస్సులో అకస్మాత్తుగా మంటలు

## డ్రైవర్ అప్రమత్తతతో ప్రయాణికులకు తప్పిన ముప్పు



**హైదరాబాద్ (అబ్దుల్లాపూర్‌మెట్), జులై 7, ప్రభాతవార్త :** నగర శివారులోని విజయవాడ జాతీయ రహదారిపై గురువారం అర్ధరాత్రి పెను ప్రమాదం తప్పింది. ప్రయాణీకుల కథనం ప్రకారం... కూకట్‌పల్లి డిపోకు చెందిన రాజధాని ఎక్స్‌ప్రెస్ బస్సు గురువారం రాత్రి కూకట్‌పల్లినుండి గుంటూరుకు బయలుదేరే సమయంలో మార్గమధ్యంలోని పెద్ద అంబర్‌పేట ఔటర్ రింగు రోడ్డు వద్ద రాత్రి 11 గంటలకు ఒక హోటల్‌వద్ద బస్సు నిలిపి ప్రయాణీకులు టిఫిన్ చేసారు. తిరిగి బస్సు బయలుదేరే సమయంలో ఒక్కసారిగా బస్సు ముందు భాగంనుండి మంటలు అకస్మాత్తుగా చెలరేగడంతో అప్రమత్తమైన బస్సు డ్రైవర్‌ను బస్సును ఆపి ప్రయాణీకులను కిందికి దింపివేసాడు. అనంతరం మంటలు బస్సు మొత్తం మంటలు వ్యాపించడంతో పూర్తిగా కాలిపోయింది. బస్సులో 11 మంది ప్రయాణీకులు ఉండడంతో పెను ప్రమాదమే తప్పినట్లు అయ్యింది. ఫైర్‌ఇంజన్ వచ్చేలోపే బస్సు పూర్తిగా కాలిపోయింది.

# రైలు కిందపడి ట్రాక్‌మన్ ఆత్మహత్య

**ఘట్‌కేసర్, జులై 7, ప్రభాతవార్త:** అనారోగ్యంతో రైలుకింద పడి రైల్వేఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ మున్సిపల్ ఇడబ్ల్యుఎస్‌కాలనీకి చెందిన గ్యార శంకర్ కుమారుడు రాజేందర్ (37) గురువారం రాత్రి మద్యం తాగి ఇంటి నుంచి బయ టకు వెళ్లి తిరిగి రాలేదు. శుక్రవారం ఉదయం ఘట్‌కేసర్-చర్లపల్లి స్టేషన్ల మధ్య యంనంపేట్ రైల్వేట్రాక్ పక్కన రాజేందర్ మృతదేహం పడిఉండగా ట్రాక్ నిర్వహణ చూస్తున్న గ్యాంగ్‌మెన్ గమనించి రైల్వేపోలీసులకు, అతని కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. ఉదయం 9 గంటల సమయంలో రాజేందర్‌ను గుర్తుతెలియని రైలు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడని తెలిపారు.

# కాంగ్రెస్ 'ఉచిత' పథకాలకు రూ.52వేల కోట్లు కేటాయింపు

## కర్ణాటక బడ్జెట్

బెంగళూరు, జులై 7: కర్ణాటకలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అయిదు హామీలు అతి కీలకమైనవి. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ప్రతి ఇంటికి ప్రతి నెలా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా, ప్రతి మహిళకూ ప్రతినెలా రూ.2వేల నగదు బదిలీ, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 10 కేజీల ఉచిత బియ్యం వంటివి ఇందులో ఉన్నాయి.



ఈ పరిణామాల మధ్య సిద్ధరామయ్య ప్రభుత్వం శుక్రవారం వార్షిక బడ్జెట్‌ను ప్రతిపాదించింది. ఆర్థిక శాఖను పర్యవేక్షిస్తోన్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య బడ్జెట్ ప్రతిపాదనలను సభలో ప్రవేశ పెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన మొదటి పూర్తిస్థాయి బడ్జెట్ ప్రతిపానదలు ఇవి. బడ్జెట్ మొత్తం వ్యయం 3,27,747 కోట్ల రూపాయలుగా అంచనా వేశారు. ఇందులో రెవెన్యూ వ్యయం 2, 50,933 కోట్ల రూపాయలు. మూలధన వ్యయం 54, 374 కోట్ల రూపాయలు, రుణాల చెల్లింపు కింద 22,441 కోట్ల రూపాయలు, అత్యధికంగా విద్యారంగానికి రూ. 37,587 కోట్లను కేటాయించింది. మొత్తం బడ్జెట్‌లో విద్యా రంగానికి కేటాయించిన వాటా 11 శాతం. మహిళా–శిశు సంక్షేమానికి రెండో ప్రాధాన్యతను ఇచ్చింది. దీనికి రూ.24, 166 కోట్లను ఈ వార్షిక బడ్జెట్‌లో ప్రతిపాదించింది. మొత్తం బడ్జెట్ కేటాయింపుల్లో మహిళా శిశు సంక్షేమానికి కేటాయించిన వాటా ఏడుశాతం. ఆరోగ్యం, కుటుంబ సంక్షేమానికి నాలుగు శాతం నిధులను మంజూరు చేసింది. దీని విలువ 14,950 కోట్ల రూపాయలు. ఎన్నికల్లో ఇచ్చిన అయిదు ఉచిత పథకాలను అమలు చేయడానికి ప్రత్యేకంగా రూ.52వేల కోట్లు కేటా యించింది ప్రభుత్వం. ఈ అయిదు ఉచిత పథకాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా కోటి 30 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతాయని ప్రభుత్వం అంచనా వేసింది. వ్యవసాయ రంగానికి సమాన ప్రాధాన్యతను ఇచ్చింది. గతంలో బిజెపి ప్రభుత్వం వ్యవసాయోత్పత్తుల మార్కెటింగ్ (ఎపిఎంసి) యాక్ట్‌లో చేసిన సవరణలను ఉపసంహరిస్తున్నట్లు సిద్ధరామయ్య ప్రకటించారు. శివమొగ్గ, చిక్‌మగళూరు, హాసన్, దక్షిణ కన్నడ, కొడగు, ఉత్తర కన్నడ, ఉడుపి జిల్లాల్లో వ్యవసాయోత్పత్తులను రవాణా చేయడానికి పికప్ వ్యాన్లను కొనుగోలు చేయడానికి ఏడు లక్షల రూపాయల వరకు వడ్డీలేని రుణాన్ని అందచేస్తామన్నారు.



# భయపడేవాడు మోడీయే కాదు!

## అవినీతిపై కఠిన కార్యాచరణ తప్పదు

## చత్తీస్‌గఢ్‌లో ప్రధాని మోడీ

రాయ్‌పూర్,జులై 7: ఛత్తీస్‌ఘర్ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిపై రాజీపడే ప్రశ్నేలేదని ప్రధానిమోడీ అన్నారు. అవినీతిప్రభుత్వంపై చర్యలు తప్పక ఉంటాయనిహెచ్చరించారు. భయపడేవాడు మోడీయే కాదన్నారు. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా ఛత్తీస్‌ఘర్ సంక్షేమం కోసం చర్యలు తీసుకోవడంలో వెనుకంజ వేయబోనని చెప్పారు. ఈ ఏడాది చివరిలో ఈరాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఛత్తీస్‌ఘర్ రాజధాని రాయ్‌పూర్‌లో 7600 కోట్ల విలువైనఅభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భయపడేవాడు మోడీయే కాదని చెప్పారు. కాంగ్రెస్ ఎంత గట్టిగా ప్రయత్నించినప్పటికీ తాను ఛత్తీస్‌ఘర్ సంక్షేమానికి చర్యలు చేపట్టడంలో వెనుకాడే ప్రశ్నేలేదన్నారు. ఛత్తీస్‌ఘర్‌లో కాంగ్రెస్ పెట్టిన పెట్టుబడులకు రెట్టింపు తాము పెట్టామని చెప్పారు. పేదలకు కాంగ్రెస్ శతృవు అని ఛత్తీస్‌ఘర్ ప్రభుత్వం మారాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆ రాష్ట్రంలో ఆ గాలి వీస్తోందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని ఓ పంజా అంటే పరోక్షంగా హస్తం పేరు ప్రస్తావిస్తూ అడ్డుకుంటున్నదని దుయ్యబట్టారు. ఇది కాంగ్రెస్ పంజా అని ప్రజల హక్కులను లాక్కుంటున్నదని ఆరోపించారు. రాష్ట్రాన్ని దోచుకుని నాశనం చేయాలని ఈపంజా సంకల్పించిందని చెప్పారు. ఛత్తీస్‌ఘర్ ముఖ్యమంత్రి భూపేష్ భాగెల్ సమక్షంలోనే మోడీ ఈ ఆరోపణలుచేసారు. ఈ కొత్త ప్రాజెక్టులవల్ల ఉద్యోగావకాశాలు పెరుగుతాయని ప్రజల జీవితాలు మెరుగు పడతాయని మోడీ తెలిపారు. గిరిజన ప్రాబల్య ప్రాంతాల్లో సదుపాయాలు అభివృద్ధి ప్రస్థానం కొత్తపుంతలు తొక్కుతున్న దన్నారు. రాష్ట్రంలోని అంటాగఢ్ రాయ్‌పూర్ మద్య నడిచే కొత్త ౖలును మోడీ వర్చువల్ విధానంలో జెండా ఊపి ప్రారం భించారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకం లబ్దిదారులకు కార్డులు పంపిణీ చేసారు. మోడీ కార్యక్రమానికి వస్తూ బస్సు ప్రమాదానికి గురయి మరణించిన ముగ్గురికీ ప్రధాని తొలుత సంతాపం ప్రకటించారు. గాయపడినవారు సత్వరమే కోలుకోవాలని ఆకాక్షించారు. వారిచికిత్సకు సహకరిస్తామన్నారు. ముఖ్యమంత్రిభూపేష్ భాగెల్ అంతకు ముందు మోడీకి కొన్ని బహుమతులు అందచేసారు. ప్రపంచంలోనే గీతాప్రెస్ ఒక సంస్థ కాదని నమ్మిన సిద్ధాంతాల కోసం జీవిస్తున్న ఏకైక ముద్రణాలయమని గీతాప్రెస్‌ను ముఖ్యమంత్రి అభినందించారు. లక్నోలో జరిగిన గీతాప్రెస్ కార్యక్రమంలో పాల్గొన్న మోడీ గీతాప్రెస్ అనేది కేవలం ప్రింటింగ్‌ప్రెస్ మాత్రమే కాదని, కోట్లాది ప్రజలకు దేవాలయమని అన్నారు. ప్రెస్‌పేరులో గీత ఉందని, గీతకోసమే పనిచేస్తోందని ప్రశంసించారు. గీతాప్రెస్ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని శుక్రవారం పాల్గొన్నారు. గీతాప్రెస్ నేపాలి భాషలో అనువదించిన శివపురాణం, మహా శివపురాణం పుస్తకాలను ఈసందర్భంగా ఆవిష్కరించారు. యుపి ముఖ్యమంత్రియోగి ఆదిత్యనాథ్‌కూడా ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధానమంత్రి సారథ్యంలోని జ్యూరీ ఇటీవలే 2021 సంవత్సరానికిగాను గీతాప్రెస్‌కు గాంధీ శాంతిబహుమతిని ప్రకటించింది. ఈ బహుమతికింద కోటిరూపాయల నగదు, మెమెంటో ప్రధానం ఉంటుంది. అయితే విరాళాలు తీసుకోవడం తమ సాంప్రదాయం కాదని కోటిరూపాయల నగదుపురస్కారాన్ని తాము అంగీకరించడంలేదని గీతాప్రెస్ సున్నితంగా తిరస్కరించింది. యుపి పర్యటనలో భాగంగా ప్రధాని తన నియోజకవర్గం వారణాసిలోనూ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గోరఖ్‌పూర్ రైల్వేస్టేషన్ నుంచి లక్నో, జోధ్‌పూర్ అహ్మదాబాద్ వందేభారత్ రైళ్లను ప్రారంభించారు. 498 కోట్ల వ్యయంతో గోరఖ్‌పూర్ రైల్వేస్టేషన్ రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసారు. వివిధ ప్రాజెక్టులను జాతికి అంకితం చేసారు.

# పాకిస్థాన్‌లో మళ్లీ భారీ వరదలు!

ఇస్లామాబాద్, జులై7: పాకిస్థాన్‌లో గతేడాది వచ్చిన వరదల నష్టాన్ని ఇంకా మరిచిపోకముందే ఈ యేడాది మరోసారి ఉపద్రవం ముంచుకొచ్చింది. తాజాగా రుతుపవనాల కారణంగా పాక్‌ను భారీ వరదలు ముంచెత్తాయి. దీనికి తోడు పలు చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. ఇప్పటి వరకు 50 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. జూన్ 25 నుంచి రుతుపవనాల కారణంగా భారీగా వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 50 మంది మృతి చెందారు. మరో 87 మందది తీవ్రంగా గాయపడ్డారు అని పాక్ జాతీయ విపత్తు నిర్వహణ విభాగం అధికారి వెల్లడించారు.



ఈసారి వరదల్లో ఇప్పటి వరకు తూర్పు పంజాబ్ ప్రావిన్స్‌లో అత్యధిక మరణాలు సంభవించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. వీరిలో అత్యధిక మంది కరెంట్ షాక్, భవనాలు కూలి చనిపోయారు. వాయవ్య పాకిస్థాన్‌లోని షాంగ్ల జిల్లాలో కొండచరియలు విరిగిపడి పలువురు మృతి చెందారు. 8 మంది చిన్నారుల మృతదేహాలను వెలికితీశారు. గాలింపు చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. లాహోర్ నగరంలో రికార్డు స్థాయిలో వర్షం పడింది. ఫలితంగా రోడ్లు జలాశయాలను తలపించాయి. నగరంలో 35 శాతం ఇళ్లకు విద్యుత్తు, నీటి సరఫరా నిలిచిపోయింది. రానున్న రోజుల్లో మరింత భారీగా వర్షపాతం నమోదవుతుందని, పంజాబ్‌లోని లోతట్టు ప్రాంతాల్లో వరదలు వస్తాయని ఆ దేశ వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను భారీ సంఖ్యలో తరలిస్తున్నారు. గతేడాది వచ్చిన వరదల్లో మూడోవంతు పాకిస్తాన్ నీటిలో కొన్ని నెలలపాటు ఉండిపోయిందది. దాదాపు 1,700 మంది ఈ వరదల్లో ప్రాణాలు కోల్పోయారు. సుమారు 28 బిలియన్ డాలర్ల ఆస్తినష్టం జరిగిందని గణాంకాలు వెల్లడించాయి. నాటి విపత్తులో దెబ్బతిన్న ప్రాంతాల పునర్‌నిర్మాణంకు 2,10 యేళ్ల సమయం పడుతుందని భావిస్తున్నారు. ఆ వరదల వల్ల దేశంలో పేదరికం 5 శాతం పెరిగిందని, దాదాపు 90 లక్షల నుంచి 1.20 కోట్ల మంది దారిద్ర్యరేఖ దిగువకు చేరారని లెక్కలు చెబుతున్నాయి. 18,20 లక్షల మంది ఉపాధి కోల్పోయారని పోస్ట్ డిజాస్టర్ నీడ్స్ అసెస్‌మెంట్ నివేదిక వెల్లడించింది.

# సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకొని డిఐజి ఆత్మహత్య

కోయంబత్తూర్, జులై 7: సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకొని తమిళనాడుకు చెందిన పోలీస్ ఉన్నతాధికారి ఒకరు ఆత్మహత్య చేసుకున్నారు. డిఐజి ర్యాంకుకు చెందిన ఆయన శుక్రవారం తన నివాసంలోనే ప్రాణాలు తీసుకున్నారు. ప్రాథమిక వివరాల ప్రకారం, సి.విజయ్ కుమార్ కోయంబత్తూర్ సర్కిల్‌లో డిఐజి హోదాలో పనిచేస్తున్నారు. ఆ నగరానికి చెందిన రెడ్‌ఫీల్డ్స్‌లోని క్వార్టర్స్‌లో తన కుటుంబంతో కలిసి ఆయన నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం ఆరు గంటల సమయంలో తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకొని ప్రాణాలు తీసుకున్నారని సమాచారం. తీవ్ర ఒత్తిడే ఆయన మరణానికి కారణమని తెలుస్తోంది. పోస్ట్‌మార్టం నిమిత్తం కోయంబత్తూర్ మెడికల్ కాలేజ్ హాస్పిటల్‌కు మృతదేహాన్ని తరలించారు.

గత యేడాది చివరి నుంచి విజయ్ కుమార్ డిఐజి హోదాలో పనిచేస్తున్నారు. ఆయన 2009 బ్యాచ్‌కు చెందిన ఐపిఎస్ అధికారి. ఆయన కాంచీపురం, కడలూరు, నాగపట్టణం, తిరువూరు జిల్లాల్లో ఎస్పీగా పనిచేశారు.

# ఇకపై గస్తీకోసం పోలీస్ డ్రోన్లు

## దేశంలోనే తొలిసారిగా చెన్నైలో ప్రారంభం



చెన్నై, జులై7: పోలీసుల అస్త్రాల్లోకి తాజాగా అధునాతన డ్రోన్లు చేరాయి. నగరంలోని అడయార్‌లోని బెసెంట్‌నగర్ అవెన్యూలో డ్రోన్ పోలీస్ యూనిట్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఇందుకు రూ.3.6 కోట్లు ఖర్చు పెట్టారు. ఈ తరహా ప్రయోగం దేశ పోలీసింగ్‌లోనే తొలిసారి. ఈ కేంద్రంలో తొమ్మిది అధునాతన డ్రోన్లున్నాయి. ఇవన్నీ 24 గంటలూ సేవలు అందించనున్నాయి. వాటిని ఎగరవేయడానికి, చాకచక్యంగా వినియోగించడానికి అక్కడి పోలీసులకు శిక్షణ ఇచ్చారు. డ్రోన్లు అందించే సమాచారాన్ని విశ్లేషించేందుకు ఈ కేంద్రంలో కంప్యూటర్లు, ఇతర కంట్రోల్ వ్యవస్థ సిద్ధం చేశారు. తీవ్రత ఎక్కువ ఉన్న ఘటనలు, భారీ ర్యాలీలు, ఆందోళనలు, ఇతర ప్రత్యేక సందర్భాల్లో సేవలందించేందుకు వీలుగా ఈ యూనిట్ పనిచేస్తోంది. అన్ని సందర్భాలకు వినియోగించేవి 6 డ్రోన్లతో పాటు హెవీ లిఫ్ట్ మల్టీ రోటర్ డ్రోన్ ఒకటి, సర్వేలు నిర్వహించే లాంగ్‌రేంజ్ సర్వే వింగ్ ప్లేన్ అందుబాటులోకి వచ్చాయి. అన్ని డ్రోన్లకు కృత్రిమ మేధ సాంకేతికత జోడించారు. దీంతో డాటాను ఆటోమేటిక్‌గా పోలీసులకు పంపించే ఏర్పాట్లు ఉంటటాయి. ప్రత్యే ఉత్సవాలు, ర్యాలీలు, ఇతర ఆందోళనలు జరిగినప్పుడు అక్కడికొచ్చిన జనాలు ఎంత మందది ఉన్నారు అంచనా వేయడానికి ఈ సాంకేతికతను వాడనున్నారు. నింగిలోకి ఎగురతూనే అనుమానితుల వాహనాల నంబర్ ప్లేట్లను గుర్తించి, ఆ వివరాలను కంట్రోల్ రూమ్‌కు పంపేలా ఆటోమేటిక్ నంబర్‌ప్లేట్ రికగ్నైషన్ కెమెరాల్ని అమర్చారు.

చోరీకి గురైన వాహనాల్ని కూడా ఇవి పట్టేస్తాయి. కంట్రోల్‌రూమ్ నుంచి నిందితుల ఫొటోలల్ని సైతం ఈ డ్రోన్లకు అనుసంధానిస్తున్నారు. ఫేస్ డిటెక్షన్ సాంకేతికతతో వారిని పట్టుకునేందుకు వీలుంటుంది. నేరస్థుల్ని వెంటాడి పట్టుకోవడంలో వీటటిఎని వినియోగించేలా మరిన్ని ప్రయోగాలు చేస్తున్నారు. హెవీ లిఫ్ట్ డ్రోన్‌తో విపత్తుల సమయంలో బాధితుల్ని రక్షించేందుకు వీలుగా అమరికలున్నాయి. వీటటికున్న అధునాతన కెమెరాలతో బాధితుల్ని గుర్తించి అక్కడిని డ్రోన్ వెళ్లి, వారిని రక్షించేలా వీటిలో సామర్థ్యాఎన్ని పెంచారు. సముద్రంలో మునుగుతున్న వారి కోసం ప్రత్యేక జాకెట్లను కూడా వీటితోనే చేరవేయనున్నారు. రాత్రి సమయాల్లో సైతం ఇవవి సేవలందించేలా ఏర్పాట్లున్నాయి.

# బ్రిజ్‌భూషణ్‌కు కోర్టు సమన్లు

న్యూఢిల్లీ,జులై 7: బిజెపి ఎంపి భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ సింగ్‌పై మహిళా రెజ్లర్లు పెట్టిన లైంగిక వేధింపులకేసులో కీలకపరిణామం చోటుచేసుకుంది. ఈకేసులో ఆయనకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూకోర్టు సమన్లు జారీచేసింది. విచారణ నిమిత్తం జులై 18న న్యాయస్థానం ఎదుట హాజరుకావాలని కోర్టు ఆయనను ఆదేశించింది. ఈ కేసులో నిందితుడిపై విచారణ జరిపేందుకు తగిన ఆధారాలున్నాయని న్యాయస్థానం ఈ సంద ర్భంగా వెల్లడించింది.



బ్రిజ్ భూషణ్‌తో పాటు సస్పెన్షన్ వేటుకు గురైన రెజ్లింగ్ సమాఖ్య అసిస్టెంట్ సెక్రటరీ వినోద్ తోమర్‌కు కూడా కోర్టు సమన్లు జారీ చేసింది. బ్రిజ్‌భూషణ్‌పై లైంగిక అరోపణలుచేసిన రెజ్లర్లు ఢిల్లీలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈక్రమంలోనే ఆయనపై ఢిల్లీపోలీసులు కేసునమోదు చేసారు. ఆరుగురు మహిళా రెజ్లర్లతో మొదటి ఎఫ్ఐఆర్ మరో మైనర్ రెజ్లర్ తండ్రి ఫిర్యాదుతో రెండో ఎఫ్ఐఆర్ ఏప్రిల్ 28న దాఖలయింది. మైనర్‌తండ్రి పెట్టిన కేసుకు బాధితురాలి వయసుపై అనుమానాలు వ్యక్తం అయ్యాయి. ఈ క్రమంలోనే బ్రిజ్‌భూషణ్‌పై ఛార్జిషీట్‌దాఖలుచేసిన పోలీసులు ఆనపై నమోదయిన పోక్సో కేసును తొలగించాలని కోరుతూ కోర్టులో మరో నివేదికను సమర్పించారు. ఈ పోక్సోకేసుపై ప్రస్తుతం కేసు విచారణ జరుగుతోంది. వేధింపులపై ఢిల్లీపోలీసులు రెండు ఎఫ్ఐఆర్‌లతోపాటు పది ఫిర్యాదులను నమోదుచేసారు. మహిళా రెజ్లర్లను అనుచితంగా తాకడం, వారిఛాతీపై చేయి వేయడం నడుముభాగాన్ని చేతితో తడమడం లాంటివి చేసేవారని రెజ్లర్లు ఆరోపించారు. లైంగిక ఆరోపణల నేపథ్యంలో బ్రిజ్‌భూషణ్‌ను రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షపదవి నుంచి తప్పించి సమాఖ్య వ్యవహారాలను ఆడ్‌హాక్ కమిటీ నిర్వహిస్తోంది. దీనితో సమాఖ్యకు జులై 11న ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. అయితే దీనిపై గువాహాతి హైకోర్టు స్టే విధించడంతో ఆ ఎన్నికలు మరోసారి నిలిచిపోయాయి.

# దెయ్యం చెప్పిందని భార్యను హత్యచేసి మెదడు తినేసిన శాడిస్టు భర్త

మెక్సికోసిటీ, జులై 7: దెయ్యం చెప్పిందని మూఢనమ్మకంతో తనభార్యను ముక్కలుగా హత్యచేయడంతో పాటు ఆమె మెదడును బయటికి తీసి తినేసిన కిరాతక భర్త ఉదంతాన్ని మెక్సికో పోలీసులు గుర్తించి అరెస్టుచేసారు. ఇదంతా ఒక మాజీ ప్రేయసి ప్రియుడిమధ్య జరిగిన వివాదానికి కారణంగాజరిగినట్లు పోలీసులు గుర్తించారు. భార్య శరీరాన్ని ముక్కలుచేయడంతోపాటు ఆమె మెదడును తొలగించి ఆర్తిగా భోజనంచేసినట్లు తినేశాడు. నిందితుడు డ్రగ్స్, మధ్యపానానికి అలవాటు పడటంతో ఈ ఘాతుకానికి తెగబడినట్లుచెపుతున్నారు. ముక్కలుగాచేసి బాధితురాలి మృతదేహం భాగాలుపడేసిన ప్రాంతాలను గుర్తించిన పోలీసులు వాటిని వెలికితీసి నిందితుడిని ప్రశ్నిస్తే దెయ్యం చెప్పిందని భార్యను హత్యచేసి మెదడును తినేసానని స్వయంగా ఒప్పుకోవడం నిందితుడి మానసిక స్థితికి పరాకాష్ట అని చెప్పాలి. మెక్సికో నగరంలోని ప్యూబ్లా నగరంలో నివసించే 32 ఏళ్ల అల్వారోను నిందితుడిగా తేల్చినపోలీసులు విచారణలో నిందితుడు నేరం అంగీకరించినట్లు తెలిపాడు. 38 ఏళ్ల మరియా మైంట్ సెరాట్ అని మాస్ మోంటియెల్‌కు పెళ్లియి ఏడాదికూడా కాలేదని కుటుంబసభ్యులు వెల్లడించారు. అయితే మారియాకు అప్పటికే పెళ్లయి ఐదుగురు పిల్లలు న్నట్లు తెలిపారు. 23 ఏళ్లనుంచి 12ఏళ్లమధ్యవయసు పిల్లలున్నట్లు వెల్లడించారు. అల్వారో మళ్లీ వివాహంచేసున్నట్లు తెలిపారు. హత్యచేసిన సమయంలో అల్వారో డ్రగ్స్ తీసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. శాంటా ముర్టే అనే దెయ్యం ఆదేశాలమేరకు తనభార్య మరియాను హత్య చేసానన్నాడు. హత్యతర్వాత ఆమె శరీరాన్ని ముక్కలచేసి అనంతరం మరియా మెదడును తీసి తిన్నట్లు చెప్పాడు. ఆతర్వాత శరీరభాగాలను సంచుల్లోనింపి తన ఇంటి వెనుక ఉన్న అటవీప్రాంతంలోని లోయలో పడేసినట్లు పోలీసులకు వివరించాడు. అయితే భార్యనుచంపిన విషయాన్ని ఆమె కుమార్తెల్లో ఒకరికిఫోన్‌చేసి చెప్పానని మరియా తల్లి మరియా లీసియా మోనిటెల్ సెర్రాన్ వెల్లడించారు. మరియాను చంపి ప్లాస్టిక్‌సంచుల్లోనింపి ఉంచానని, వచ్చి తీసుకెళ్లాలని తనకు చెప్పాడని ఆమె పోలీసులకు తెలిపింది. కిరాతకంగా సుత్తి కొడవలిలోహత్యచేసాడని మరియా తల్లి ఆరోపించారు. మరియా సంతానంలో ఇద్దరుచిన్నపిల్లలు మాత్రమే తమతో ఉంటారని, మిగిలినవారు వేరుగా ఉంటారన్నాడు. కుమార్తెలు స్నానంచేస్తుండగా చాటుగా చూసేవాడని, అసభ్యంగా ప్రవర్తించేవాడని తెలిపారు. తన కుమార్తెకు ఇవన్నీ తెలిసి అల్వారోను దూరంపెట్టిందన్నారు. అల్వారో ఒక బిల్డర్ అని ఆతడు మద్యం డ్రగ్స్‌కు బానిసయి ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తెలిపారు. అల్వారో దెయ్యానికి సంబంధించిన పోస్టులు సోషల్ మీడియాల్లో పెట్టేవాడని పోలీసులు గుర్తించారు.



# పెద్దవయసు సాకుగా చూపి సానుభూతి

## పవార్ మద్దతుదారులకు ఫడ్నవిస్ కౌంటర్

ముంబయి, జులై 7: ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్ వయోభారాన్ని చూపించి ఆయన మద్దతుదారులు సానుభూతి పొందాలనిచూస్తున్నారని మహారాష్ట్ర డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ పేర్కొన్నారు. బహుశా ఆయన వందేళ్లవరకూ జీవించే అవకాశంఉంది. ఆయన కోరుకున్నంతకాలం రాజకీయాల్లో కొనసాగవచ్చని, అయితే కొందరు ఆయన మద్దతుదారులు మాత్రం ఆయనకున్న పెద్దవయసును సాకుగా చూపించి సానుభూతి పొందాలని విఫలయత్నంచేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండేతో కలిసి ఆయన మీడియాతోమాట్లాడుతూ ఎన్సీపీచీలికలపై తొలిసారి సమగ్రంగా మాట్లాడారు. మహారాష్ట్ర ఎన్సీపీలో చీలికలు రావడం, దీనితో ఆయన అన్న కొడుకు అజిత్‌పవార్ బాబాయ్‌పై తిరుగుబాటుచేసి 29 మంది ఎమ్మెలేనయలతోకలిసి వెళ్లి ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వంలో చేరడం, ఆయనడిప్యూటి సిఎంగాను, తొమ్మిది కేబినెట్‌పదవులు కూడా దక్కించుకోగలిగారు. అలాగే ప్రఫుల్‌పటేల్‌కు కేంద్ర మంత్రి పదవిని కూడా బిజెపి హైకమాండ్ ఆశలుచూపించింది. 83 ఏళ్ల వయసులో ఇక మీరు విశ్రాంతి తీసుకోండి నాకు ముఖ్యమంత్రి కావాలన్న లక్ష్యం ఉంది. ఇంకా మీకు రాజకీయాలెందుకు? అంటూ అజిత్‌పవార్ బాబాయ్‌పై చేసిన విమర్శలకు శరద్‌పవార్‌కుమార్తె ఘాటుగానే స్పందించింది.


# అనంత పద్మనాభుడి కంటే పూరీ జగన్నాథుడి వద్ద అపార సంపద

భువనేశ్వర్, జులై7: ఒడిశాలోని పూరీ జగన్నాథ ఆలయంలోని రత్నభాండార్ గత 45 ఏళ్లుగా చర్చ నడుస్తోన్న విషయం తెలిసిందే. గతంలో రాజులు, భక్తులు స్వామివారికి సమర్పించిన అనేక బంగారు, వజ్ర వైఢూర్యాలు, రత్నాభరణాలు ఉన్నాయని వీటి విలువ వెలకట్టలేనిదని అంచనా. చివరిసారిగా ఆలయంలోని రత్నభాండార్ 1978లో తెరిచారు. అప్పటి నుంచి ఇది మిస్టరీగానే కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో రత్నభాండార్ తెరిచి , ఆస్తులను లెక్కించాలని కోరుతూ జూన్ 30 ఒడిశా హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు అఫిడవిట్ దాఖలు చేయాలని జగన్నాథ ఆలయ యంత్రాంగానికి జులై 5న నోటీసులు జారీ చేసింది. దీనిపై జగన్నాథ్ ఆలయ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ రంజన్ కుమార్‌దాస్ మాట్లాడుతూ హైకోర్టు నోటిసుపై స్పందన తెలియజేస్తామని అన్నారు. ఇదిలా ఉండగా జగన్నాథ ఆలయ చట్టం 1955 ప్రకారం రత్నభాండార్‌ను ప్రతి మూడేళ్లకు ఒకసారి తెరిచి సంపద లెక్కించాలి. కానీ అలా జరగడంలేదు. 1926,1978లో ఒకసారి ఖజానాను తెరిచి స్వామివారి సంపదను పరిశీలించారు. అప్పటి నుంచి గత 45 ఏళ్లుగా రత్నభాండార్ తలుపులు తెరుచుకోలేదు. కానీ అయిదేళ్ల కిందట 2018లో ఒడిశా ప్రభుత్వం రత్న భాండార్‌ను తెరవడానికి ప్రయత్నించింది. కానీ రత్న భాండార్ తాళాలు మాయం కావడంతో అవి ఫలించలేదు. ఈ అంశంపై మే నెలలోనే సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలన్నీ బయట పెట్టాలని డూప్లికేట్ తాళాలతో గదిని తెరవాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. కాగా, జగన్నాథ ఆలయ రత్నభాండార్‌లోని 7 గదుల్లో స్వామికి సంబంధించిన విలువైన ఆభరణాలు, వజ్రవైఢూర్యాలు ఎన్నో ఉన్నాయి. శతాబ్దాలుగా అనేక మంది రాజులు, భక్తులు స్వామివారికి భక్తితో సమర్పించిన కానుకలను ఒక్కసారి లెక్కించి, తిరిగి భద్రపరచాలని 1984లో అప్పటి దేవాలయ అధికారులు భావించారు. ఇందులో భాగంగా మొదటి మూడు గదులను తెరచి సంపదను లెక్కించి, తర్వాత నాలుగో గది దగ్గరకు వచ్చేసరికా అక్కడ నుంచి సర్పాలు బుసలుకొడుతున్న శబ్దాలు వినిపించాయి. దీంతో మిగతా గదులను తెరవకుండా లెక్కింపు అసంపూర్ణంగా నిలిచిపోయింది. అయితే రత్నభండార్‌ను తెరవడంపై కొందరు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ గదులను తెరిస్తే అరిష్టమంటూ వాదిస్తున్నారు. నాగబంధం ఉందనే కారణంతోనే 2011లో అనంతపద్మనాబుడి ఆలయం ఆరో గదిని తెరవలేదు. పద్మనాభస్వామి ఆలయం మాదిరిగా అపార సంపదలు ఇక్కడ కూడా వెలుగుచూసినా ఆశ్చర్యపడనక్కర్లేదని కొందరు అంటున్నారు.




# కేరళలో అరుదైన బ్రెయిన్ ఇన్ఫెక్షన్ భయం

## సోకితే ప్రాణాంతకమే!



తిరువనంతపురం, జులై7: కేరళలో అరుదైన బ్రెయిన్ ఇన్ఫెక్షన్ భయాందోళనకు గురిచేస్తోంది. ఈ వ్యాధి కారణంగా రాష్ట్రంలో ఓ 15 ఏళ్ల బాలుడు మృతిచెందాడు. దీంతో అప్రమత్తమైన ఆరోగ్య యంత్రాంగం కలుషిత నీటిలో స్నానాలు చేయద్దంటూ ప్రజలను హెచ్చరించింది. అలప్పుళ జిల్లా పనవల్లికి చెందిన 15 ఏళ్ల బాలుడు ప్రైమరి అమీబిక్ మెనింజోఎన్‌సైఫలిటిస్ అనే అరుదైన వ్యాధితో ఇటీవల మృతి చెందాడు. ఈ వ్యాధి కారణంగా గతంలో కేరళలో అయిదు మరణాలు చోటుచేసుకున్నాయి. రాష్ట్రఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ వెల్లడించారు. 2016లో అలప్పుళలో ఒకరు ఈ వ్యాధితో మృతిచెందగా 2019లో మలప్పురంలో ఒకటి. 2020లో కోజికోడ్, మలప్పురంలో రెండు, 2022లో త్రిశూల్‌లో ఒక మరణం నమోదైనట్లు తెలిపారు. ఇప్పటివరకు ఈ వ్యాధి సోకినవారంతా ప్రాణాలు కోల్పోయారని, మరణాల రేటు 100 శాతంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. కలుషిత నీటిలో స్వేచ్ఛగా సంచరించే అమీబా కారణంగా ఈ వ్యాధి సోకుతుంది. మెదడుకు ఇన్ఫెక్షన్ సోకుతుంది. అమెరికాకు చెందిన సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ తెలిపిన వివరాల ప్రకారం ఈ జివి ముక్కు ద్వారా లోనికి ప్రవేశించి మెదడు వద్దకు చేరుకుంటుంది. దానిని ఆహారంగా భావించి అక్కడి కీలక ప్రాంతాలపై దాడి చేస్తుంది. తద్వారా నాడీ వ్యవస్థ దెబ్బతింటుంది. దాంతో పిఎమ్ సమస్య తలెత్తుతుంది. తీవ్రమైన భరించలేని తలనొప్పి ఈ ఇన్ఫెక్షన్ మొదటి లక్షణం. అనంతరం మానసిక సంతులత దెబ్బతినడం, భ్రాంతికి గురవడం తదితర అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి. గతంలో దక్షిణాఫ్రికాలోనూ ఈ ఇన్ఫెక్షన్ వెలుగుచూసింది. అయితే ఇది అంటువ్యాధి కాదని వైద్యులు చెప్పడం కాస్త ఊరట కలిగించే విషయం. దీనికి ప్రభావంతమైన ఔషధం అందుబాటులో లేదు. ఇప్పటికే ఉన్న కొన్ని రకాల ఔషధాల సమ్మేళనాలతో వైద్యం చేస్తారని సిడిసి వివరించింది. ఈ నేపథ్యంలో వ్యాధి తీవ్రత దృష్ట్యా రాష్ట్ర వైద్యారోగ్యశాఖ అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. కలుషిత నీటిలో స్నానాలు చేయవద్దని హెచ్చరించారు.

# పోర్న్‌సైట్‌లపై త్రిపుర అసెంబ్లీలో రగడ

అగర్తల,జులై 7: మానవ హారాలు తోపులాటలు, బల్లలమీదకు ఎక్కడం వంటిచేఉష్టలు నినాదాలతో శుక్రవారం త్రిపుర అసెంబ్లీ దద్దరిల్లింది. విపక్షనేతలు వ్యవహరించిన తీరుతో రసాభాసగా మారిపోయింది. సభా కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. దాంతో స్పీకర్ ఒకరోజుపాటు ఐదుగురుసభ్యులను సస్పెండ్‌చేసారు. గతంలో సభలో బిజెపి ఎమ్మెల్యే ఒకరు అశ్లీల దృశ్యాలుచూస్తూ పట్టుబడిన ఘటనే తాజాపరిస్థితిక ఆమూలం అయింది. ఈ ఏడాదిమార్చిలో బిజెపి ఎమ్మెల్యే జాదవ్‌లాల్‌నాథ్ అసెంబ్లీలో అశ్లీల దృశ్యాలుచూస్తూ అడ్డంగా దొరికిపోయారు.



రాష్ట్ర బడ్జెట్‌గురించి చర్చిస్తుంటే ఆయన మాత్రం అభనయంతర విడియోలు వీక్షించారు. ఆయన వెనక కూర్చున్న వ్యక్తి ఒకరు ఈ తీరును చిత్రీకరించారు. దాంతో ఆయన వ్యవహారం వైరల్ అవడమే కాకుండా తీవ్ర విమర్శలకు దారితీసింది. తాజాగా బడ్జెట్ సెషన్ ప్రారంభం కాగానే కాంగ్రెస్, త్రిపామోథాపార్టీకి చెందిన ఎమ్మెల్యేలు జాదవ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేసారు. మరికొంతమంది సభను గంగాజలం చల్లి శుద్ధిచేసేప్రయత్నంచేసారు. అలాగే ఆ విడియోలపై చర్చించాలంటూ ప్రతిపక్షనేత అనిమేష్ దేబ్‌వర్మ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టగా స్పీకర్ దానిని తిరస్కరించారు. ఇవన్నీ కలిసి సభలో తీవ్ర నిరసనలకు కారణం అయ్యాయి. దాంతో విపక్ష ఎమ్మెల్యేలు వెల్‌లోకి దూసుకురావడం మానవ హారాలుగా ఏర్పడటం బల్లలపైల నడవడం వంటి చర్యలకు పాల్పడ్డారు. ఈ క్రమంలోనే స్పీకర్ ఐదుగురు ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ వేటు వేసారు. ఈ చర్యను నిరసిస్తూ జాదవ్‌పై చర్యలు తీసుకోవాలంటూ ప్రతిపక్ష పార్టీ సభ్యులంతా సభనుంచి వాకౌట్‌చేసారు. కొద్దిగంటల తర్వాత ఐదుగురుసభ్యులపై తీసుకున్న క్రమశిక్షణా చర్యలను స్పీకర్ ఎత్తివేసారు. ఇదిలా ఉంటే తనపై వచ్చిన ఆరోపణలకు జాదవ్ గతంలో వివరణ ఇచ్చారు. సభలో ఉండగా మొదట తనకు ఫోన్‌కాల్ వచ్చిందని ఆ తర్వాత దానంతట అదే పోర్న్‌సైట్ ఓపెన్ అయిందన్నారు. ఆ దృశ్యాలను గుర్తించిన వెంటనే ఆ సైట్‌నుమూసివేసానని యాదవ్ చెప్పుకొచ్చారు.

# పరువునష్టం కేసులో రాహుల్‌కు చుక్కెదురు

## స్టే పిటిషన్‌ను కొట్టివేసిన గుజరాత్ హైకోర్టు

గాంధీనగర్, జులై 7: మోడీ ఇంటిపేరుపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన పరువునష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఎదురుదెబ్బ తగిలింది. తనకు విధించిన రెండేళ్ల శిక్షను నిలిపివేయాలంటూ వేసిన స్టే పిటిషన్‌ను గుజరాత్ హైకోర్టు కొట్టేసింది. ఈ కేసులో సెషన్స్ కోర్టు ఇచ్చిన తీర్పును ఉన్నత న్యాయస్థాయం సమర్ధించింది. రాహుల్ ఇప్పటికే దేశవ్యాప్తంగా 10 కేసులను ఎదుర్కొంటున్నారు. ఇక ఈ కేసులో ఆయనకు కిందికోర్టు శిక్ష విధించడం సరైనదే. న్యాయపరమైనదే. ఈ శిక్షను నిలిపివేసేందుకు ఎలాంటి కారణాలు కనిపించట్లేదు. అందుకే పిటిషనర్ అభ్యర్ధనను కొట్టివేస్తున్నాం అని జస్టిస్ హేమంత్ ప్రచక్ తీర్పు వెలువరించారు.



జైలు శిక్షపై స్టే ఇవ్వకపోవడంతో రాహుల్‌పై అనర్హత వేటు కొనసాగుతుంది. వచ్చే యేడాది లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గుజరాత్ హైకోర్టు తీర్పు కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బే. అయితే ఈకేసులో రాహుల్ ఇప్పుడే జైలుకు వెళ్లే అవకాశం లేన్నట్లు తెలుస్తోంది. శిక్ష అమలును హోల్డ్ చేస్తూ గతంలో న్యాయస్థానం ఆయనకు కాస్త ఊరటనిచ్చింది. కాగా గుజరాత్ హైకోర్టు తీర్పుపై రాహుల్ గాంధీ సుప్రీంకోర్టుకు వెళ్లనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. దొంగలందరికీ మోడీ అనే ఇంటిపేరే ఎందుకు ఉంటుందో? అంటూ 2019 లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా కర్ణాటకలోని కోలార్‌లో రాహుల్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన విషయం విదితమే.

# వన్డేప్రపంచకప్‌లో ఎక్కడైనా ఆడేందుకు మేం సిద్ధమే!

## పాక్ కెప్టెన్ బాబర్ అజమ్



**కరాచి:** భారత్ వేదికగాజరిగే వన్డేప్రపంచకప్‌లో ఎక్కడైనా ఆడేందుకు సిద్ధమేనని పాకిస్థాన్‌క్రికెట్‌జట్టు కెప్టెన్ బాబర్ ఆజమ్ వెల్లడించాడు. అక్టోబరు ఐదునుంచి వరల్డ్‌కప్‌ప్రారంభం కానుంది. భారత్‌లోని కొన్ని మైదానాల్లోఆడేందుకు పాకిస్థాన్ తొలుత అంగీకరించలేదని, వేదికలను మార్చాలని డిమాండ్‌చేసినట్లు వార్తలొచ్చాయి ఈక్రమంలో పాక్ కెప్టెన్‌ప్రకటనతో ఆ విషయంలో స్పష్టత వచ్చేసింది. భారత్ వేదికగా ఇరుదేశాలు తలపడనున్న క్రమంలో అభిమానుల్లో మరింత ఆసక్తి నెలకొంది. మెగా టోర్నీలో పాల్గొనేందుకు అనుమతించాలని ఇప్పటికే పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు తమ దేశప్రధానికి లేఖరాసింది. మేంప్రపంచకప్ ఆడేందుకు వెళుతున్నాం. అంతేకాని కేవలం భారత్‌తోనే ఆడేందుకు కాదు. కేవలం ఒక్కమ్యాచ్‌మీద, ఒక్క టీమ్‌పై దృష్టిపెట్టం. మేంకాకుండామరో తొమ్మిది జట్లు ఆడుతున్నాయి. వారందరితో ఆడి విజయం సాధిస్తేనే ఫైనల్‌కు చేరుకునేందుకు అవకాశం ఉంది. ప్రొఫెషనల్స్‌గా ఆడేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాం. ఎక్కడ మ్యాచ్‌లు జరిగినా వెళతామని, అక్కడ ఆడతామని, ప్రతిదేశంలో మా సత్తా ఏంటోచూపిస్తామని బాబర్ అన్నాడు. శ్రీలంకతో రెండు టెస్టుల సిరీస్ ఆడేందుకు ఎదురుచూస్తున్నామని కొద్దిరోజుల విరామం తర్వాతమైదానంలో దిగబోతున్నందుకు ఉత్సాహంగా ఉందని, ఇప్పటినుంచే ప్రపంచకప్ టోర్నీకి సన్నాహాలుప్రారంభిస్తామని శ్రీలంకతో సిరీస్ అనంతరం ఆసియాకప్ ఆడాల్సి ఉందని, లంకతో మ్యాచ్‌లు ఆడటం వల్లమినీ టోర్నీలో అనుభవం అక్కరకొస్తుందని బాబర్ అన్నాడు. భారత్‌పాకిస్థాన్‌లమధ్య అక్టోబరు 15న అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడ ఈస్టేడియం వేదికగా మ్యాచ్ జరుగుతుంది.



# చైనా ఆసియా క్రీడలకు మహిళా, పురుష క్రికెట్ టీమ్‌లు

**న్యూఢిల్లీ,జులై 7:** చైనాలోని హాంగ్జౌ వేదికగా సెప్టెంబరు అక్టోబరుమధ్య జరిగే ఆసియా క్రీడలకు భారత పురుష,మహిళా జట్లను పంపించేందుకు బిసిసిఐ ఉన్నత మండలి ఆమోదించింది. ఇదే సమయంలో ప్రపంచకప్ సన్నాహాల్లో ఉండటంతో శిఖర్‌ధావన్ నాయకత్వంలో రెండో జట్టును పంపించేందుకు ఛాన్స్ ఉంది. త్వరలో జట్టును ప్రకటిస్తారని సమాచారం. ఇందులోయువ ప్లేయర్లతో పాటు ఐపిఎల్‌లో రాణించినవారికి ప్రాధాన్యం ఉంటుంది. ఆసియా క్రీడల్లో పురుషుల క్రికెట్‌మ్యాచ్‌లు సెప్టెంబరు 28నుంచి ప్రారంభం అవుతాయి. మహిళల మ్యాచ్‌లు సెప్టెంబరు 19నుంచి మొదలవుతాయి. చివరిసారిగా 2014లో ఆసియా క్రీడల్లో క్రికెట్ జరిగింది. అయితే అప్పుడు భారత్‌తన జట్టును పంపించలేదు. ఇపుడు చైనా వేదికగా జరిగే క్రీడలకు కేంద్రప్రభుత్వం నుంచి అనుమతితీసుకుని పంపించాలనిబిసిసిఐ నిర్ణయించింది. ఐపిఎల్‌లో ప్రవేశపెట్టిన ఇంపాక్ట్‌రూల్‌ను దేశవాళీ క్రికెట్‌లోనూ అమలులోకి తీసుకురావాలని బిసిసిఐ అపెక్స్ కౌన్సిల్ నిర్ణయించింది.

అక్టోబరు 16నుంచి ప్రారంభం అయ్యే సయ్యద్‌ముస్తాక్‌ట్రోఫీలో ఈరూల్ అందుబాటులోకి తీసుకువస్తోంది. గత సీజన్‌లోనూ ఇంపాక్ట్‌రూల్ ఉన్నప్పటికీ కేవలం 14వ ఓవర్‌ముగింపు తర్వాతనే ఇంపాక్ట్‌ప్లేయర్‌ను తీసుకునే అవకాశం ఉండేది. ఇపుడు ఐపిల్ మాదిరిగానే టాస్ సమయంలోనే ప్రత్యామ్నాయ ఆటగాళ్లపేర్లనునమోదుచేయాలి.



## బంగ్లాప్రధాని జోక్యంతో రిటైర్మెంట్ వెనక్కి

**ఢాకా:** బంగ్లాదేశ్ స్టార్‌క్రికెటర్ తమీమ్ ఇక్బాల్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ఇచ్చి అందరికీ షాక్ ఇచ్చాడు. అయితే ఒక్కరోజు వ్యవధిలోనే తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెనక్కితీసుకున్నాడు. బంగ్లాదేశ్‌ప్రధానమంత్రి షేక్ హసీనా జోక్యం చేసుకోవడంతో తననిర్ణయాని ఉపసంహరించుకున్నట్లు తమీమ్ వెల్లడించాడు. ముందురోజు రిటైర్మెంట్ ప్రకటించిన తమీమ్ ఇక్బాల్ మరుసటి రోజు సాయంత్రం బంగ్లాదేశ్‌ప్రధాని షేక్ హసీనా నుమర్యాదపూర్వకంగా కలిసాడు. ఈ నేపథ్యంలో పధాని తనను రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరిందంటూ తమీమ్ ఇక్బాల్ వెల్లడించాడు. ముఖ్యమైన వన్డే వరల్డ్‌కప్ ముందు ఇలాంటి నిర్ణయం వద్దని, వరల్డ్‌కప్‌వరకైనా క్రికెట్ ఆడితే బాగుంటుందని ప్రధాని తనను కోరినట్లు తమీమ్ పేర్కొన్నాడు. రిటైర్మెంట్ పరంగా ఎవరు చెప్పినా వినేవాడిని కాదని, అయితేప్రధాని షేక్ హసీనా మాటలతో రిటైర్మెంట్‌నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నట్లు తెలిపాడు.

## మిస్టర్‌కూల్ ధోనీకి బర్త్‌డే విషెస్



**ముంబయి:** క్రికెట్‌లో పరిచయం అక్కర్లేని మిస్టర్‌కూల్ మహేంద్రసింగ్ ధోనీ 42వ ఏట ప్రవేశించాడు. పుట్టిన రోజు సందర్భంగా కూల్‌ధోనీకి ప్రపంచ వ్యాప్తంగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. దిగువమధ్యతరగతి కుటుంబంలో జన్మించి టీమిండియానుప్రపంచ క్రికెట్‌లో మేటిజట్టుగా నిలిపిన కెప్టెన్. స్వదేశం అయినా విదేశాల్లో అయినా జట్టును గెలిపించడం ఏకైక లక్షనయంగా కొనసాగాడు. ఆలోచనలతో గ్రౌండ్‌లో అద్భుతాలు చేయడం ఆతనికి అలవాటు. పరుగులు ఇచ్చినా బౌలర్లను వెన్ను తట్టి ప్రోత్సహిస్తాడు. 1981 జులై ఏడున జన్మించిన ధోనీ నేడు 42వ ఏట ప్రవేశించాడు. రాంచిలో జన్మించిన ధోనీ దేశవాళీ క్రికెట్‌లో సత్తాచాటి టీమిండియాకు ఎంపికయ్యాడు. గంగూలీ సారథ్యంలో 2004 బంగ్లాదేశ్‌తో జరిగినమ్యాచ్‌ద్వారా టీమిండియా జెర్సీతో ప్రవేశించాడు. ఆమ్యాచ్‌లో రనౌట్ అయిన మహీ 2005 పాకిస్థాన్‌తో జరిగినమ్యాచ్‌తో రంగంలో చెలరేగాడు. జులపాల జుట్టుతోకనిపించిన మహీ విశాఖ వేదికగా జరిగినమ ఆమ్యాచ్‌లో 123 బంతుల్లో 148 పరుగులుచేసాడు. అదే ఏడాది శ్రీలంకతోజరిగిన వన్డేలో 145 బంతుల్లో 183 పరుగులుచేసి అత్యధిక పరుగులుచేసిన భారత వికెట్‌కీపర్ బ్యాటర్గఆ నిలిచాడు. అప్పటినుంచి ధోనీ వెనుదిరిగిచూడలేదు. 2007 వన్డే వరల్డ్ కప్‌లో టీమిండియా వెనుదిరిగింది. 2007లో దక్షిణాఫ్రికాలో జరిగిన తొలి టి20 ప్రపంచకప్‌కు సచిన్‌సూచనతో బోర్డు ధోనీకి కెప్టెన్సీ అప్పగించింది. సచిన్, ద్రావిడ్, గంగూలీ వంటి వారులేకుండానే ధోనీ కప్ సాధించాడు. తర్వాత 2011 ఐసిసి వన్డే వరల్డ్ కప్, 2013లో ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీని ధోనీ కెప్టెన్సీలోనే భారత్ సాధించింది. టి20 ప్రపంచకప్‌ను తొలిసారిగా పాకిస్థాన్‌పై గెలిచి సత్తాచూపించింది. 2011 వరల్డ్‌కప్ అంటే శ్రీలంకపై ధోనీ కొట్టిన విన్నింగ్‌సాటే గుర్తుకు వస్తుంది. 2014లో టెస్టులకు వీడ్కోలుపలికాడు. 2017లో వన్డే, టి20 కెప్టెన్సీ బాద్యతలనుంచి తప్పుకున్నాడు. రెండుమూడేళ్లపాటు నయాకెప్టెన్ కోహ్లీకి అండగా ఉంటూ జట్టులో కొనసాగాడు.



## ఐర్లాండ్ సిరీస్‌కోసం రింకూ, గైక్వాడ్‌లు!

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో టి20 సిరీస్‌కోసం 15 మంది సభ్యులతో జట్టునుప్రకటించిన బిసిసిఐ ఈ జట్టులోఐపిఎల్‌లో అదరగొట్టిన రింకూసింగ్, జితేశ్‌శర్మ వంటివారికి చోటు దక్కలేదు. వీరి స్థానంలో తిలక్‌వర్మ, యశస్విజైస్వాల్ వంటి వారికి ఛాన్స్ వచ్చింది. కొందరికే ఈ సిరీస్‌లో ఛాన్స్ ఇచ్చామని, రింకూసింగ్ తదితరులను ఐర్లాండ్‌తో టి20 సిరీస్‌లో ఎంపికచేస్తామని బిసిసిఐ అధికారి ఒకరు తెలిపారు. ఐర్లాండ్ సిరీస్‌లో సిఎస్కె ఓపెనర్ రుతురాజ్‌గైక్వాడ్‌కు కూడా ఛాన్స్‌వస్తుందని ఆయనఅన్నారు. గైక్వాడ్ ఐపిఎల్‌లో 16 మ్యాచ్‌ల్లో 590 పరుగులతో రాణించాడు. రింకూసింగ్ అయితే 14 మ్యాచ్‌ల్లో 474 పరుగులుచేసాడు. అందరికీ ఐర్లాండ్ సిరీస్‌లో ఛాన్స్‌ఇవ్వాలని అజిత్‌అగార్కర్ నాయకత్వంలోని సెలక్షన్‌కమిటీ భావిస్తోంది. రింకూనే కాకుండా ఐపిఎల్‌లో రాణించిన మిగిలిన ప్లేయర్లను కూడా ఐర్లాండ్‌కు పంపించాలని నిర్ణయించారు.

## ఆసీస్ ఆటగాళ్లపై ఇంగ్లండ్ ఫ్యాన్స్ ఆగ్రహావేశాలు



**లీడ్స్,(బ్రిటన్):** యాషెస్ సిరీస్‌లోనిమూడో టెస్టు మ్యాచ్ రసవత్తరంగా సాగుతోంది. లీడ్స్‌లోని హెడింగ్లే మైదానంలో ఇంగ్లండ్ ఆస్ట్రేలియా జట్ల మధ్య మూడో టెస్టు జరుగుతున్నది. తొలిరోజు ఆట సందర్భంగా ఇంగ్లండ్ అభిమానులు వ్యవహరించిన తీరు సోషల్‌మీడియాలో విమర్శలకు దారితీసింది. జానీ బెయిర్‌స్టో సొంతమైదానం కావడంతో ఆసీస్ ఆటగాడు అలెక్స్‌కేరీని ఉద్దేశించి ఇంగ్లండ్ ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తంచేస్తూ నినాదాలు చేసారు. రెండో టెస్టుమ్యాచ్‌లో బెయిర్‌స్టోను కేరీ స్టంపౌట్‌చేసిన విధానంపై పెద్ద ఎత్తున చర్చజరిగిన సంగతితెలిసిందే. దీనితో బెయిర్‌స్టో హోంగ్రౌండ్‌లో అలెక్స్‌కేరీపై ఇంగ్లండ్ ఫ్యాన్స్ రెచ్చిపోయింది. అయితే ఆసీస్ అభిమానులుకూడా ధీటుగానే స్పందించినట్లుతెలుస్తోంది. ఇక ఆటవిషయానికొస్తే మూడో టెస్టు తొలిరోజు ఆటముగిసే సమయానికి ఇంగ్లండ్ 68/3 స్కోరుతో ఉంది. క్రీజ్‌లో జోరూట్ 19 పరుగులు, జానీ బెయిర్‌స్టో ఒకే ఒక్కపరుగు చేసి కొనసాగుతున్నారు. అంతకుముందు ఆసీస్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 263 పరుగులకు ఆలౌట్ అయింది. మిచెల్‌మార్ష్ 118 శతకంతో చెలరేగిపోయాడు. రెండో టెస్టు చివరిరోజు తొలిసెషన్‌లో ఇంగ్లండ్ 193/5గా ఉన్న సమయంలోగ్రీన్ బౌన్సర్‌ను తప్పించుకునేందుకు బెయిర్‌స్టో కిందకు వంగాడు. బంతి వికెట్‌కీపర్‌కేరీ చేతుల్లోకి వెళ్లింది ఇంతలో ఓవర్‌పూర్తయిందన్న ఉద్దేశ్యంతో బెయిర్‌స్టో క్రీజు దాటాడు. వెంటనే వికెట్‌కీపర్ అలెక్స్ కేరి బంతిని కిందనుంచి విసిరి స్టంప్స్‌పడగొట్టాడు. బంతి డెడ్‌కాలేదని భావించిన థర్డ్ అంపైర్ బెయిర్‌స్టోను స్టంపౌట్‌గా ప్రకటించాడు. ఇదికాస్తా తీవ్ర దుమారం రేపింది. దీనితో ఆసీస్‌క్రీడా స్ఫూర్తిప్రదర్శించలేదని ఇంగ్లండ్ ఫ్యాన్స్ ఆగ్రహావేశాలు వ్యక్తంచేసారు. తాము ఐసిసి నిబంధనల ప్రకారమే ఔట్‌చేసినట్లు ఆసీస్ ఆటగాళ్ల అభిమానులు కౌంటర్ ఇచ్చారు.


# టిసిఎస్ మెగా బిజినెస్ ప్లాన్

**ముంబై, జులై 7:** టెక్ రంగంలో వస్తున్న విపరీతమైన మార్పులు టెక్ కంపెనీలను భారీ మార్పుల వైపు నడిపిస్తోంది. ఈ పరిస్థితులను ఎదుర్కొనేందుకు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ పెద్ద ప్లాన్‌తో ముందుకొచ్చింది. ఇందులో భాగంగా దాదాపు 25వేల మంది ఇంజినీర్లను సిద్ధం చేస్తోంది. తమ టెక్కీలను జెనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్‌పై శిక్షణ ఇవ్వాలని భావిస్తున్నట్లు కంపెనీ ప్రకటనలో తెలిపింది. మైక్రోసాఫ్ట్ క్లౌడ్‌లో తన కొత్త జెనరేటివ్ ఏఐ ఎంటర్‌ప్రైజ్ అడాప్షన్ ఆఫర్‌ను కూడా టిసిఎస్ ప్రారంభించనుంది. ఇది కస్టబర్లకు ఏఐ విషయంలో 'జంప్‌స్టార్ట్' చేయడంలో సహాయపడనుంది. టిసిఎస్ అజూరే మెషిన్ లెర్నింగ్ అండ్ అనెలిటిక్స్ లలో మైక్రోసాఫ్ట్ నుంచి స్పెషలైజేషన్‌లను పొందినట్లు వెల్లడించింది. దీనికి తోడు టిసిఎస్ క్లయింట్‌లకు సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌ను వేగవంతం చేయడంలో, ప్రోగ్రామర్ ప్రొడక్టివిటీని పెంచడంలో సహాయం చేస్తుంది. కొత్త సాంకేతికతను సద్వినియోగం చేసుకోవడానికి టిసిఎస్ తన స్వంత ఉత్పత్తులను, ప్లాట్‌ఫారమ్‌లను మెరుగుపరుస్తోంది. 50వేల కంటే ఎక్కువ మైక్రోసాఫ్ట్-సర్టిఫైడ్ అసోసియేట్‌లతో టిసిఎస్ మైక్రోసాఫ్ట్ బిజినెస్ యూనిట్ వందలాది గ్లోబల్ కస్టమర్‌ల కోంస 1000 కంటే ఎక్కువ విజయవంతమైన అజూర్ ఎంగేజ్‌మెంట్‌లను పూర్తిచేసింది. కంపెనీ వేస్తున్న అడుగులు రానున్న కాలంలో కంపెనీ వ్యాపార పనితీరును మెరుగుపరచగలవని నిపుణులు భావిస్తున్నారు. కొత్త టెక్నాలజీలో ముందుగా అడుగు పెట్టడం ద్వారా అవకాశాలను లివరేజ్ చేసుకునే ప్రయత్నంలో కంపెనీ ఉంది.




## 12 కోట్లు దాటిన డీమ్యాట్ ఖాతాలు

**ముంబై, జులై 7:** దేశంలో డీమ్యాట్ ఖాతాల సంఖ్య జూన్‌లో మొదటిసారిగా 12 కోట్ల మార్కును అధిగమించింది. గత నెలలో కొత్తగా 23.6 లక్షల కొత్త డీమ్యాట్ అకౌంట్లు తెరిచినట్లు పరిశ్రమ వర్గాలు తెలిపాయి. ఇది 2022, మే నెల తర్వాత అత్యధికంగా నమోదయ్యాయి. ఈక్విటీ మార్కెట్ల నుంచి రాబడి పెరగడం, అకౌంట్ తెరిచే ప్రక్రియ సులభతరం కావడం, ప్రజల్లో పొదుపు ధోరణి పెరగడం వంటి అంశాలు డీమ్యాట్ ఖాతాల పెరుగుదలకు దోహదం చేశాయి. బెంచ్ మార్క్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీలు వరుసగా నాలుగో నెలలోనూ లాభపడడంతో పాటు కొత్త రికార్డు గరిష్టాలను తాకడంతో పెట్టుబడి దారులకు భారత ఈక్విటీలు ఆకర్షణీయంగా మారాయి. అంతేకాకుండా కొంత విరామం తర్వాత అర డజను స్టార్టప్‌లు ఐపిఓలను ప్రారంభించాయి. ఈ ఐపిఓల కోసమే కొందరు ఇన్వెస్టర్లు కొత్త ట్రేడింగ్, డీమ్యాట్ ఖాతాలు తెరిచినట్లు బ్రోకరేజ్ సంస్థలు వెల్లడించాయి. ఈక్విటీ నగదు విభాగంలో కూడా ట్రేడింగ్ టర్నోవర్ గత నెల 14నెలల గరిష్టానికి చేరింది. బిఎస్ఇ, ఎన్ఎస్ఇలు నగదు విభాగంలో సగటున రోజుకు రూ.67,491 కోట్ల టర్నోవర్ కలిగి ఉంది. ఇది 2022 ఏప్రిల్ తర్వాత అత్యధికం కావడం విశేషం. ఈ యేడాది మార్చి కనిష్టం తర్వాత నిఫ్టీ గణనీయంగా పుంజుకోవడం, సందపసృష్టికి సంబంధించి కొత్త పెట్టుబడి దారులు మార్కెట్లోకి రావడంవల్ల డీమ్యాట్ ఖాతాలు పెరిగేందుకు కారణమని కూడా నిపుణులు వెల్లడించారు.




## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై జులై 7:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముగిసాయి. గత కొన్ని రోజులుగా వరుస లాభాల్లో దూసుకెళుతూ సరికొత్త గరిష్టాలను నమోదు చేసిన సూచీలు,



వారంతంలో నష్టాలు చవిచూశాయి. ఫెడ్ ముమ్ముందు వడ్డీరేట్లను పెంచుతుందన్న సంకేతాలతో అంతర్జాతీయ మార్కెట్లు నష్టపోవడంతో పాటు గరిష్టాల వద్ద ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో సూచీలు క్షీణించాయి. ఉదయం 65,559 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైన సెన్సెక్స్ చివరికి సెన్సెక్స్ 505.19 పాయింట్లు నష్టపోయి 65,280.45 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 165.50 పాయింట్లు క్షీణించి 19,331.80 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.74 వద్ద నిలిచింది. టాటా మోటార్స్, టైటాన్, మహీంద్రా అండ్‌మహీంద్రా, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, టిసిఎస్, వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇండస్ ఇండ్ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, ఎన్‌టిపిసి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఆటో, పిఎస్‌యూ బ్యాంకు షేర్లు మినహా మిగిలిన అన్ని రంగాల షేర్లు క్షీణించాయి. ప్రముఖ డ్రోన్ తయారీ కంపెనీ ఐడియా ఫోర్జ్ లిస్టింగ్‌లో అదరగొట్టింది. ఆరంభంలోనే 94శాతం ప్రీమియంతో లిస్ట్ అయింది. ఇష్యూ ధర రూ.672 కాగా, మార్కెట్ ముగిసే సమయానికి ఎన్ఎస్ఇలో 93.30 శాతం లాభంతో 1298.95 రూపాయల వద్ద ముగిసింది. బిఎస్ఇలో 92.71 శాతం లాభంతో 1295 రూపాయల వద్ద నిలిచింది.

## మెటాపై మస్క్ లీగల్ యాక్షన్ !

**వాషింగ్టన్, జులై 7:** అచ్చుగుద్దినట్లు ట్విట్టర్ కాపీలాగా థ్రెడ్స్ తయారు చేయడం కొంత వివాదాలకు కారణంగా మారుతోంది. ఈ క్రమంలో మస్క్ యాజమాన్యంలోని ట్విట్టర్ మార్క్ జుకర్ బర్గ్ సంస్థ మెటాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చూస్తున్నట్లు వెల్లడైంది. ఈ విషయంలో వార్తా ప్లాట్‌ఫారమ్ సెమాఫోర్ మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్‌కు ట్విట్టర్ న్యాయవాది అలెక్స్ స్పిరో పంపిన లేఖను పొందటంతో విషయం వెలుగులోకి వచ్చింది. మార్క్ జుకర్‌బర్గ్ సంస్థ మెటా, థ్రెడ్ యాప్ అభివృద్ధి చేయడానికి ట్విట్టర్ బిజినెస్ సీక్రెట్స్. మేథో సంపత్తిని ఉపయోగించిందని న్యాయవాది పంపిన లేఖలో రాసి ఉంది. ఇందుకోసం మెటా భారీ సంఖ్యలో మాజీ ట్విట్టర్ ఉద్యోగులను నియమించుకుందని తెలిపారు. 'కాపీక్యాట్' యాప్‌ను అభివృద్ధి చేయడానికి ఈ ఉద్యోగులను మెటా వినియోగించుకుందని, ఇది చట్టాలను ఉల్లంఘించమేనని ట్విట్టర్ ఆరోపించింది. ఈ క్రమంలో సివిల్, ఇంజంక్టివ్ రిలీఫ్ చర్యలకు దిగుతామని బెదిరిస్తోంది. మెటా వెంటనే ట్విట్టర్



వ్యాపార రహస్యాలు, గోప్యతకు సంబంధించిన సమాచారాన్ని ఉపయోగించడం మానుకోవలసిందని డిమాండ్ చేసింది. దీనిపై మెటా తరపున గట్టి రిప్లై వచ్చింది. ఈ వ్యవహారంపై మెటా నుంచి కమ్యూనికేషన్స్ డైరెక్టర్ ఆండీ స్టోన్ థ్రెడ్స్‌లో పోస్ట్ ద్వారా బదులిచ్చారు. అసలు ట్విట్టర్ వాదనలో నిజం లేదని, థ్రెడ్స్ అభివృద్ధి చేసిన టీమ్‌లోని ఇంజినీర్‌లు ఎవరూ ఇంతకుముందు ట్విట్టర్ కోసం పని చేయలేదని స్పష్టం చేస్తూ ట్విట్టర్ వాదనను ఖండించారు. థ్రెడ్స్ ప్రారంభించిన 24 గంటల్లోనే 30 మిలియన్లకుపైగా వినియోగదారులను పొందింది. చట్టపరమైన చర్యలకు సంబంధించిన ఒక వార్తకు ఎలాన్‌మస్క్ ట్విట్టర్ వేదికగా బదులిచ్చారు. పోటీ మంచిదేనని అయితే మోసం చేయడం సరికాదంటూ బదులిచ్చారు. ఈ స్పందన రెండు కంపెనీల మధ్య కొనసాగుతున్న పోటీకి ఆజ్యం పోస్తుంది.

## వాణిజ్యం

# రెండు బ్యాంకుల లైసెన్స్ రద్దు

**న్యూఢిల్లీ, జులై 7:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఇటీవల మహారాష్ట్ర, కర్ణాటక బ్యాంకుల బ్యాంకింగ్ లైసెన్సులను రద్దు చేసినట్లు అధికారికంగా ప్రకటించింది. బ్యాంకుల లైసెన్స్ క్యాన్సిల్ చేయడానికి గల కారణం ఏంటనేది తెలుసుకుందాం. నివేదికల ప్రకారం, మహారాష్ట్ర బుల్దానా కేంద్రంగా ఉన్న మల్కాపూర్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న 'శుష్రుతి సౌహార్ద సహకార బ్యాంకు' లైసెన్సులకు ఆర్‌బిఐ రద్దు చేసింది. గత బుధవారం రోజు బ్యాంకింగ్ లావాదేవీలు జరగకుండా సీజ్ చేసింది. రెండు బ్యాంకుల వద్ద ప్రస్తుతం సరైన మూలధనం లేదని, భవిష్యత్తులో లాభాలు కూడా వచ్చే సూచనలు లేవని లైసెన్స్ క్యాన్సిల్ చేయడం జరిగింది. అంతేకాకుండా డిపాజిట్లకు కూడా పూర్తిగా డబ్బు చెల్లించే స్థితిలో లేనట్లు ఆర్‌బిఐ నిర్ధారించింది. లైసెన్స్ క్యాన్సిల్ అయినప్పటికీ డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్ (డిఐసిజిసి) కింద రూ.5 వరకు డిపాజిట్ ఇన్సూరెన్స్ అమౌంట్ క్లైమ్ చేసుకోవడానికి అవకాశం ఉంది. డిఐసిజిసి ప్రకారం మల్కాపూర్ సహకార బ్యాంకు 97.60 శాతం మంది డిపాజిటర్లు తిరిగి వారి అమౌంట్ పొందటానికి అర్హులని తెలుస్తోంది. అదే సమయంలో కర్ణాటక శుష్రుతి సౌహార్ద సహకార బ్యాంకులో 91.92శాతం మంది డిపాజిటర్లు అర్హులుగా తెలుస్తోంది. డిపాజిటర్లు దీనిని తప్పకుండా గమనించాలి.

## లక్ష యూనికార్న్‌లు..20 లక్షల స్టార్టప్‌లు సాధ్యమే: కేంద్రమంత్రి ధీమా

**న్యూఢిల్లీ, జులై 7:** నవ కల్పనలు, ఎంట్రప్రెన్యూర్షిప్, ఎలక్ట్రానిక్స్ తయారీ, డిజిటల్ రంగంలో భారత్ సాధించిన విజయాలు గోరంతేనని, దేశం ముందు కొండంత అవకాశాలు ఉన్నాయని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటి శాఖ సహాయమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ చెప్పారు. భవిష్యత్తులో ఒక లక్ష యూనికార్న్‌లు అంటే ఒక బిలియన్ డాలర్ల వేల్యుయేషన్ గల స్టార్టప్‌లు, సుమారు 10-20 లక్షల స్టార్టప్‌ల స్థాయికి ఎదిగే సత్తా భారత్‌కు ఉందని ఆయన ధీమా వ్యక్తంచేశారు.



పటిష్టమైన డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాల ఏర్పాటు ద్వారా టెక్నాలజీతో ప్రజలకు, సమాజానికి, దేశానికి, టెక్నాలజీతో ఎలా ప్రయోజనాలు చేకూర్చవచ్చునేది ప్రపంచానికి భారత్ చాటి చెప్పిందని మంత్రి చెప్పారు. పాలనలో, ఆర్థిక వ్యవస్థలోనూ, ప్రభుత్వంలోనూ డిజిటలైజేషన్ మరింత వేగం పుంజుకోనుందని ఆయన తెలిపారు. అంతర్జాతీయంగా టెక్నాలజీ, డిజిటల్ రంగంలో భారత్ అంగలు వేయడం ఇప్పుడే ప్రారంభమవుతుందని, ఎదిగేందుకు అపార అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్స్ ఐటి మంత్రిగా బాధ్యతలు చేపట్టి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో మంత్రి ఈ విషయాలు వివరించారు.

## ఐడియా ఫోర్జ్ లిస్టింగ్ అదుర్స్

**న్యూఢిల్లీ, జులై 7:** డ్రోన్లతయారీ కంపెనీ ఐడియా ఫోర్జ్ టెక్నాలజీ స్టాక్ మార్కెట్ లిస్టింగ్‌లో అదరగొట్టింది. ఐపిఒల్లో షేర్లు కొనుగోలు చేసిన వారికి డబుల్ లాభాలను తెచ్చిపెట్టింది. స్టాక్ మార్కెట్లో తొలిరోజే 94శాతం ప్రీమియంతో ఈ షేర్లు లిస్టయ్యాయి. ఇష్యూ ధర రూ.672గా నిర్ణయించగా, బిఎస్ఇలో 94.21 శాతం ప్రీమియంతో రూ.1,305 వద్ద, ఎన్ఎస్ఇలో 93.45 శాతం ప్రీమియంతో రూ.1,300 వద్ద ఈ స్టాక్ నమోదైంది. ఐడియా ఫోర్జ్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ జూన్ 26వ తేదీన ప్రారంభమైంది. జున్ 30న ముగిసింది. రూ.567.23 కోట్లు మార్కెట్ల నుంచి సమీకరించే లక్ష్యంతో ఐపిఒకు రాగా, అనూహ్య స్పందన లభించింది. ఒక్కో షేరుకు ధరల శ్రేణిని రూ.638-672గా నిర్ణయించగా, ఇన్వెస్టర్ల నుంచి ఏకంగా 106.05 రెట్ల స్పందన లభించింది. దీనిని బట్టి 50-75 శాతం ప్రీమియంతో లిస్టింగ్ రావొచ్చని విశ్లేషకులు ముందుగానే అంచనా వేశారు. వీరి అంచనాలను మించి ఐడియా ఫోర్జ్ రాణించి 94శాతం ప్రీమియంతో లిస్ట్ అయింది. ఐపిఒలో ఈ షేర్లు దక్కించుకున్న వారికి కాసుల వర్షం కురిపించింది. ఒక్కో లాట్‌కు 22 షేర్లు చొప్పున కేటాయించారు. అంటే సుమారు 15వేల రూపాయలు పెట్టి ఈ షేర్లను దక్కించుకున్న వారికి దాదాపు రెట్టింపు లాభం వచ్చినట్లయింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.